ఒకరు కాదు,ఇద్దరు కాదు పదులు, వందల్లో కాదు. యేటా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా,ఎన్ని సమీక్షలు, సమా వేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగి పోతున్నాయి.ప్రమాదాల్లో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంటే భారతదేశంలో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. సోమవారం కడపజిల్లా కొండాపురం మండలం ఏటూరువద్ద చిత్రావతి వంతెన వద్ద జరిగిన ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. తిరుమల శ్రీవారిని దర్శించుకొని తిరిగి సొంతవూరు తాడిపత్రికి మరో పావుగంటలో చేరుకోనున్న సమయంలో లారి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ కాకినాడజిల్లా తాళ్లరేవు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మహిళలు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. రెక్కాడితే కానిడొక్కాడని ఈ మహిళా బృందం సమీపంలోని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లో ఉదయంషిఫ్టులో పని ముగించుకొని మధ్యాహ్నం ఆటోలో ఇళ్లకు బయలుదేరి వస్తుండగా మరో ఇరవైనిమిషాల్లో ఇళ్లకు చేరుకుంటున్నారనే సమయంలో ట్రావెల్స్ బస్సు ఎదురుగా వచ్చి ఢీకొన్నది.ఆటోను దాదాపు ఇరవై మీటర్ల మేర ఈడ్చుకుపోయిందంటే ఎంతటివేగంతో ఉందో అర్థం చేసుకోవచ్చు. బస్సు ఢీకొన్న తాకిడికి ఆటో నుజ్జునుజ్జు అయిపోయింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరొకరు కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. అయితే ఆటోడ్రైవర్ మాత్రం ఎదురుగా వేగంగా వస్తున్న బస్సుతో ప్రమాదాన్ని గుర్తించి ఆటో నుంచి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఇక అంతకు ముందురోజు శనివారం హైదరాబాద్ శివారులో పటాన్ చెరువు మండల పరిధిలో జరిగిన మరోరోడ్డు ప్రమా దంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించారు. వివాహ అనంతరం వరుడు ఇంట్లో జరిగే విందుకు హాజరయ్యేందుకు నవదంపతుల తోపాటు నలభైఏడు మంది డిసిఎంలో బయలుదేరారు. డ్రైవర్ అతిగా మద్యంసేవించి వాహనాన్ని నడుపుతూ లారీని వెనుకనుంచి ఢీకొట్టాడు. ఇద్దరు మహిళలు మరణించగా మరో పదిమందివరకు గాయాలయ్యాయి. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.కేబిన్‌లో కూర్చుకున్న నవవధువు కాళ్లువిరగగా, వరుడికి తలకు గాయాలయ్యాయి. ఇలా ప్రమాదాలు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది.దేశవ్యాప్తంగా చూసినా యేటా దాదాపు రెండులక్షల యాభైవేలమందికి పైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలే చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా పదమూడు లక్షల మందికి పైగా మరణించినట్లు యాభైలక్షలకుపైగా గాయపడినట్లు గణాంకాలే తెలుపుతున్నాయి.ప్రపంచం మొత్తం వాహనాల్లో కేవలం ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాలు మాత్రం పదిశాతానికి పైగా చోటు చేసుకుంటున్నాయి. భర్తలను కోల్పోయిన భార్యలను, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు,పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి తెలుగురాష్ట్రాల్లోనే గత పదేళ్లుగా లక్షకుపైగా కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబసభ్యులను కోల్పోయిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేకబంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. పెరుగుతున్న ప్రమాదాల్లో బలైపోతున్న ఈ అమాయకుల గూర్చిపెద్దలకు తెలియంది కాదు.వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమోననిపిస్తున్నది. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు, లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతాఇంతా కాదు. ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించడం, ఆ తర్వాత మరిచిపోవడం సాధారణమైపోయింది. అలాని ప్రమాదాల నియంత్రణకు ప్రయత్నాలు చేయడంలేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలు విధిస్తున్నారు. తనిఖీలుచేసి అతిక్రమించిన వారిపై జరిమానా వసూలు చేస్తున్నారు. దేశస్థాయిలో రోడ్డుభద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లోనే కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డుభద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆమేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని రూపొందించింది. ప్రజల్లో అవగాహన పేరుతో ప్రామాణిక రోడ్డు నిర్మాణం,సురక్షిత వాహనాల తయారీ, కట్టుదిట్టమైన లైసెన్సుల విధానం, ప్రమాద బాధితులకు ఎలాంటి జాప్యంలేకుండా తక్షణవైద్యసహాయం వంటి ఎన్నో హామీలు ఇందులో పొందుపరిచారు. ఆ తర్వాత కూడా చట్టానికి ఎంతో పదునుపెట్టారు. అయినా ఆశించిన ఫలితాలు రావడంలేదు.అన్నింటికంటే ముఖ్యంగా మద్యం సేవించి ఇష్టా నుసారంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో పటిష్టంగా వ్యవహరించలేకపోతున్నారు. ఎంత మందిని చంపినా, జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. అమెరికాలో లాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడునెలలు లైసెన్స్ సస్పెన్షన్, ఆ తర్వాత కూడా అలాగేచేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్‌పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలుచేయాలి. అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.అప్పుడే ఇవి తగ్గుముఖం పడతాయి.ఈ చావులను ఆపగలుగుతాం.

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రోష్ షోకాల్డ్

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివి తక్కువ అవుతుంది.



సెసిల్

## ప్రజావాక్కు



### కర్ణాటక ఫలితాలు కనువిప్పు కావాలి

లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలు అనుయాయులకు అయినాకాడికి అమ్మకం, అంతర్జాతీయ విపణిలో పెట్రో ధరలు తగ్గినా దేశంలో వినియోగదారులకు ఏమాత్రం తగ్గకపోవడం, విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న భారతీయుల నల్లధనాన్ని రప్పించి కుటుంబానికి లక్షలు పంచుతానన్న మాట తొమ్మిదేళ్ల గడిచినాఒక్కరూపాయి తీసుకురాకపోవడం, రూపాయి మారక విలువ నానాటికీ దిగజారడం, లక్షల కోట్లు దోచేసిన ఆర్థిక నేరగాళ్లకుఅండగా నిలవడం, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటడం,ప్రతిపక్ష పాలనలో ఉన్నరాష్ట్రాలను హస్తగతం చేసుకునేందుకు కుయుక్తులు, సక్రమంగా చెందవలసిన నిధులు చెల్లించకపోవడం, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిలో ప్రధాని స్వయంగా శంకుస్థాపనచేశారు.అధికార మారిన పిదప ప్రస్తుత పాలకులు మూడు రాజధానులంటూ భూములిచ్చిన రైతులపైదాడుదలతో గతిలేక గతపన్నెండు వందల రోజులుగా దేవస్థానాలు, న్యాయస్థానాల చుట్టూ తిరిగి ఆందోళనలు చేస్తున్నా కేంద్రం కిక్కురుమనకపోవడం, ప్రతిపక్ష రాష్ట్రాలను కుంగదీసే విధంగా ఉందని మేధావులు మాటగా ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఇసుకపై ప్రకటనలు ఎందుకు?

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక ధర ఏడు రెట్లు పెరిగింది. ఆపైన దోపిడీదారుల మధ్య కొట్లాట, పెద్దల పంచాయతీలు, నిత్యకృత్యమైపోయింది. సామాన్యులు ఇళ్ల మరమ్మతులకు కూడా ఇసుక కొనలేని పరిస్థితి తీసుకొచ్చారు! వాస్తవ పరిస్థితి ఇలావుంటే అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారంవారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ సొమ్మును సొంత పత్రికకు దోచిపెట్టే మోసపూరిత విధానాలు సిగ్గుచేటు. ఇంకా నాకు సొంత పత్రిక లేదంటూ దొంగ ఏడ్పులు. ప్రజలకు వాస్తవాలు తెలియదన్న భ్రమలో ఉన్నారు. ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

### పదోన్నతులు ఇవ్వాలి

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరిచేలోగా రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి. ఇప్పటికే ఉపాధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతూ ఉంది. బదలీల మీద స్టే కొనసాగుతున్న క్రమంలో మొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. అన్ని పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగాఉన్నాయి.కావున విద్యాశాఖమంత్రి,అధికారులు స్పందించి టీచర్ల బదలీలు, పదోన్నతులు నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఎవరు పేదలు? ఎవరు పెత్తందార్లు?

తాను పేదలతరపున పెత్తందార్లతో పోరాడుతున్నానని ముఖ్యమంత్రి చేస్తున్న ప్రేలాపనలు హాస్యా స్పదంగా ఉన్నాయి. మాస్క్ అడిగిన పాపానికి ఒక దళిత వైద్యున్ని ఎన్ని చిత్రహింసలు పెట్టారో ప్రజలు మరిచిపోలేదు. ఒక దళిత డ్రైవరును కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేస్తే నిందితుని పక్షాన ఉన్నది ఎవరు?హతునికుటుంబసభ్యుల తరుపున పోరాడుతుందెవరు? తమ సమస్యలపై నోరు విప్పుతున్న సామాన్యులపై పోలీసుల జులుం ఎందుకు? రైతులను ఎన్ని విధాలుగా క్షోభకు గురిచేస్తున్నారు? వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లా? ఎవరికి దోచి పెట్టడానికి ఈవిన్యాసాలు? పులివెందులలో ఎంతమంది పేదవాళ్లకు ఇళ్లు కట్టించిఇచ్చారు? తమరి తాతగారు భూపరిమితి చట్టాలకు విరుద్ధంగా సేకరించి వెయ్యి ఎకరాల ఇడుపులపాయ భూమిని పేదలకు పంచి పేదల పక్షంఅని చెప్పాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### సీట్ల సంఖ్య పెంచాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గురుకులసంఖ్య పెంచింది. అందులో 2023-24 విద్యాసంవత్సరం నుండి ప్రతి తరగతిలో విద్యార్థుల సీట్ల సంఖ్యను కూడా పెంచాలి. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, సంక్షేమ హాస్టళ్లలో సీట్లను పెంచవలసిన అవసరం ఉంది.విద్యాసంవత్సరం ప్రతి సంవత్సరం జూన్‌లో మొదలైతే ఆగస్టు,సెప్టెంబర్ నెలవరకు కూడాసీట్లు కావాలని విద్యాసంస్థల చుట్టూ, ఆఫీసుల చుట్టూపేద విద్యార్థులు సీట్ల కోసం తిరుగుతున్నారు. వికలాంగులు పేరెంట్స్ కలిగిన కుటుంబాల విద్యార్థులకు గురుకులాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలి. వైకల్యం వలన తల్లి లేదా తండ్రి ఒక్కరు పనిచేస్తేనే కుటుంబాలు గడవడం విద్యార్థులకు విద్యాబోధన,హాస్టల్ వంటి సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు. అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్రనాయకులు కొందరు వీరిపర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయ నేతలురాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూ బిఆర్‌ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు. ఇందులో తప్పుపట్టాల్సి ఏమీ లేదు.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తెలంగాణపై కర్ణాటక ఫలితాల ప్రభావమెంత?

**ఇప్పుడు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌కి కూడా ఎన్నికల వ్యూహకర్తగా వ్యవ హరిస్తున్న సునీల్ కనుగోలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ని కూడా ప్రక్షాళన చేయగలిగితే రాష్ట్రకాంగ్రెస్‌కి కాయకల్ప చికిత్స చేయగలిగితే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మార్చగలిగితే కర్ణాటకలో లాగా బలమైన మేనిఫెస్టోని తయారు చేసి ప్రజలలోకి తీసుకువెళ్లగలిగితే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో సమష్టిగా పోరాడగలిగితే తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు రాబట్టే అవకాశం లేకపోలేదు. తెలంగాణ తెచ్చిన పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వరా? ఒకవేళ ఇవ్వకపోతే ప్రజలు సానుకూలతను అవకాశంగా మార్చుకోలేకపోయిన ఆపార్టీ, ఆ పార్టీ నాయకుల తప్పిదమే అవుతుంది. కానీ ప్రజలది కాదు కర్ణాటక ఎన్నికల ఫలితాలేకాదు తెలంగాణరాష్ట్రఎన్నికల ఫలితాలు కూడా దేశ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

కాంగ్రెస్ ముక్తభారత్‌తోపాటు దక్షిణాదిలో విస్తరించాలంటే బిజెపి బలమైన ఆకాంక్షలకు కర్ణాటక శాసనసభ ఎన్నికల ఫలితాలు అడ్డుపడ్డాయనే చెప్పాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందే బిజెపి ఓటమి ఖాయమైనా మోడీ ముఖం చూసైనా కన్నడిగులు బిజెపిని గెలిపిస్తారని కమలనాథుల ఆశలపై కర్ణాటక ఎన్నికల ఫలితాలు నీళ్లు చల్లాయి. ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఏపార్టీ వరుసగా గెలిచి అధికారం చేపట్టని సంప్రదాయాన్ని తిరగరాసి వరుసగా రెండోసారి ఆ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన విధంగానే కర్ణాటకలో కూడా వరుసగా రెండోసారి అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ 136 శాసనసభ స్థానాలను గెలిచి కర్ణాటకలో జయకేతనం ఎగురవేసింది. గత 38 సంవత్సరాలలో 1999, 2013లో తప్ప కర్ణాటకలో ప్రతి ఎన్నికలతో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని పార్టీలు సాధించలేకపోవడం వలన హంగ్ పరిస్థితిలే ఏర్పడినాయి. కానీ ఇప్పుడు జరిగిన కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కావలసిన మెజార్టీ కంటే 23 శాసనసభ స్థానాలు అదనంగా గెలిచి ఒక సుస్థిర ప్రభుత్వాన్ని సిద్ధరామయ్య నేతృత్వంలో మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బిజెపిలు సర్వశక్తులు వడ్డిపోరాడినా తుది ఫలితాలు కాంగ్రెస్ పక్షాన నిలిచాయి. ఈ విజయంతో దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రాన్ని బిజెపి కోల్పోతే దక్షిణాదిలో ఒకే ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కాకతాళీయమే. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ఆ విజయం సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై కూడా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకి కూడా మరొక ఆరు నెలలో ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ఎంత ప్రభావం పడుతుంది. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉంటుందనే చర్చ రాజకీయ వర్గాలలో పెద్ద ఎత్తున జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ముఖాముఖి పోరులో సునాయాసంగా విజయం సాధించింది. కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరిగే



అవకాశం ఉంది. కాబట్టి ఈ త్రిముఖ పోరులో ఏ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీ సాధిస్తుంది లేదా ఏ పార్టీకి మెజార్టీ రానీ పక్షంలో హంగ్ ఏర్పడితే ఏ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనేది ఒక చర్చనీయాంశంగా మారిపోయింది. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ గెలుపుపై కాంక్షను పెంచుతుంది. అలాగే కర్ణాటక కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కి కూడా సహాయ సహకారాలు అందే అవకాశం లేకపోలేదు. కర్ణాటక విజయం ఒక్క తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీకి ఆ పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసం పెంచుతుంది అనటంలో సందేహంలేదు. కర్ణాటకలో సాధించిన విజయస్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తరువాత లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవగలిగితే 204లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 100కుపైగా లోక్‌సభ స్థానాలు గెలిచే అవకాశం ఉంటుంది. కర్ణాటక,తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ బలంగా ఉంది. ఈ రాష్ట్రాలలో ఉన్న 109లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలవగలిగితే మళ్లీ కాంగ్రెస్ జాతీయ రాజకీయాలలో నిర్ణయాత్మకశక్తిగా ఎదుగుతుంది.కర్ణాటక రాజకీయాలలో రెండు జాతీయ పార్టీల మధ్య గెలుపు కోసం ముఖాముఖి పోరు జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు కర్ణాటక రాజకీయాల కంటే భిన్నమైనవి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఒక బలమైన ప్రాంతీయ పార్టీకి కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీలు బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడగలుగుతాయా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. కానీ బలమైన నాయకత్వం గెలుపునకు కావలసిన రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలు లేవనేది అంగీకరించాల్సిన విషయం సమష్టిగా కలిసి పనిచేయడం బలమైన మేనిఫెస్టో (ఐదు గ్యారంటీలు)దాన్ని ప్రజలలోకి తీసుకెళ్లటం అహిందా సోషల్ ఇంజినీరింగ్ లాంటి రాజకీయ వ్యూహం కాంగ్రెస్‌కి కర్ణాటకలలో విజయం సాధించిపెట్టింది. కర్ణాటక కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు సెందిల్ వ్యూహాలు,కర్ణాటకలో కాంగ్రెస్‌ని విజయతీరాలకు చేర్చాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌కి కూడా ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న సునీల్ కనుగోలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ని కూడా ప్రక్షాళన చేయగలిగితే రాష్ట్రకాంగ్రెస్‌కి కాయకల్ప చికిత్స చేయగలిగితే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మార్చ గలిగితే కర్ణాటకలో లాగా బలమైన మేనిఫెస్టోని తయారు చేసి ప్రజలలోకి తీసుకువెళ్లగలిగితే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో సమష్టిగా పోరాడగలిగితే తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు రాబట్టే అవకాశం లేకపోలేదు. తెలంగాణ తెచ్చిన పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వరా? ఒకవేళ ఇవ్వకపోతే ప్రజలు సానుకూలతను అవకాశంగా మార్చుకోలేకపోయిన ఆపార్టీ, ఆ పార్టీ నాయకుల తప్పిదమే అవుతుంది. కానీ ప్రజలది కాదు కర్ణాటక ఎన్నికల ఫలితాలేకాదు తెలంగాణరాష్ట్రఎన్నికల ఫలితాలు కూడా దేశ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. ●

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత!

సంగన భట్ల రామకిష్టయ్య

విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్పఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు.న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు.యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు.జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన



జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని, విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారికమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయుడు తన బోధన పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి.ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కలాం పలుకులకు సార్ధకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబ్బతతో నిర్వర్తించాలి. కొవిడ్-19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొం టున్న సవాళ్లకు ఊతమిచ్చింది. ఇప్పుడు గతంలో కంటే విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. ఉపాధ్యాయలోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనుకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వ డానికి, పాఠశాలలో అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యా యులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. విద్య భవిష్యతును బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ●

# ఆడిట్ వ్యవస్థపై నిఘా అవసరం!

బి. లలితానంద ప్రసాద్

అదానీ ఉదంతంతో మరోసారి మనదేశంలో కార్పొరేట్ వ్యవహారాలలో లొసుగులు తెరపైకి వచ్చాయి. బహిరంగమయ్యాయి. ఎన్నెన్నో ప్రశ్నలుసంధిస్తున్నాయి. సమాధానాలు కోరుతున్నాయి. వీటికి దీర్ఘకాల ప్రజావిస్తృత ప్రయోజనాల రీత్యా సరిదిద్దాల్సిన అవశ్యకతను నొక్కి వక్కాణిస్తున్నాయి.వీటికి బాధ్యుల బాధ్యతారాహిత్యాన్ని ప్రపంచానికి తెలిపాయి. ఆయా గ్రూపులో సంస్థలతోపాటు యావత్ దేశ ప్రతిష్టను మంటగలిపాయి. వీటి నుండి ఎన్నోపాఠాలు, గుణపాఠాలు వీటి వెనుకగల ప్రతి ఒక్కరూ తెలుసుకుని శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరణ జరగాలి. ఇందుకు ఈ అంశాల పట్ల నిష్పాక్షిక విశ్లేషణ జరగాలి, జరపాలి. సమస్త రుగ్మతలు నిర్మూలించాలి. రాగద్వేషాలకు అతీతంగా సర్వమానవ శ్రేయస్సు దృష్ట్యా సత్వర కార్యాచరణకు పూనుకోవాలి. సంస్థల ఆవిర్భావం నుండి కడవరకు అన్నిరకాల ఆర్థిక వ్యవహారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆడిట్ వ్యవస్థలతో నిరంతర అనుబంధం ఉంటుంది. అది అవిభాజ్యం.ఆయా సంస్థల మంచిచెడులు, తీరుతెన్నులలో వీరి ప్రభావం అపారం. అవగాహన వనరులు ఎవరూ కాదనలేనిది ఇది. శంఖంలో పోస్తే గాని తీర్థం కాదన్నట్లు ప్రతిదీ వీరి ముద్రపడితే కానీ దానికి ఒక గుర్తింపు,అంగీకారం, ఆమోదం లభించవు. ఇది స్థానిక, నుండి అనేక ప్రభుత్వసంస్థల ప్రతిపనికి అంతర్జాతీయ ఆర్థికం వరకు, కార్పొరేట్ రంగం గురించి ఏమాత్రం తెలిసిన వారికి అయినా ఇది సువిదితం. మనదేశంలో గతంలో కన్నా ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచీకరణ నేపథ్యంలో విశ్వవ్యాప్తంగా దేశీయంగానూ, ఆర్థిక,వ్యవస్థ పునాదులని, నాడులని కుంగదీసే దుష్పరిణామాలు ఎన్నో సంభవించాయి. ప్రయోజనాలతోపాటు వాటిలో పాత్రధారులు, సూత్రధారులు ఎందరెందరో కనిపించేవారు. కనిపించనివారు ఉన్నారు. రెండో తెగకు చెందిన వారు ఆడిటర్లు, వీరి ప్రత్యక్ష పరోక్ష సౌజన్యంతోనే మనదేశంలోనే గాక ప్రపంచమంతటినీ కొన్ని సంవత్సరాలు విజయవంతంగా మభ్య పెట్టగలిగారు సత్యం కంప్యూటర్స్ వారు. అలాగే జగమెరిగిన ఎన్రాన్ లెమాన్ బ్రదర్స్ లాంటి ఉదంతాలు అనేకం. పైగా ఇలాంటి వాటిల్లో అనేక ఆడిట్ చేసినవారు అంతర్జాతీయ ఖ్యాతి గాంచినవారు. ఈ పరంపరలో సహారా, శారద, కృషి బ్యాంక్, అగ్రిగోల్డ్, తాజాగా మార్గదర్శిలాంటివి ఎన్నెన్నో ఉన్నాయి. నిత్యం మీడియాలో వచ్చే బ్యాంకుల నిరర్థక ఆస్తుల వెనుక ఘనత వహించిన సంస్థల వారేగాక వీరి అండదండలు కాదనలేనివి. ఖాయిలాపడిన ప్రతిసంస్థ ఆదిలో వీరు ఉజ్వలంగా ఉంటుందని స్పష్టం చేసిందనేది సుస్పష్టం. అన్ని రంగాల్లో లాగానే ఈ రంగంలో వారిలోనూ ఉత్తములు ఉంటారు. వారి పరిధిలో వారు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తుంటారు. కేవలం కొందరి కారణంగా వారు చేసే పాతకం అందరికి అంటుకుంటుంది. కానీ సంస్థాగత లోపాలు వారు సైతం అధిగమించలేరు. వాటిని సరిచేయగలిగి చేస్తే తప్ప సమూల మార్పులు ఆశించలేం. అందుకు బయటి వారితోపాటు ఆడిట్ సంస్థలు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి.ఏమి చేయాలి? ఏమి చేస్తున్నాం?అంతరాన్ని ఎలా పూరించాలి? ఏమిటి అనేది గతంలో నిర్వచించింది కాదు.దాన్ని పూర్తిగా తిరగరాయాలి.అలాగే ఎవరి కోసం చేస్తున్నాం? ఎవరికోసం చేయాలనేది కూడా. ఇంతవరకు ఎవరి కోసం అనేది అందరికీ తెలిసిందే. వారిని నియమించుకున్న సంస్థ కోసం.ఎలా అంటే నిర్దేశిత ప్రమాణాల్లో,ఎవరికోసం అంటే తాముఉన్న, తనకు చెందిన దేశంకోసం. అక్కడి ప్రజల అందరికి కోసం. కేవలం స్టేక్‌హోల్డర్ల కోసం మాత్ర



మే కాదు.ఎందువలన అంటే వారు ఉపయోగించు సమస్తసహజ, ప్రకృతి వనరులన్నీ ఆ భౌగోళిక ప్రాంతంలో ప్రతిఒక్కరికీ చెందినందున. ఈ ఆడిట్ వ్యవస్థలో భాగస్వాములు కేవలం ఆడిటర్లేగాక వారి సేవలు పొందు వారు, వీరి ధ్రువీకరణ అనంతరం ప్రక్రియలో వీటిని పరిగణనలోకి తీసుకునేవారు. తీసుకుని అనుమతులు ఇచ్చేందుకు అవసరమైన రాయితీలు, ఉత్తర్వులు జారీ చేసేందుకు ఉన్నటువంటి సమస్త నిబంధనలు అమలుపరిచే నియంత్రణదారులు, నియంత్రణలు, ఆయా సంబంధిత చట్టాల రూపకల్పనలో పాత్రధారులు భాగస్వాములు. సమకాలీన దుష్పరిణామాల నేపథ్యంలో వాటిలో మార్పులువస్తే తప్ప వీటిలో సమూల మార్పులు రావు. అన్ని రంగాల్లో లాగానే వీరుకూడా సమస్త మంచికి తాము కారణమనే వ్యతిరేకతలకు లేక ఆయా లొసుగులకు ఇతరులు కారణమని ఆరోపిస్తుంటారు. వాస్తవానికి ఏ ఒక్కరు తక్కువ కాదు. సామాన్యునని పలు విధాల పీక్కు తినడంలో విడివిడిగా మూకుమ్మడిగా అందరూ అత్యంత సమర్థులే. పరస్పర ప్రయోజనాలను కాపాడుకునే ప్రయత్నంలో మానవళి బహుముఖ,శాశ్వత ప్రయోజనాల్ని పణంగా పెట్టడానికి ఏమాత్రం వెనుకాడరు. అన్ని వ్యవస్థల్లోలాగే లక్ష్యాలు, ఉద్దేశ్యాలలో అమోఘమైన అపరిమిత ఆశయాలు ఆదర్శాలుంటాయి. తేడా అంతా ఆచరణలోనే.ఎన్ని నిబంధనలతో, ఎంతటి నియంత్రణలో అయినా సునాయసంగా అతిక్రమించగల వీరి నైపుణ్యానికి దాఖలాలు అనేకం. అవన్నీ ముంజేతి కంకణం. అసలు ఆదిలోనే సంస్థలు ఆడిటర్న ఎవరికి వారే అర్హత, అనుభవం గలవారిని నియమించుకుంటారు. వారికి పరస్పర అంగీకారం మేరకు ఫీజులుచెల్లిస్తారు. వాటిని కాలానుగుణంగా పెంచుతారు. అంటే వారు ఎవరిచే నియమించబడ్డారో, అందుకు మూల్యం పొందుతున్నారో వారిపైనే తనిఖీ అన్నమాట. ఈ ప్రకారం పరోక్షంగానైనా వారికా సంస్థ యజమాని వీరికి కూడా యజమాని అనేది స్పష్టం. ఇక సహజంగానే అది ఎంత లక్షణంగా ఉంటుందో తెలుస్తుంది.ఊహించవచ్చు. అంచనా వేయవచ్చు. యజమానిపైన ఎవరైనా తప్పులు బట్టి ఆరోపణలు చేసి అక్కడేమనగలరా? ఇది మేధో ప్రమేయం లేని కేవలం ఇంగితజ్ఞానానికి సంబంధించినది. పైపెచ్చు నియంత్రణానిర్దేశితల్లో తరచూ వాడే వారి భాష మనచట్టాల్లో వాటికి ఏమాత్రం తీసిపోదు.ఎక్కడికక్కడవారు అంటే ఆడిటర్స్ ఏమాత్రం దొరక్కుండా అన్ని జాగ్రత్తలు ఉంటాయి. అందులో మచ్చుకి మాకు అందిన సమాచారం ప్రకారం సమర్పించిన రికార్డులప్రకారం, మాకు వివరించిన ప్రకారం వగైరా లాంటి ప్రకారం లాంటి ప్రాకారాలు ఎన్నో ఉంటాయి. అక్షరాల మాటల, వాఖ్యాల మాటున ఎవరూ ఎవరికీ ఏమాత్రం దొరకని నైపుణ్యం అంతరాంతరాల్లో అంతా ఇమిడి ఉంటుంది. అచ్చంగా చట్టాన్ని చట్టబద్ధంగా అతిక్రమించడమంటే ఇదే. ఇవి చాలవన్నట్లు వీరి ప్రమాణాల ప్రకారం స్టాండింగ్ అకౌంటింగ్ ప్రమాణాలు పాటిస్తున్నారని ధృవీకరిస్తూఉంటారు. దాని ప్రమాణాల ప్రమాణాన్ని తగు రీతిలో సవరించి ధ్రువీకరించాల్సిన తక్షణ అవసరం ఎంతైనాఉంది. వర్కింగ్ క్యాపిటల్ బాగోతాలు తక్కువేం కాదు.యాసిడ్ లాంటి ద్రవపదార్థాలు పైప్‌లైన్ ద్వారా వచ్చేస్టోరేజ్ ట్యాంకులో నిలువ ఉంచుతారు. వాటి వాస్తవ నిల్వలు తారుమారు చేసి రుణాలు పొందుతుంటారు. మూలాల్లో సంపూర్ణ, సమగ్ర ప్రక్షాళన జరిగితే తప్పవీటిలో మార్పులు రావడం అసంభవం. 2008-09లో అమెరికాలో సబ్‌ప్రైమ్ సంక్షోభంలో ఈ ఆర్థికనిపుణులు నిర్వాహకాలతో ఆదేశం పరిస్థితి తలకిందులైంది. హౌసింగ్ రంగంతోపాటు సమస్తం కుదేలైంది. వాస్తవంలో లేని ఊహాజనిత లాభాలు అక్కడకాగితాలపై విపరీతంగా చూపించారు. వివిధ రూపాల విపరీతంగా వారుప్రతిఫలం పొందారు. ఒక్కసారిగా ఆర్థికవ్యవస్థ గాలిబుడగ పగిలింది.అంతబలమైన ఆర్థిక వ్యవస్థ కూడా అక్కడ బజారున పడింది. అలాంటి దారుణ పరిస్థితులు ఇక్కడ దాపురించకుండా ఉండాలి అంటే తగురీతిలో జాగ్రత్తపడక తప్పదు. మన గత,ప్రస్తుత చేదు అనుభవాలతోపాటు బొప్పి కట్టిన ఇతరుల అనుభవాల నుండి కూడా గుణపాఠాలు నేర్చుకుని సరిదిద్దుకోవడంలోనే విజ్ఞత ఉంది. ఏమైనా ఇప్పటికైనా సర్వ సమగ్రంగా ఆడిట్ వ్యవస్థపై ఆడిట్ జరగాల్సిందే. ఒడిదుడుకులు అన్నింటినీ సత్వరం సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుత భవిష్యత్ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తప్పనిసరి. వీటికై ప్రజలంతా వేచి ఉన్నారని ఏలినవారు గుర్తెరిగి తగు ఆచరణకు ఉపక్రమించాలి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 16 మే, 2023


## నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో పాదయాత్ర



7లో

# ప్రశాంతంగా ఎన్నికలు భారత ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

దక్షిణాదిలో జనాభా రీత్యా రెండో అతి పెద్ద రాష్ట్రం కర్ణాటకలో మొన్ననే పూర్తయిన 16వ శాసనసభ ఎన్నికల ప్రక్రియ భారత ప్రజాస్వామ్యం పరిణతికి అద్దంపడుతోంది. దాదాపు 6.76 కోట్ల జనాభా, 5,21,73,579 మంది అర్హత గల ఓటర్లు, 224 అసెంబ్లీ నియోజకవర్గాలున్న కర్ణాటకలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రచారకాలంలో గాని, పోలింగ్ సందర్భంగా గాని, ఫలితాలు ప్రకటించిన తర్వాత గాని రాజకీయ పక్షాల కార్యకర్తలు, అభిమానుల మధ్య జరిగిన కొట్లాటల్లో ఎవరూ మరణించలేదు. రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ నమోదైన 2018 అసెంబ్లీ ఎన్నికల కన్నా ఈసారి ఎక్కువ పోలింగ్ జరిగింది. 2013లో 71.45 శాతం, 2018లో 72.1 శాతం పోలింగ్ నమోదైంది. మే 10న జరిగిన తాజా ఎన్నికల్లో73.19 శాతం పోలింగ్ జరిగి కొత్త రికార్డు చరిత్రకెక్కింది. అంటే కిందటి అసెంబ్లీ ఎన్నికల కన్నా మిగతా 7లో

# ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు

-చిరువ్యాపారులకు మేయర్ సూచన -ప్రభుత్వ చలివేంద్రాలు ఎలా ఉన్నాయి సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం
-ఆర్టీసీ బస్సులో మేయర్ గొలగాని హరివెంకటకుమారి ప్రయాణం




7లో

# ప్రజాదరణ పెరుగుతున్న లోకేష్ పాదయాత్ర



### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకన్న

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

ప్రజాదరణ పెరుగుతున్న లోకేష్ పాదయాత్ర అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బుద్ధ వెంకన్న అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా 100 రోజులు పూర్తి అయ్యింది అని చెప్పారు. జగన్ పాదయాత్ర మార్నింగ్ ఈవినింగ్ వాక్‌గా ఉండేది అని అన్నారు. లోకేష్ పాదయాత్రతో భారతదేశంలో చరిత్ర సృష్టిస్తున్నారని చెప్పారు. లోకేష్ వైసీపీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్న కులాలను కలుస్తున్నారు. అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. వైసీపీ వాళ్ళు లోకేష్ పాదయాత్రకు రోజురోజుకూ జనాదరణ పెరుగుతుందన్నారు. అది చూసి వైసీపీ నేతల కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. పాదయాత్రలో లోకేష్ ఎక్కడ విరామం లేకుండా కొనసాగుతోంది అని అన్నారు. జగన్ పాదయాత్రలో రెండు రోజులు సెలవులు కూడా ఉండేవి అని అన్నారు. టీడీపీ చంద్రబాబు తర్వాత లోకేష్ టీడీపీ నాయకుడు అని, పాదయాత్రతో నరిపించుకున్నారని అన్నారు. జగన్ పిచ్చి పరాకాష్టకు చేరింది. అని అన్నారు. వైఎస్సార్ అధికారంలో వున్నప్పుడు లంచాలు తీసుకుని లక్షల కోట్లు సంపాదించాడు చంద్రబాబు అద్దెకు వుండే ఇంటికి నోటీసులా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిని ముట్టుకొని చూడు జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమికొడతాం అని అన్నారు. జగన్ విశాఖ వస్తానని అంటుంటే పరిపాలనకు అనుకున్నాం జగన్ నిన్న చేసిన పిచ్చి మిగతా 7లో

# పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణానికై 16 కోట్ల 80 లక్షలు నిధులు మంజూరు

### మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సౌజన్యంతో...



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే విషయాన్ని మంత్రిగా ఉన్నప్పుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో గతంలో పెట్టడంతో వెంటనే స్పందించిన జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాణంకై 14 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నిర్మాణంకై 14 కోట్లు నిధులు సరిపోకపోవడంతో పెరిగిన రేట్లు దృష్ట్యా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు వ్యయం పెంచమని రాష్ట్ర ముఖ్యమంత్రి అలాగే పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ముత్యాలనాయుడు దృష్టిలో మరల అవంతి శ్రీనివాసరావు పెట్టడంతో 14 కోట్లు రూపాయలు అదనంగా మరో 2కోట్లు 80 లక్షలు రూపాయలు కల్పించడంతో నేడు 16కోట్ల 80 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. నూతనంగా టెండర్‌లు వేసి బ్రిడ్జి పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుంది. బ్రిడ్జి నిర్మాణంకి నూతన వ్యయంతో పాటు నిర్మాణం కై శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

# తెలుగు రాష్ట్రల్లో భానుడు భగభగ

### దంచికొడుతున్న ఎండలు - ఎండల ధాటికి అల్లాడుతున్న ప్రజలు




విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలోని 153 మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఉంటాయని శాఖ తెలిపింది. గుంటూరులో ఏకంగా 48 డిగ్రీలు, విజయవాడ 45, అనంతపురం 44, వైజాగ్లో 39 డిగ్రీల ఉష్ణాగ్రత నమోదైంది. ప్రజలు అత్యవరమైతేనే బయటికి రావాలని అధికారులు హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉంది. తలకి టోపి పెట్టుకోవాలి రామాలు మిగతా 7లో

# 'వార్త'కు కదిలిన పోలీస్ యంత్రాంగం

**వార్త ప్రభావం**

గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త

మృతదేహం కోసం ఎదురు చూస్తున్న ఆ వృద్ధ దంపతులకు, భార్య, కుమార్తెలకు కాసింత ఊరట లభించింది. 50 రోజులుగా కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తూ ఎవరైనా సాయం చేయకపోతారా అన్న దిగులుతో కాలం వెళ్ళబుచ్చుతున్న వారికి న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ఎంత వరకు సదరు చర్యలు సఫలీకృతమవుతాయో అన్నది ప్రశ్నార్థకమైనప్పటికి 'మృతదేహం కోసం 50 రోజులుగా ఎదురు చూపు' శీర్షికన వెలువడిన "వార్త"కు పోలీసులు స్పందించారు. నగర పోలీస్ కమీషనరు సారధ్యంలో డిసిపి 1 వాసుదేవనాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. సదరు బాధితుల వివరాలు తెలుసుకుని వారితో సంప్రదించి అవసరమైన చర్యలు చేపట్టాలని గోపాలపట్నం పోలీసులకు ఆదేశాలు జారీ చేసారు. దీంతో కదిలిన స్థానిక పోలీసులు లక్ష్మీనగర్‌లో నివాసముంటున్న మృతుని తండ్రి మాణిక్యం ఎల్లయ్యను సంప్రదించారు. మొత్తం వివరాలు అడిగి తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నారు. వారి ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు చేపడతామని గోపాలపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈదుల నర్సింహారావు ఈ సంధర్బంగా 'వార్త'కు తెలిపారు. తమ సమస్యను ప్రధానంగా ప్రచురించి సహకరించిన 'వార్త' యాజమాన్యానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 50 ఫిర్యాదులు

### స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ



7లో

# రోడ్డు ప్రమాదాల నివారణకు అప్రమత్తమైన పోలీసులు

- పక్కదారుల్లో ప్రయాణిస్తే కేసులే... - పోలీసులకు సహకరించండి



12లో

# నక్కపల్లి ఉప్మాక ప్రాంతాలను కమ్మేసిన పొగమంచు


7లో


# డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 17 ఫిర్యాదులు


7లో

# అమ్మవారి ఉత్సవాలకు పోటెత్తిన భక్తజనం

పాడేరు, మే 15,ప్రభాతవార్త





ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్త జనం పోటెత్తారు. అమ్మవారి ఉత్సవాలకు వేలాది మంది తరలివచ్చి ఎంజాయ్ చేస్తున్నారు. పాడేరు మెయిన్ రోడ్డు సతకంపట్టు వద్ద ప్రతిష్టించిన అమ్మవారి పాదాలు, ఘటాలు, ఉత్సవ విగ్రహాలను దరి ్శంచుకోవడానికి భక్తులు సతకం పట్టు వద్ద బారులు తీరారు. అలాగేపాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవానికి అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో సోమవారం ఉదయం నుంచే రావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కిక్కిరిపోయింది. పాడేరు అమ్మ వారిని దర్శించుకోవడానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాన్, వాసవీక్లబ్ ప్రతినిధులు డివిఎన్ అప్పలరాజు,(మూర్తి). సత్యవరపు మోహన్(బుజ్జి) తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, సభ్యులు కొట్టగుల్లి రామారావు, కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం రాత్రి ఉత్సవాలను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు రావడంతో పాడేరు పట్టణ రహదారులన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయి.





# పర్యావరణ సమతుల్యతపై అవగాహనా కార్యక్రమం

## యు.చీడిపాలెంలో అటవీశాఖ నేతృత్వంలో 'లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్'

కొయ్యూరు, మే 15, ప్రభాతవార్త



సర్యావరణ సమతుల్యతయొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ 'లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్' పేరుతో సోమవారం మండలంలోని మర్రిపాకలు రేంజ్ పరిధిలోని యు. చీడిపాలెంలో అటవీశాఖ నేతృత్వంలో ప్రత్యేక అవగాహనాకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఫారెస్టుసెక్షన్ ఆఫీసర్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని సూచిస్తూ, ప్లాస్టిక్‌వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. అడవులను, నీటివనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. తదుపరి అందరితో అడవుల సంరక్షణపై ప్రతినచేయించారు. కార్యక్రమంలో ఎబిఓ మహంతి, సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..ఉరకలేయంగా..

## ప్రారంభమైన అల్లూరి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



కొయ్యూరు, మే15, ప్రభాతవార్త

ఎట్టకేలకు సోమవారం మండలంలోని శింగవరం వేదికగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి సంధర్భంగా జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ ఉల్సాహంగా, ఉల్లాసంగా ప్రారంభమైంది. ఈనెల 7న ప్రారంభించాలనుకున్న ఈ టోర్నమెంట్ అనివార్యకారణాలతో వాయిదాపడటంతో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. సివిఎన్ (చిరంజీవి, వేణు, నూకరాజు) ఆర్థికసాయంతో నిర్వహించనున్న ఈ టోర్నమెంటును సోమవారం జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, చీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు తదితరుల చేతులమీదుగా ప్రారంభించారు. 14 ఓవర్స్‌తో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ ప్రధమ బహుమతిని ఎంవివిప్రసాద్, అనిశెట్టిచిరంజీవి సంయుక్తంగా స్పాన్సర్‌చేస్తుండగా, రెండోబహుమతిని అంబటి నూకరాజు స్పాన్సర్ చేయనున్నారు. ఈ టోర్నమెంటు ప్రారంభకార్యక్రమంలో సురబోయిన శ్రావణ్‌కుమార్, రామకృష్ణ, జంపాసురేష్, బల్లాప్రసాద్, సురబోయిన చిన్నిబాబు, ప్రకాష్, సాసుంవాణీప్రకాష్, సప్పానాగేష్, లవకుశులు పాల్గొనగా తాగునీటిని బగ్గుదుర్గాప్రసాద్ స్పాన్సర్ చేశారు.

# 21న టెన్త్, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణవిద్యార్థులకు కెరీర్‌గైడెన్స్

కొయ్యూరు, మే15, ప్రభాతవార్త



టెన్త్, ఇంటర్, డిగ్రీ పాసైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతభవిష్యత్ ఏర్పరుచుకోవాలన్న ధ్యేయంతో విద్య మరియు వ్యక్తిత్వవికాస సదస్సులు పేరుతో ఈనెల 21న మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీకళాశాల వేదికగా ప్రముఖ విద్యావేత్తలచే కెరీర్‌పై గైడెన్స్ ఇవ్వనున్నట్టు నర్సీపట్నం రూరల్ గిరిజనోద్యోగుల సంఘం ప్రతినిధులు ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు సోమవారం సంఘప్రతినిధులు ప్రచారకరపత్రాలను ప్రదర్శించారు. ఈ అవగాహనా సదస్సుకు ప్రతీఒక్క గిరిజనవిద్యార్థినీ, విద్యార్థి, వారి తల్లిదండ్రులు ఆహ్వానితులేనన్నారు. ఈ సదస్సుకు విచ్చేసే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచితభోజనవసతి కల్పించనున్నట్టు నర్సీపట్నంరూరల్ గిరినోద్యోగులసంఘ ప్రతినిధులు టి.మల్లేసు, సురబోయిన శ్రావణ్‌కుమార్ తదితరులు తెలిపారు.

# మానవతామూర్తులు.. వారందరికీ వందనాలు

## క్యాన్సర్ బాధితబాలుడికి దాతలు రూ.20 వేలు ఆర్థికసాయం

కొయ్యూరు, మే15, ప్రభాతవార్త



ఓ తొమ్మిదేళ్లబాలుడు క్యాన్సర్‌బారినపడి ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని తెలుసుకున్న కొంతమంది మానవతామూర్తులు తమకుతోచినంత చందాలుగావేసుకుని రూ.20వేలు సేకరించి బాలుడి చికిత్సకు ఆర్థికసాయంగా అందించడంపట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. సామర్లకోటకు చెందిన కె.సూర్యతేజ(9) అనే గిరిజనబాలుడు క్యాన్సర్‌వ్యాధికి గురవడంతో మంచాపడటంతో చికిత్సకుకూడా ఆర్థికస్థోమత లేకపోవడంతో విషయాన్ని ఆ కుటుంబీకుడైన నర్సింగ్‌మాస్టారు ద్వారా తెలుసుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యులు టి.మల్లేసు, పంతులుబాబుమాస్టారు, సురేష్‌మాస్టారు తదితరులు 43మంది రూ.20వేలు చందాలరూపంలో సేకరించి బాధితబాలుడి బంధువైన నర్సింగ్‌మాస్టారుకు అందించారు. ఈ సంధర్భంగా టి.మల్లేసు మాట్లాడుతూ–బాలుడి ఆరోగ్యపరిస్థితి విని సాయమందించడానికి ముందుకొచ్చిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బాలుడు త్వరగా కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్టు వివరించారు.

# చెస్‌పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

పాయకరావుపేట, మే 15 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం కార్య క్రమంలో భాగంగా సోమవారం విద్యార్థుల చే సత్యనారాయణ యోగాసనాలను అభ్యశింప చేసారు. ఇంగ్లీషు వాఖ్యాలు అలాగే ఇంగ్లీషు లో మాట్లాడటం పట్ల అవగాహన కలుగచేసారు. పిల్లలకు తెలుగు నీతివాఖ్యాలు, రామాయణంలో విశేషాలను అచ్చుతరావు విద్యార్డులకు వివరించారు. భాగవతంలో విశేషాలను, తెలుగు డిక్టేషన్‌ను వాసుదేవరావు విద్యార్డులకుతెలియచేసారు. అనంతరం విద్యార్డులు చెస్‌పోటీలు నిర్వహించారు. గ్రంధాలయ ఇంచార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈశిక్షణాశిబిరం కార్యక్రమంలో కమిటీసభ్యులు టిసీతారామయ్య, 25మంది విద్యార్డులు పాల్గొన్నారు. ఈఐటమ్ మొదటిపేజీకి ప్రాధాన్యత కల్పించగలరు.

# టీడీపీ అధికారంలోకి రావడం కాయం

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాథయాత్ర 100 రోజులు పూర్తియిన సందర్భంగా తూర్పు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో 10వ వార్డు నుండి ఆరిలోవ వరకు నిర్వహించిన పాదయాత్రలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని 'సైకో పోవాలి సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేస్తూ సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచకాలు భరించలేక టీడీపీని అధికారంలోకి తీసుకుని వచ్చి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చెయ్యడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం కాయమని, రాష్ట్ర ప్రజలు వైసీపీ పాలనపై విసిగెత్తి పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకటపట్టాభిరామ్, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన మేయర్

గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధి టౌన్ కొత్తరోడ్డులోని సీవేజ్ ఫారంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ట్రిపుల్ ఆర్' సెంటర్‌ను సోమవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌లతో కలిసి ప్రారంభించిన నగర మేయర్ మాట్లాడుతూ రీసైకిల్, రెడ్యూస్, రీయూజ్ ప్రాతిపదికన వ్యర్థాల నిర్వహణ, స్థిరమైన అభివృద్ధికి బాటలు వేసేలా సెంటర్‌ను రూపొందించామన్నారు. ముడి పదార్థాల వినియోగిని ్న తగ్గించడం, వ్యర్థాల ఉత్పత్తిని ఆర్థిక వ్యవస్థకు దారి మళ్లించడం ద్వారా పర్యావరణ స్థిరతా ్వన్ని సాధించవచ్చన్నారు. ఎమ్మెల్యే వాసపల్లి మాట్లాడుతూ గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, టైర్లు, దుస్తులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ తదితర వ్యర్థాలను సేకరించి రీసైకిల్ చేసేందుకు ట్రిప్ ఆర్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. తక్కువ వినియోగంతో పునర్వినియోగం, శుద్ధి చేసిన తరువాత వినియోగించేలా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ సాధిక్, విల్లూరి భాస్కరరావు, జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమీషనరు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులు సృష్టించినా.. అవరోధాలు కలిగించినా

## ప్రజాదరణతో యువగళం పాదయాత్ర- సంఘీభావయాత్రలో ఎంవివి ప్రసాద్

కొయ్యూరు, మే15, ప్రభాతవార్త



ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, అవరోధాలు కలిగించినా దిగ్విజయంగా ప్రజాదరణతో నారా లోకేష్ యువగళం పాదయాత్ర నూరురోజులు పూర్తిచేసుకున్నదని జిసిసి మాజీ చైర్మన్, టిడిపిఎస్టీసెల్ రాష్ట్రనేత ఎంవివిప్రసాద్ అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నూరురోజులు పూర్తిచేసుకున్న సంధర్భంగా సంఘీభావంగా సోమవారం మండలంలోని నిమ్మలపాలెం గ్రామంనుండి రేవళ్ల గ్రామంవరకు టిడిపిశ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి వ్యతిరేకపవనాలు వీస్తున్నాయనడానికి ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఫళితాలు ఒక నిదర్శనం కాగా, తమ టిడిపియువనేత నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర అనుకున్నదానికంటే ఎక్కువ ప్రజాదరణతో ముందుకు సాగడం మరొక నిదర్శనమన్నారు. ఇక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయబాహుటా ఎగురవేయడం ఖాయమని ధీమావ్యక్తంచేసారు. ఈ సంఘీభావ పాదయాత్రలో టిడిపినేతలు కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, రేవళ్ల సర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి, నేతలు మట్టపర్తి అప్పలరాజు, ఎస్‌కెబిఖాన్, కొట్టేడిభాస్కర్రావు, తెలుగుదేశం కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఉండమంటారా.. గ్రామాలు ఖాళీచేసి పొమ్మంటారా

## ఎం ఆర్ ఓ ను ప్రశ్నించిన గ్రామస్థులు



పాయకరావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త

రొయ్యల చెరువుల వల్ల వచ్చే వ్యర్థరసాయనిక కాలుష్యంకారణంగా ఎదుర్కొంటున్న వర్ణణాతీతమైన ఇబ్బందులపట్ల ఎంతగా మొత్తుకున్నా అధికారుల్లో స్పందన రాకపోవడం ఎంతో బాదాకరమని ఉండమంటారా,,గ్రామాలు ఖాళీచేసి పొమ్మంటారో మీరే చెప్పండంటూ వెంకటనగరం, రాజానగరం, గ్రామస్థుల సమక్షంలో గ్రామసర్పంచ్ వంకారమణ తహసిల్ధార్ జయప్రకాష్‌ను ప్రశ్నించారు. గ్రామాలలో ఉన్న రొయ్యలచెరువులనుండి విడిచిపెడుతున్న వ్యర్థాల కాలుష్యం భూగర్భజలాలలో ఇంకిపోవడంతో కలుషితమై తాగునీరు ఇబ్బందులు గ్రామస్థులకు ఎదురయ్యాయి. ఈ విషయంపై సోమవారం పత్రికాకధనాలు ప్రచరితమయ్యాయి. దీంతో ఎంఆర్‌ఓ జయప్రకాష్ వెంకటనగరం గ్రామంలో గ్రామస్థులకు ఎదురైన పరిస్థితులను సమీక్షించారు. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా రొయ్యలచెరువులను ఏర్పాటుచేసుకుని పబ్బంగడుపుకుంటున్నారని వీరి చర్యల వల్ల మత్సకారుల మనుగడకోల్పోయే ప్రమాదాలు ముంచుకొస్తున్నట్లు సర్పంచ్ వంకారమణ తెలిపారు. రొయ్యల వ్యర్ధ కాలుష్యం వల్ల రోగాలుబారినపడి అనేకమంది మత్సకారులు ఆస్పత్రుల పాలైనట్లు చెప్పారు. మత్ససంపద సర్వనాశనం అయిపోయిందని మత్సకారుల జీవనవిధానం అగమ్యగోచరంగా పరిస్థితులు ప్రస్తుతం తాండవిస్తున్నట్లు సర్పంచ్ వంకారమణ తహసిల్ధార్‌కు మత్సకారుల కడుదీన పరిస్థితులను క్లుప్తంగా తెలియచేసారు. రొయ్యలచెరువులపై చర్యలు తీసుకోకపోతే గ్రామాలు విడిచిపెట్టివెళ్ళిపోయే క్లిష్టపరిస్తితులు ఏర్పడనున్నట్లు సర్పంచ్ రమణ చెప్పారు. అనధికార రొయ్యలచెరువుల నిర్వాహకులపై నోటీసులు జారీచేస్థామని తహసిల్ధార్ జయప్రకాష్ హామీ ఇచ్చారు. హేచరీస్ నిర్వాహకులు త్రాగునీటి పైపులైన్లమీద వేస్తున్న వ్యర్థాల బంకమట్టిబురదకారణంగా వాటినుంచి పైపులైన్లుఖాళీలోనికి ఆబురదనీరు చేరడంతో వాటర్‌ట్యాంకు ద్వారా కుళాయిలలోనికి బురదనీరు చేరుతుందని ఈవిషయంపై హేచరీనిర్వాహకులకు నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటామని ఆర్‌డ్లయూఎస్ డిఈ దయానంద్ తెలిపారు. వెంకటనగరం గ్రామంలో తాగునీటికొళాయిలలో నుంచి వస్తున్న కాలుష్యబురదనీటిని డిఈ దయానంద్, జేఈ కళ్యాణ్ పరిశీలించారు. గ్రామంలో గతవారంరోజులుగా తాగునీటికుళాయిపైపులనుంచి వస్తున్న నల్లటికాలుష్యనీరును సర్పంచ్ వంకారమణ గ్రామస్థుల సమక్షంలో అధికారులకు స్వయంగా చూపించారు. 500 మీటర్లకొత్తగా పైపులైన్‌వేసి గ్రామస్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఆర్‌డ్లయూఎస్ డిఈ దయానంద్ ఆదేశించినట్లు జేఈ కళ్యాణ్ ఈసంధర్భంగా తెలిపారు.

# టాగూర్ ఫార్మాలో కార్మికుడు మృతి

పరవాడ,మే15, ప్రభాతవార్త




ఫార్మాసిగటిలో గల టాగూర్ ఫార్మా పరిశ్రమలో ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి విషయం బయటకు వచ్చింది. ఈ సంఘటనపై సిఐ ఈశ్వరరావును తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టాగూర్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడు భిహార్ రాష్ట్రానికి చెందిన శంఖర్‌దాస్ (50) టాగుర్ పరిశ్రమలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడని రోజువారి పనిలో భాగంగా సోమవారం ఉదయం 6గంటలకు షిప్ట డ్యూటికి వచ్చి తన విధుల్లో భాగంగా బాయిలర్ వద్దకు పరిశ్రమలో ఉన్న చిన్నపాటి బండితో బొగ్గు తీసుకువస్తు దానిపైనే పడిపోయాడని దింతో పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు వెంటనే విశాఖలో ఒక ఆసుపత్రికి ,చికిత్స కోసం తరలించగా అప్పటికే మృతిచెందాడని పరిశ్రమ వర్గాలు, తోటి కార్మికులు తమకు తెలియజేసారని అన్నారు. దింతో మృతదేహాన్నిపోస్టుమార్టం కోసం కెజిహెచ్ మార్చురికి తరలించామన్నారు. ఈ సంఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమెదు చేసి మృతుడి కుటుంభ సభ్యులుకు తెలిపామని వారు వచ్చిన తరువాత విచారణ చేస్తామని తెలిపారు.

# జివిఎంసి స్పందనకు 83 వినతులు

గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త

మహావిశాఖ నగరపాలక సంస్థ సోమవారం చేపట్టిన స్పందన కార్యక్రమానికి వివిధ విభాగాలకు చెందిన 83 వినతులు అందాయి. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మలు వినతులను నేరుగా స్వీకరించారు. రెండవ జోన్‌కు 11, మూడవ జోన్‌కు 10, నాల్గవ జోన్‌కు చెందినవి 6, 5వ జోన్‌కు 13, 8వ జోన్‌కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 34 ఫిర్యాదులందాయి. వీటిని పరిశీలించి మూడ రోజుల్లో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మేయర్, కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్యాయత్నం

## సకాలంలో స్పందించి రక్షించిన గోపాలపట్నం పోలీసులు



గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడేందుకు యత్నించిన యువకుడిని గోపాలపట్నం పోలీసులు సమాచారం అందిన గంటన్నర వ్యవధిలోనే వెదికి పట్టుకుని రక్షించారు. వివరాలిలా వున్నాయి. స్థానిక వెంకటాపురం గ్రామానికి చెందిన అందవరపు శ్రీనివాసు(22) నగరంలోని ఒక హోటల్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవలి కాలంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన శ్రీనివాసు చివరకు చావే శరణ్యమని భావించాడు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో వాట్సప్ స్టేటస్‌లో తాను చనిపోతున్నానంటూ సందేశం పెట్టి ఫోను స్విచ్ఛాఫ్ చేశాడు. సదరు సందేశాన్ని గమనించిన హోటల్ యాజమాని వెంటనే శ్రీనివాసు తల్లికి సమాచామందించాడు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో నగర పోలీసు కమీషనరు గోపాలపట్నం పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు గోపాలపట్నం సర్కిల్ ఇన్స్పెక్టరు ఈదుల నర్సింహారావు ప్రత్యేక సిబ్బందిని నియమించి శ్రీనివాసు ఆచూకీ కోసం గాలింపు ప్రారంభించారు. సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా శ్రీనివాసు జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వద్ద ఉన్నట్టు గుర్తించి హుటాహుటిన అక్కడకు వెళ్ళి గాలించారు. ఫలితం లేకపోవడంతో రైల్వే ట్రాకును గమనిస్తూ గాలింపు చేపట్టిన పోలీసులకు గోపాలపట్నం సమీపంలో రైలు ట్రాకు వద్ద శ్రీనివాసు తచ్చాడుతుండడాన్ని గమనించి అదుపులోకి తీసుకున్నారు. తాను పీకలలోతు అప్పుల్లో మునిగిపోయానని, ఇఎంఐ కట్టలేకపోతున్నానని, ఒత్తిడిని తట్టుకోలేకే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని శ్రీనివాసు పోలీసులకు తెలిపాడు. పోలీసులు శ్రీనివాసుకు కౌన్సిలింగ్ చేపట్టి ఆయన బంధువులకు అప్పగించారు. సమాచారం అందుకున్న గంటన ్నర వ్యవధిలోనే యువకుడిని రక్షించిన పోలీసులను పలువురు అభినందించారు. సిఐ సారధ్యంలో ఎస్సై అప్పలనాయుడు సిబ్బందితో సాయంతో గాలింపు చేపట్టారు.

# 89వ వార్డు వైఎస్సార్సీపి కార్యాచరణ

గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త



ఇటీవల 89వ వార్డు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు దొడ్డి కిరణ్‌ను క్రమ శిక్షణా చర్యలలో భాగంగా లసస్పెండ్ చేసిన సంధర్భంలో ఇకపై వార్డులో చేపట్టాల్సిన కార్యాచరణపై సోమవారం పార్టి పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్ఎ.రహ్మాన్ పార్టి శ్రేణులతో సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకందజేయడం, పార్టి కార్యకలాపాలను చేపట్టడం తదితర అంశాలను వార్డుకు చెందిన ఆళ్ళ పైడిరాజు, మళ్ళ శ్రీను, గేదెల మురళీకృష్ణ, అయితంశెట్టి గోపిలతో కూడిన కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని నియోజకవర్గ ఇంఛార్జి ఆడారి ఆనంద్‌కుమార్‌కు నివేదించి ఆయన సలహాలు, సూచనల మేరకు నడుచుకోవాలని ఆదేశించారు.

# లోకేష్ పాదయాత్రకు సంఘీభావం




గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో చేపడుతున్న పాదయాత్రకు వంద రోజులు పూర్తయిన సంధర్భంగా సోమవారం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు సారధ్యంలో పాదయాత్ర చేపట్టారు. గోపాలపట్నం నుంచి మొదలయిన పాదయాత్ర ఎన్ఎడి మీదుగా కరాస వరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా గణబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే విధంగా లోకేష్ పాదయాత్ర చేపడుతున్నారన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టి అధికారంలోకి రాగానే గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా లోకేష చర్యలు చేపడతారన్నారు. పాదయాత్రలో కార్పొరేటర్లు డివి.రమేష్, బి.రమణ, గల్లా చిన్న, ఎస్.రాజశేఖర్, 89 వార్డు పార్టి అధ్యక్షుడు బొడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పందులను నియంత్రించాలి

## జివిఎంసి కమీషనర్ వర్మ

గోపాలపట్నం, మే 15, ప్రభాతవార్త



నగరంలో పందులను పూర్తిగా నియంత్రించేలా అధికారులు చర్యలు చేపట్టాలని మహావిశాఖ్ నగరపాలక సంస్థ కమీషనరు సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. 8వ జోన్ పరిది 95 వార్డులో క్షేత్రస్థాయిలో సోమవారం చేపట్టిన ఆయన సుజాతనగర్, మహతి స్కూల్ ప్రాంతం, పాపయ్యరాజుపాలెం తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో పందులు అధికంగా వున్నాయని, పారిశుధ్యం కూడా అంతంత మాత్రంగానే వుందని, పలు ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయన్నారు. వెంటనే యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా భవన నిర్మాణ వ్యర్థాలు అనేక చోట్ల వున్నాయని, వాటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనరు మల్లయ్య నాయుడును ఆదేశించారు. అనంతరం విశాలాక్షినగర్, ఋషికొండ ప్రాంతాలలో పర్యటించిన ఆయన వ్యర్థాలు పేరుకుపోవడాన్ని గమనించి స్థానిక జోనల్ కమీషనర్ కనక మహాలక్ష్మిని ఆదేశించారు.

# ఎంపిడిఓపై మాకవరపాలెం సర్పంచ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

మాకవరపాలెం మే 15 ప్రభాతవార్త

ఎంపిడిఓ ఉద్దేశపూర్వకంగానే కంచెవాని చెరువు అభివృద్ధికి అనుమలు ఇవ్వలేదని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. సోమవారం సర్పంచ్ శిరీషా కంచెవాని చెరువు అయుకట్టు దారులతో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాధు చేసారు. మాకవరపాలెం పంచాయితీలో సర్వే నెంబరు 171లో ఎ,8.68సెంట్లు విస్తీర్ణం గల కంచెవాని చెరువుకు రైతుల అభ్యర్ధన మేరకు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి చేయడానికి పంచాయితీ బోర్డు సభ్యులు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. సర్వేనెంబరు 171లో ఎ,8.68సెంట్లు విస్తీర్ణకలిగిన ఇరిగేషన్ చెరువును అభివృద్ధి చేయాలని ఎన్‌అర్‌ఇజిఎస్ పోగ్రాం అధికారి ఎంపిడిఓ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. సదరు చెరువును కొంతమంది అక్రమణదారులు కాజేయాలని కోర్టులో వేశారని, కోర్టు విచారణ అనంతరం ప్రభుత్వ ఇరిగేషన్ చెరువుగా కోర్టుతీర్పుఇచ్చిందన్నారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేసినట్టు సర్పంచ్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పంధించి కంచెవాని చెరువుని ఉపాధి హామీపథకంలో అభివృద్ధి చేసి అయుకట్టు రైతులకు న్యాయం చేయాలని సర్పంచ్ శిరీషా కోరుతున్నారు.

# పరవాడలో ఏమి జరుగుతోంది

## మంటలకు ఆహుతవుతున్న దుకాణాలు - షార్టుసర్క్యూట్‌నా - ఆకతాయుల పనా- అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతున్న వైనం



పరవాడ, మే15, ప్రభాతవార్త

అర్ధరాత్రి దుకాణాలకు మంటలు వ్యాప్తి చెంది అందులో వస్తువులు అహుతవుతున్న సంఘటన పరవాడలో ఇటీవల కాలంలో 3వ సారి మరళ చోటు చేసుకుంది. ఇటీవలే సంతబయలు వద్ద పూజా సామగ్రి దుకాణాం దాని ప్రక్కనే ఉన్న ఎరువుల గౌడవున్‌లు ఆగ్నికి ఆహుతయ్యాయి. తరువాత గ్రామీణా బ్యాంకుకు ఎదురుగా ఉన్న ఒక కిరాణా దుకాణం వెనుకభాగంలో ఉన్న కిటికి నుండిఅగ్గిపుల్లలను వెలిగించి అందులో నుండి లోనికి పడివేయడంతో మంటలు, పొగ రావడంతో సమీపంలో ఉన్న వారు చూసి షాపు వాళ్లను అప్రమత్తం చేయడంతో దుకాణంలో మంటలు ఆర్పివేసారు. అక్కడ సరుఖులు పాక్షికంగా కాలిపోయాయి. ఈ విషయం బయటకు రాలేదు.



శనివారం అర్ధరాత్రి ధాటాక స్థానిక పంచాయితీ కార్యాలయం దిగువ భాగంలో ఉన్న ఎరువులు విత్తనాల షాపు, కిరాణా షాపుల వెనుక భాగంలో మంటలు ఎగిసిపడడంతో అక్కడకు సమీపంలో ఉన్న వారు దుకాణ యజమానులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. సంఘటన స్థలంకు చేరుకున్న ఫార్మాసిటి, అనకాపల్లి ఆగ్నిమాపక వాహనాలతో మంటలను పూర్తిగా అదుపులోనికి తీసుకువచ్చారు. ఈ షాపులు ఆగ్నికి ఆహుతి కావడంతో ఎరువుల షాపు యజమాని గండి లోకేష్‌కు సుమారు 15 లక్షల రూపాయాలు, కిరాణావ్యాపారి ప్రసాద్‌కి 5 లక్షల రూపాయాలు నష్టం వాటిల్లిందని ప్రాధమికంగా గుర్తించారు. తరుచు షాపుల్లో ఆగ్ని ప్రమాదంకు షార్టుసర్కుట్‌నా– ఆకతాయుల పనా అనే విషయం దుకాణాల యజమానులకు ఆర్ధం కాని ప్రశ్నగా మిగిలిపోతున్నది. మరో వైపు పరవాడ లో షాపుల్లో జరుగుతున్న వరుస ఆగ్ని ప్రమాదాల విషయంలో నిఘా వర్గాలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై తగిన చర్యలు తీసుకోకుంటే భవిష్యత్‌లో షాపుల యజమానులు భారీ మూల్యం చెల్లించుకోవల్సిన పరిస్థితులు ఇక్కడ ఏర్పాడ్డాయి.

# అధికారుల అవినీతే రొయ్యలచెరువులకు పునాది

### రెచ్చిపోతున్న ఆక్వాచెరువుల వ్యాపారులు

### గ్రామాలలో గుక్కెడు త్రాగునీరు లేకుండా చేస్తున్న వ్యాపారులు

పాయకరావుపేట, మే 15 ప్రభాతవార్త



పాయకరావుపేట మండల తీర ప్రాంత గ్రామాలలో రొయ్యల చెరువుల వ్యాపారులు ఆయా గ్రామాలలో బాగోగులను కనీసం పట్టించుకోకుండా తమ ఇష్టంవచ్చినట్లు రెచ్చిపోతున్నారు. కేవలం అధికారుల అవినీతి కారణంగానే వ్యాపారులు అహంకారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ రొయ్యల సాగువల్ల అనేక గ్రామాలలో సాగునీటి, త్రాగునీటి సమస్యలు ఏర్పడిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ వాటర్‌ట్యాంకుల ద్వారా ఇచ్చేనీరు తప్ప ఎక్కడన్నా ఒక్క బోరు కొట్టించుకుంటే రొయ్యలసాగుపుణ్యమా అని ఉప్పునీరు పడుతుంది. ఏఒక్కరోజు ప్రభుత్వం ఇచ్చే నీటిసరఫరా ఆగిపోయినా ఆరోజు ఆయాగ్రామాల్లో ప్రజలు త్రాగునీటి కోసం నానాఅవస్థలు పడాల్సిందే. ఇదిలా ఉండగా మండలంలోని వెంకటనగరం గ్రామంలో రొయ్యలవ్యాపారులు చెరువులోని ఉప్పునీటిని అదేవిధంగా బంకమట్టిని తమ ఇష్టం వచ్చినట్లు గ్రామంలో తాగునీరు సరఫరాచేసే పైపులైన్లపై వేసేసారు. దీంతో సుమారు 500 మీటర్ల వరకూ పైపులైన్లు కన్నాలు పడి గ్రామాలకు పైపులైన్లద్వారా వెళ్ళేత్రాగునీరులో ఈ బంకమట్టి ఉప్పునీరు కలిసిపోయింది. దీంతో పైపులైన్లగుండా ప్రవహించే నీరంతా బంకమట్టి ఉప్పునీటితో కలుషితం అయిపోయింది. ఇలా చేయడం వల్ల గ్రామస్థులకు తాగునీరు ఇబ్బంది వస్తుందన్న కనీస జ్ఞానం కూడా లేకుండా రొయ్యలచెరువుల వ్యాపారులు తమ ఇష్టంవచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. పైపులైను పాడైపోవడానికి కారణం అలాగే వెంకటనగరం గ్రామస్థులకు బంకమట్టి ఉప్పునీరు రావడానికి కారణమైన చెరువుల వ్యాపారులపై వెంకటనగరం పంచాయితీ, ఆర్‌డ్లయూఎస్ అధికారులు ఇచ్చిన పిర్యాదులపై ఎంఆర్‌ఓ నోటీసులు జారీ చేయనున్నారు.

# సర్వజనావళి భగవద్గీత సారాంశాన్ని తెల్సుకోవాలి

జగదాంబ, మే15,ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ గీతా భవన్లో వైశాఖ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా భక్తులచే భగవద్గీతలో గల శ్లోకాలను సామూహికంగా గీతా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి ఉపదేశించడం ద్వారా లభించినటువంటి భగవద్గీత విశిష్టతను తెలియచేసి సర్వజనావళి గీతాసారాంశాన్ని తెల్సుకోవలన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత విశ్వగ్రంధంగా విరాజిల్లుతుందన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీగీతా ప్రచారసమితి కోశాధికారి జివిఆర్ ప్రసాద్, జి.లక్ష్మీనరసింహ, మహిళా సభ్యులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# గృహస్థాశ్రమ నియమాలను పాటించాలి

### -అరమరికలు లేకుండా జీవించినప్పుడే పరిపూర్ణమైన ఆనందం

### -బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

జగదాంబ,మే15,ప్రభాతవార్త



గృహస్థాశ్రమ నియామాలను పాటించాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుతో స్థానిక గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ప్రవచనం ఆధ్యాత్మిక భావనతో చక్కగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పురప్రజలను ఉద్దేశించి చాగంటి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ గృహస్థాశ్రమ ధర్మానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది కనుక గృహస్థాశ్రమంలోఉన్నవారు నియమాలను, కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలను, ధర్మాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మనిషి జన్మ ఎత్తిన ప్రతి ఒక్కరూ పితృరుణం, మాతృరుణం, రుషిరుణం, దైవ రుణం తప్పనిసరిగా తీర్చుకోవాలని హితవు పలికారు. గృహస్థాశ్రమంలో పెద్దవాళ్ళ దగ్గర నుండి పిల్లల వరకు కులుంబ సభ్యులంతా అరమరికలు లేకుండా జీవించగలిగినప్పుడే పరిపూర్ణమైన ఆనందాన్ని పొందగలుగుతారన్నారు. గృహస్థాశ్రమంలో భార్తకు ఎంతో పరమ పవిత్రమైన స్థానం ఉందని భార్య లేకుండా భర్త ఏ సత్కర్మ చేసిన సత్ఫలితం కలగదు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెల్సుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివాహమంటే సంసారంకోసం కాదని భార్యాభర్తల అన్యోన్నతకు ఆదర్శానికిచిహ్నమని తెలిపారు. భార్య, భర్త కలిసి సనాతన సంప్రదాయాలను అనుసరిస్తూ పెద్దవాళ్ళ ఆశీస్సులు పొందుతూ జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ధర్మత్నిచాగంఠ సుబ్రహ్మణ్యేశ్వరి, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, అన్నంరాజు రమాదేవినారాయణ దంపతులు,ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ధర్మవధిని ట్రస్టుసభ్యులు చాగంటి చరణ్, చాగంటిసత్సంగ సభ్యులు సూర్యారావు, నారాయణ, ఎంవిఎస్ఎన్ మూర్తి, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు భారత ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం

5వ పేజీ తరువాయి

1.06 శాతం పోలింగ్ నమోదైంది. మే 10న జరిగిన తాజా ఎన్నికల్లో 73.19 శాతం పోలింగ్ జరిగి కొత్త రికార్డు చరిత్ర కెక్కింది. అంటే కిందటి అసెంబ్లీ ఎన్నికల కన్నా 1.06 శాతం ఎక్కువ మంది కన్నడ ఓటర్లు ఈసారి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 28 లోక్‌సభ స్థానాలతో తమిళనాడు తర్వాత రెండో పెద్ద రాష్ట్రమైన కర్ణాటకది ఆర్థికాభివృద్ధి, సంపద సృషిలో కూడా తమిళ రాష్ట్రం తర్వాత స్థానం. భారత సిలికాన్ వ్యాలీగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెంగళూరు నేడు గ్లోబల్ సిటీ. మరి ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే రాజకీయ చైతన్యం, భిన్న రాజకీయపక్షల ఉనికి ఉన్న కర్ణాటకలో మొదటిసారి 1983 జనవరి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో ఉన్న జాతీయ రాజకీయ పార్టీ కాంగ్రెస్ ఓడిపోయింది. నాటి జనతా పార్టీ అనే జాతీయ పక్షం అధికారంలోకి వచ్చింది. ఈసారి కూడా అధికారంలో ఉన్న జాతీయ రాజకీయపక్షం ఓడిపోగా, పూర్వం కేంద్రంలో, రాష్ట్రంలో అనేక దశాబ్దాలు అధికారంలోకి వచ్చింది. ఈసారి కూడా అధికారంలో ఉన్న జాతీయ రాజకీయపక్షం ఓడిపోగా, పూర్వం కేంద్రంలో, రాష్ట్రంలో అనేక దశాబ్దాలు అధికారంలో కొనసాగిన మరో జాతీయ రాజకీయ పార్టీ పరాజయం పాలైంది. ఇలా, పారిశ్రామికాభావృద్ధి సాధించిన గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మాదిరిగానే ప్రశాంతంగా జరిగే శాసనసభ ఎన్నికల్లో ఒక్కోసారి అధికారంలోని పార్టీలు ఓడిపోయి, సాఫీగా అధికార బదిలీ జరగడం గత నాలుగు దశాబ్దాలుగా ఈ రాష్ట్రల ప్రజల రాజకీక చైతన్యానికి, భారత రాజకీయ, ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనంగా భావించవచ్చు.

**ప్రతి ఎన్నికలూ దేశ రాజకీయాలను మార్పు దిశాగా తీసుకెళ్లవనేది మన అనుభవం.**

దేశంలో ఓ ప్రధాన రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడల్లా ఆ ఎలక్షన్ ఫలితాలు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని మీడియాలో వ్యాఖ్యలు రావడం చూస్తూనే ఉన్నాం. అయితే రాష్ట్రాల్లో జరిగే ప్రాంతీయ ఎన్నికలు అన్ని సమయాల్లో జాతీయ రాజకీయాలను మార్పు దిశగా నడిపించవని మన గత అనుభవాలు నిరూపిస్తున్నాయి. ఏదేమైనా పొరుగున ఉన్న తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు మాదిరిగానే గొప్ప రాజకీయ సాంప్రదాయాలు, ప్రజాస్వామ్య పునాదులున్న సముద్రతీర రాష్ట్రం కర్ణాటకలో రాజకీయ సుస్థిరత జలోపేతమౌతోంది. 1956 నవంబర్ ఒకటిన కన్నడం మాట్లాడే పలు ప్రాంతాలను ఒకే రాష్ట్రంగా (మొదటి పేరు మైసూరు) ఏర్పాటు చేసిన తర్వాత అక్కడ భాషకు సంబంధించిన ఉద్యమాలు నడిచాయి. కన్నడిగులు అప్పడి నుంచిలు రంగాల్లోప్రగతి సాధిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సంపాదించారు. పూర్వపు బొంబాయి, మద్రాసు రాష్ట్రాలు, హైదరాబాద్ స్టేట్‌లో అంతర్భాగంగా ఉన్న రాష్ట్రాలను పూర్వపు స్వదేశీ సంస్థానం మైసూరుతో కలిపి ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేసినగాని కర్ణాటక రాజకీయంగా, సాంస్కృతికంగా ఏకరూపత సాధించింది. 1983 నుంచీ చూస్తే రెండు సందర్భాల్లో (1985, 2008) మా త్రమే కర్ణాటక అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగినాగాని ఎలాంటి రాజకీయ సంక్షోభాలు లేకుండా ప్రజాతంత్ర ప్రక్రియ చక్కగా ముందుకు సాగుతోంది. కన్నడ శసనసభకు జరిగిన 16వ ఎన్నికలు కూడా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లే రీతిలో ప్రశాంతంగా ముగియడం దక్షిణాదికే గర్వకారణం.

# ప్రజాదరణ పెరుగుతున్న లోకేష్ పాదయాత్ర

5వ పేజీ తరువాయి

చేష్టలతో అసలు నిజం మాకు తెలిసింది పిచ్చి కుదుర్చుకునేందుకే జగన్ విశాఖ వస్తున్నాడు అని త్వరలో రాక్షస సంహారం జరుగుద్ది అని చెప్పారు. మంత్రి అమరా న్ధ్ జేబులో రెండు జెండాలు పెట్టుకుని తిరుగుతాడు వైసీపీ పార్టీలో ఉన్న కాంగ్రెస్ నేతలు అప్పుడు అమర్‌ను ఆమె తల్లిని కాంగ్రెస్ నుంచి తరిమేశారు. అప్పుడు ఇద్దరిని టీడీపీ ఆదరించింది. కాపులకు పవన్‌కళ్యాణ్ ప్రతినిధి ఈసారి అమర్నాధ్‌కు కాపులే బుద్ధి చెపుతారు అని అన్నారు. పవన్ వచ్చినప్పుడు అనకాపల్లి సెంటర్‌లో అమర్ నిల్చుంటే ఫాంట్ షర్ట్ విప్పుతారు అమర్నాధ్ ఒన్ టైం ఎమ్మెల్యే అని అన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు

### -చిరువ్యాపారులకు మేయర్ సూచన -ప్రభుత్వ చలివేంద్రాలు ఎలా ఉన్నాయి

### సమస్యల పరిష్కరానికే జగనన్నకు చెబుదాం -ఆర్టీసీ బస్సులో మేయర్ గొలగాని హరివెంకటకుమారి ప్రయాణం

విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

మేయర్ గొలగాని హరివెంకటకుమారి తన పంథామార్చారు ప్రతి సోమవారం నేరుగా బస్సులో కార్యాలయానికి వెళ్లిపోకుండా ఈసారి మాత్రం ప్రజల్లోనూ తిరిగేందుకు నిర్ణయించుకున్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఆమె ప్రతి సోమవారం వాహనాన్ని వదిలి ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా కార్యాలయానికి వెళ్తున్న సంగతి తెఇలసిందే జీవీఎంసీ సిబ్బంది కూడా వారానికి ఓ రోజు సొంత వాహనాలు వదిలేసి ప్రతా ్యమ్నాయాల్ని వెదుక్కోవాలని ఆమె కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆమె తన కార్యాలయానికి వెళ్ళే సమయంలోనే సోమవారం మరో రెండు కార్యక్రమాలు చేపట్టారు క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయణించి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చురుకున్నారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో చిరువ్యాపారులు ప్లాస్టిక్ ను నిషేధించామని హానికరమైన కవర్లు వాడితే చర్యలు తప్పవని చెబుతూనే గుడ్డ నారసంచుల వాడకాన్ని పెంచాలని కోరారు. అదేవిధంగా జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ చలివేంద్రం వద్దకు వెళ్లి ఆరా తీశారు. సిబ్బంది ఉదయం 9 నుంచి సాయంత్రం 5వరకు కచ్చితంగా ఉండాల్సిందేనని ఎండ వేడిమి నుంచి ఉపశయనం కలిగించేలా బాట సారులకు మంచి నీళ్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజల సమస్యల పరిస్కారానికే జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. వెంటనే స్పందనకు హాజరై మళ్లీ విద్యుత్ వాహనంలో ఇంటికి తిరిగివెళ్లారు.

# తెలుగు రాష్ట్రల్లో భానుడు భగభగ

5వ పేజీ తరువాయి

కట్టుకోవాలి సూచించారు. ఎక్కువగా మంచి నీరు, మజ్జిగ, గ్లూకోజు, నిమ్మరసము, కొబ్బరినీరు, తాగవలెను ఏపీ విపత్తుల సంస్థ అధికారుల చెబుతున్నారు.

# ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం,మే 15, ప్రభాతవార్త



మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది. కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా? విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కోర్కెలు తీర్చే కైలాస నాధుడు కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్థమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు. తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

వినోదానికి కేరాఫ్ విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు



చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది. కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే ఆమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా



ఉంటుంది. కైలాస గిరి మెట్ల మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి. ఇందులో రానూ పోను పెద్దలకు రూ.75, పిల్లలకు రూ.40 రుసుము వసూలు చేస్తారు. ఎలా చేరుకోవాలి. విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 10.5 కిలోమీటర్లు. రైల్వే స్టేషన్ నుంచి 11.7 కిలోమీటర్లు, ఎయిల్ పోర్ట్ నుంచి 18 కిలోమీటర్లు దూరంలో కైలాసగిరి పర్యాటక ప్రాంతం ఉంటుంది. ఇక్కడికి పర్యాటకులు బస్సు, ఆటో, క్యాబ్ రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు. కైలాస గిరి భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఉన్న ఒక కొండపైన ఉన్న ఉద్యాన వనం. ఈ పార్క్ విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ చేత అభివృద్ధి చేయబడింది. ఇది 380 ఎకరాల (150 హెక్టార్లు) భూభాగం, ఉష్ణమండల చెట్లతో కప్పబడి ఉంటుంది. 360 అడుగుల (110 మీ.) వద్ద ఉన్న కొండ, విశాఖపట్నం పట్టణాన్ని విస్తరిస్తుంది. 2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కైలాసరిని ఉత్తమ పర్యాటక ప్రదేశంగా గుర్తించింది. సగటున, సుమారు మూడు లక్షల మంది భారతీయ, విదేశీ పర్యాటకులు ప్రతి సంవత్సరం ఈ ఉద్యానవనాన్ని సందర్శిస్తారు. వాతావరణాన్ని కాపాడటానికి, వుడా ఈ కొండను ప్లాస్టిక్ రహిత మండలంగా ప్రకటించింది. ఒక కేబుల్ కారులో కొండ పైభాగానికి చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొదటిది.



# నక్కపల్లి, ఉప్మాక ప్రాంతాలను కమ్మేసిన పొగ మంచు

నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త

నక్కపల్లి, ఉపమాక ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున పొగ మంచు కమ్మేసింది. ఒకపక్క ఐదు గంటలకే సూర్యుడు ప్రతాపం చూపిస్తుంటే సోమవారం ఉదయం మాత్రం ఈ ప్రాంతాలపై పొగ మంచు రహదారులు కనిపించిన విధంగా కమ్మేసింది. ఉదయాన్నే డ్యూటీకి వెళ్లేవారు. ఈ పొగ మంచుతో నానా అవస్థలు పడితే జాతీయ వాహనాలు నడిపేవారు రహదారు కనిపించగా అవస్థలు పడ్డారు.

# మెరుగైన వైద్యం అందించండి.... వైద్యులను కోరిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పాస్టర్ పెదపూడి కిరణ్ కుమార్ తన భార్య భారతి, కుమార్తెలను సోమవారం పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పరామర్శించారు. పెదపూడి కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు చూసి ఎమ్మెల్యే గొల్ల బాబురావు చలించి పోయారు. ప్రమాదం జరిగిన పరిస్థితులను తెలుసుకున్న ఆయన ఎంత ఘోరం జరిగిపోయింది అంటూ నీకు నేనున్నానని ధైర్యం చెప్పారు. పెదపూడి కిరణ్ కుమార్ భార్య కుమార్తె ఆరోగ్య పరిస్థితులపై సూపరెంట్ మిగతా వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే ఏం చేయాలో చెప్పాలని కుటుంబం త్వరగా కోలుకోవాలని వైద్యులు కోరారు. చికిత్స పొందుతున్న కుటుంబ సభ్యులు ముగ్గురిని ఓదార్చుతూ ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆ దేవుడు ప్రార్థిద్దామని అన్నారు. ఆయనతోపాటు నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, ప్రకాష్, చంద్రరావుతో పాటు పలువురున్నారు.

### నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా

# మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో పాదయాత్ర

నర్సీపట్నం, మే15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి వంద రోజులు 1250 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు మద్దతుగా నర్సీపట్నంలో మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, పుచ్చ విజయ్ కుమార్, చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. నర్సీపట్నం పెద్ద చెరువు దగ్గర మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద అమ్మవారికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి బయల్దేరి 5 రోడ్లు జంక్షన్ మీదుగా కృష్ణ బజార్, అబీడ్ సెంటర్ నుండి శ్రీకన్య థియేటర్ వరకు వచ్చి శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం నందు అమ్మవారికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. అభి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జీవో నెంబర్ ఒకటి హైకోర్టు కొట్టి వేయడంపై హర్షం వ్యకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనలో రాష్ట్ర భవిష్యత్ అంధకారమైంది. యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేవు, వ్యవసాయం చేసే అన్నదాతలకు ప్రభుత్వం నుంచి సాయం లేదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రక్షణ లేదు. రాజ్యాంగ వ్యవస్థల్ని ధ్వంసం అయ్యాయి. పాలకులు చట్టాల్ని దిక్కరించి ప్రజల్ని అన్యాయాలు, అక్రమాలతో ప్రజల్ని వేధిస్తున్నారు. ఇటువంటి సమయంలో దుష్టపాలన నుంచి రాష్ట్ర ప్రజానీకానికి విముక్తి కలిగించేందుకు ప్రజల్ని చైతన్యం వంతం చేసి ప్రజాపాలన తిరిగి తెచ్చేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 400 రోజుల పాటు, 4000 కి.మీ సుధీర్ఘ పాదయాత్ర యువగళంకు శ్రీకారం చుట్టారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీష్ మాట్లాడుతూ 400 రోజుల పాటు కుటుంబ సభ్యుల్ని వదలి రాష్ట్ర ప్రజలే తమ కుటుంబ సభ్యుల అంటూ వారి ప్రతి గడప తట్టి పేదల గోడు వినాలని, వారికి అండగా నిలవాలన్న ఉద్దేశ్యంతో పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్రకు యువత, విద్యార్థులు, రైతులు, మహిళలు, అన్ని కులాలు, మతాలు వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. తనను కలిసేందుకు వస్తున్న ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారిని అక్కున చేర్చుకుంటూ ఆత్మీయత పంచుతూ, ఆత్మస్థైర్యం నింపుతూ యువనేత లోకేష్ ముందుకు సాగుతున్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యలు వింటూ పరిష్కారానికి హామీ ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్ని ఆటంకాలు ఎదురైనా విశ్వాసంతో నిలబడే వ్యక్తే ప్రజాజీవితంలో విజయం సాధిస్తారు. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు, పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపెందుకు యువగళం పాదయాత్ర ఎంతో దోహదం చేస్తుంది. 400 రోజులు, 4వేల కిమీ యాత్ర లక్ష్యానికి చేరువయ్యేందుకు రాకెట్ స్పీడ్‌తో యువగళం సవాళ్ల మధ్య సవారీ చేస్తుంది. యువగళం పాదయాత్రలో టీడీపీకి 1983 నాటి ప్రభంజనం ఖాయం, రాష్ట్రానికి మంచిరోజులు రావటం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలోని నర్సీపట్నం నియోజకవర్గంలోని 4మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 17 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలో ప్రజలకు ఎవరికైనా అన్యాయం జరిగితే నేరుగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌తో ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పించారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ.సోమవారం కమిషనరేట్‌లో ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకూ నిర్వహించిన కార్యక్రమానికి 17 మంది కాలర్స్ ఫోన్ చేసి ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు సీపీ కలర్స్ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మకి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపికి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 949333 6633 నంబరుకు ఇవ్వవచ్చు, ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ ఓ డి.సి.పి-1 వి.విద్యాసాగర్ నాయుడు, డీసీపీ-2 ఆనందరెడ్డి, ఎస్.బి ఏ.డి.సి.పి డి.గంగాధరం పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 50 ఫిర్యాదులు

### -స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం.త్రివిక్రమ వర్మ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో క్రైమ్స్ డి.సి.పి నాగన్న, ఎస్బి ఎడిసిపి గంగాధరం, లీగల్ అడ్వైజర్ పి.వి రామకృష్ణలతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 50 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పర్యావరణ హిత శైలి కార్యక్రమం




మోతుగూడెం, మే 15ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్న పర్యావరణ హిత జీవన శైలి కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ చింతూరు ఇన్‌చార్జ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జె.పి.సౌజన్య వారి ఆధ్వర్యంలో బి.బి.కొండలరావు, ఎఫ్ఆర్ఓ, లక్కవరం, పివివిఎస్ఎన్ మూర్తి, నెల్లిపాక, పి.మోహిని విజయలక్ష్మి, ఎఫ్ఆర్ఓ, కూనవరం, చింతూరు డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారులు జి.దామోదర్, ఎ.కె.అలీష, ఎ.శ్రీనివాస్, డి.ఆర్.ఓ చింతూరు రేంజ్ సిబ్బంది, డివిజన్ సిబ్బంది పాల్గొని చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను గురించి సామాన్య జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుట గురించి పర్యావరణ పరిరక్షణకు మానవులు అవలంభించవలసిన విధి విధానాల గురించి తెలిపారు.



## రామరాజ్యంలా జగన్ పాలన



చోడవరం, మే 15, ప్రభాతవార్త

రామరాజ్యంలా జగన్ పాలన కొనసాగుతుందని, సీఎం జగన్ పాలన వైపు దేశమంతా చూస్తోందనీ, పేదల బాగోగుల కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారనీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం మరుపాక సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా గడపగడపలోప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కారం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తొలుత ధర్మశ్రీని స్థానిక వైఎస్ఆర్సిపి నాయ కులు పగిడితో సత్కరించి శాలువాతో సన్మానించి పూలమాలతో అభినందించారు. తెల్లవారు జామున 6గం.ల నుంచి గడపగడపకు వెళ్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లలో చరిత్రలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు. జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. మహిళలు, ప్రజలు కర్పూర హారతులుపట్టి, పూలమాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిపారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ పేరొందారంటూ పలువురు ధర్మశ్రీ ఎదుట హర్షం వ్యక్తం చేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని స్థానిక ప్రజలు ధర్మశ్రీకి స్పష్టం చేశారు. ఎంపీపీ పైలరాజు. మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, గ్రామ సర్పంచ్ సత్తిబాబు స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో పాటు మండల కన్వీనర్ జగ్గారావు, గ్రామ సర్పంచ్ పండూరు సత్తిబాబు, పూర్వ సర్పంచ్ రావి గోవింద్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, హెల్త్ వర్కర్లు అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



చోడవరం, మే 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్కవరం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి బాధితులను సోమవారం చోడవరం మాజీ ఎమ్మెల్యే కే ఏ సమస్య రాజు పరామర్శించారు. ఆదివారం రాత్రి 11గం.కు భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీనిలో ఎన్ సూర్యనారాయణ చెందిన లక్ష రూపాయలు ధాన్యం పంట రూ.50వేలు పశువు గేద కాలిపోయాయి. మిదతాడా వెంకట రమణ ముత్యాల నాయుడు వ్యాచలకు కాసుబాబు చెందిన 2 లక్షల విలువైన పశువుల పాకలు అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్యబాబు గూనూరు పెదబాబు, జి.పెద్దచ్చిబాబు, మాజీ సర్పంచ్ కర్రి కోటేశ్వరరావు తదితరులు అగ్ని బాధితులను పరామర్శించి ఓదార్చారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.

## ఆరున్నర లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



మాడుగుల, మే 15, ప్రభాతవార్త

మాడుగుల మండలం నెరవేల గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో రూ.6.50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు సోమవారం బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు ప్రారంభోత్సవం చేశారు. ఈ మొత్తంలో ఐదు లక్షల రూపాయలు అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి నిధుల నుంచి మంజూరు మిగిలిన లక్ష 50 వేల రూపాయలు బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు నిధులు నుంచి కేటాయించారు. వల్లిగ్రహారం గ్రామంలో జగనన్న కాలనీలో ఎంపీ నిధులు ఐదు లక్షలు బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు నిధులు నుంచి కేటాయించారు. వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస రావు. సర్పంచులు ఎలగాడ ఈశ్వరరావు. కర్రీ గణేష్, జడ్పిటిసి కిముదు రమణమ్మ, రాజు తాత, విజయరామరాజుపేట సర్పంచ్ విజయ్ కుమార్, పొట్టి దొరపాలెం ఉపసర్పంచ్ బొట్టేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బంగడుపుకునే పార్టీలను ప్రజలు ఇక నమ్మబోరు



వి.ఆర్.పురం, మే 15, ప్రభాతవార్త

తమ రాజకీయ స్వలాభాల కోసం, మత విద్వేశాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పార్టీలను ఇక ప్రజలు విస్వసించరని, అది కర్నాటక ఎన్నికల ఫలితాలతో, మరొక్కసారి రుజువైందని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు రేఖపల్లిలో సిపిఎం ముఖ్య కార్యాకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సత్యనారాయణ, చిన్నబాబులు మాట్లాడారు. ప్రధాని మోడి, కేంద్ర హోంశాఖ మంత్రి అమితా షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు దేశంలో సమైఖ్యంగా ఉన్న ప్రజల నడుమ మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రధాని మోడి అదానీ, అంబానీ లాంటి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. వారి చర్యలను ప్రశ్నించే వారిని అణచివేస్తున్నారు. ఇలాంటి అణిచివేతలను ఎదిరించి, గర్జించి ప్రజల పక్షాన పోరాటాలు చేయటమే కమ్యూనిష్టుల నైజమన్నారు. దేశ సమైఖ్యత, మత సామారశ్యం కోసం ఈ దేశంలో ఎందరో అమరులయ్యారన్నారు. అలాంటి మహనీయుల స్పూర్తితో, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం లక్ష్మి, నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామూర్తి, కారం సుందరయ్య, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ఒకరికి గాయాలు



చింతపల్లి, మే 15, ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు తీవ్ర గాయాలు పాలయ్యారు. సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన లోచల నవీన్ కుమార్(26) చౌడుపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం కార్యాలయానికి వెళుతుండగా మార్గ మధ్యలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం అతడిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నవీన్ కుమార్ తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతడిని స్థానికి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారిణి లావణ్య చికిత్స అందించిన ప్పటికీ ముక్కు నుంచి రక్తం కోరుతూనే ఉంది.

## వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలపై అవగాహన



చోడవరం, మే 15, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలపై అవగాహన కల్పించడం జరిగిందని గ్రంథాలయాధికారి తెలిపారు. అనంతరం విద్యార్థులు లెమన్ స్పూన్ ఆట ఆడించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయం అధికారిణి జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు రిసోర్స్ పర్సన్‌గా పి.శివ, తెలుగు టీచర్, భార్గవ్ బిసి వెల్ఫేర్ కంప్యూటర్ మాస్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

## 28వ రోజు మజ్జిగ వితరణ



చోడవరం, మే 15, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో 28వ రోజు మజ్జిగ వితరణలో భాగంగా కీ.శే. సరిపల్లి రవికుమార్ గణేష్ జ్ఞాపకార్థం వారి సోదరి సరపల్లి పద్మావతి ఆర్థిక ప్రోత్సాహంతో మానవసేవయే మాధవసేవ అను శుభ సంకల్పంతో బాట సారులకు వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, వద్దాది నరసింహమూర్తి పంతులు, దేవాదాయ శాఖ కార్యదర్శి ఎస్‌వివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న కలెక్టర్



పాడేరు, మే 15, ప్రభాతవార్త

ఐటిడిఏ కాఫీ, ఉద్యానవన విభాగం, స్పైసెస్ బోర్డ్, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం, పోలీస్ శాఖ, సమాచార శాఖ, వైఎస్సార్ క్రాంతి పదం, ఐసిడిఎస్, గిరిజన సహకార సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖలు, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో, వి.అభిషేక్, అడిషనల్ ఎస్పీ ధీరజ్ తదితరులు స్టాల్స్ ఇన్ ప్రారంభించారు.

## అరకులోయలో యువగళం పాదయాత్ర సక్సెస్

### అధిక సంఖ్యలో తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు



అరకులోయ, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం 100 రోజులకు చేరుకోవడంతో అరకులోయలో సోమవారం యువగళంకు సంఘీభావం తెలుపుతూ టీడీపీ అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర బహిరంగ సభ జరిగాయి. ముందుగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర, పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, శెట్టి లక్ష్మణుడు, టి.సుబ్బారావు, మహిళ సీనియర్ నాయకురాలు భూర్జ లక్ష్మి తదితరులతో కలిసి అరకు సమీపంలోని జైపూర్ జంక్షన్ నుండి పాదయాత్ర ప్రారంభించి ఎండపల్లివలస మీదగా అరకులోయ వరకు కొనసాగారు. కాగా పాదయాత్రలో నియోజకవర్గముకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యువగలం పాదయాత్రకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జై చంద్రబాబు, జై, జై జై టిడిపి అంటూ తెలుగు తమ్ముళ్లు నినదించారు. ఈ సందర్భంగా నాయకులు కిడారి శ్రావణ్ కుమార్, సివేరి అబ్రహం, దొన్ను దొర, వంతల నాగేశ్వరావులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు కావడంతో సంఘీభావం తెలుపుతూ అరకలోయలో పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. తమ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వంకు వెన్నులో వణుకు ప్రారంభం అయిందన్నారు. ఎక్కడ చూసినా స్పష్టమైన మార్పును ప్రజలు కోరుకుం టున్నారని చెప్పారు. 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు తధ్యమని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని త్వరలోనే దీనికి ముగింపు వుంటుందని వారు పేర్కొన్నారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు కిడారి శ్రావణ్ కుమార్, సివేరి అబ్రహం, దొన్ను దొరలు తెలిపారు. కాగా కార్యక్రమం విజయవంతానికి తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం తమ వంతు కృషి జరిపారు. తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం నాయకులు శెట్టి బాబురావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, బాకూరి వెంకటరమణ, సర్పంచ్ పాండురంగస్వామి, గొల్లూరి సుబ్బారావు, కమిడి సుబ్బారావు, పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాం, రమేష్, నరేంద్ర, బిడ్డ లక్ష్మణ్, పిట్ట గుండన్న, రెహమాన్, వెంకటరావు, కూన వనజ, ఇచ్చావతి, ద్రౌపది, కళావతి, నీరజ, నూక రత్నం, అప్పలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

### టిడిపి అరకు ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, మే 15, ప్రభాతవార్త

వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్ర 100వ రోజులకు చేరడంతో సోమవారం అరకులోయ నియోజకవర్గంలో సంఘీభావ పాదయాత్రను అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ నుండి అరకు, యండపల్లి, పద్మాపురం మీదుగా అరకు వేలి పట్టణం వరకు పాదయాత్ర సాగింది. పాదయాత్రలో నాయకులకు అడుగడుగునా మహిళలు పూల మాలలు వేసి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. కాగా సంఘీభావ పాదయాత్రతో తెలుగు తమ్ముళ్లు నూతనోత్సహంతో ఉన్నారు. జై లోకేష్, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబే అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్‌లో సభ జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్ర పునః నిర్మాణం కోసం, యువతీ, యువత ఉపాధి ఉద్యోగాలకై, రాష్ట్ర భవిష్యత్తుకై నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రకు అరకు నియోజకవర్గం సంపూర్ణ మద్దతు తెలియజేసింది అన్నారు. గిరిజనులకు ఉద్యోగ అవకాశాలకై తెలుగుదేశం ప్రభుత్వం జీవో నెం.3 తీసుకువస్తే, నేడు వైసీపీ ప్రభుత్వం దానిని రద్దు చేసిందని, ఈ ప్రభుత్వంలో ఎవ్వరికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేవని, పాఠశాలలు, కళాశాలలు ఐటీడీఏ లను తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొరలు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. టిడిపి హయంలో రాష్ట్రంతో పాటు గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగు తుందని త్వరలోనే దానికి ముగింపు పలుకుతుందన్నారు. టిడిపి అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, శెట్టి బాబురావు, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, టీడీపీ సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి, ఇచ్చవతి, అనంతగిరి మండల అధ్యక్షులు బుజ్జిబాబు, డుంబ్రిగుడా మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, సుబ్బారావు, పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు,మాజీ జిల్లా వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు,అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కె సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ కూన వనజ, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నయిక రమేష్, ప్రధాన కార్యదర్శులు పాంగి నాగేశ్వరరావు, ఆనంద్, సిర్గం సూర్యకాంతం, మాడగడ ఎంపీటీసీ కృష్ణ, ఎంపీటీసీ కొమ్మ రమ, సర్పంచ్‌లు జ్ఞానప్రకాష్, సొమెలి లక్ష్మయ్య, తెలుగు యువత ప్రధాన కార్య దర్శులు శికరి వెంకటేష్, నారంజి ప్రసాద్, సుందర్ రావు, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కూడా భూషణ్ రావు, వైస్ సర్పంచ్ గాలి నాగేంద్ర, టీడీపీ మహిళా నాయకులు సాగర సత్యవతి, బిబి లక్ష్మి, ద్రౌపతి, నీరజ, కళావతి, నిర్మల, మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు టీడీపీ నాయకులు మాం దృగురు స్వామి, తడబారికి గెన్ను, నీలకంఠ పాత్రో, గుజ్జలి బొంజుబాబు, ఆనంద్, కిల్లో నర్సు, కిల్లో దన్ను, కమలాకర్, కుమార్, ఉబ్బేటి శివసాగర్, సోముల, బిడ్డ లక్ష్మణ్, త్రినాధ్, చంటి ఆరు మండలల సర్పంచులు మాజీ సర్పంచులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురందరపాలెం ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించిన జనసేన నాయకులు



నర్సీపట్నం, మే15, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం గురందరపాలెం గ్రామంలో సోమవారం జనసేన పార్టీ నాయకులు సానాపతి నాయుడు ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని గ్రామస్తులు తెలిపారని ఆయన పేర్కొన్నారు. అలాగే స్మశానానికి వెళ్లే రహదారి సౌకర్యం కూడా లేదన్నారు. బోర్లు ఉన్న కూడా మహిళలకు నీరు లేని పరిస్థితి అక్కడ ఉంది వారం రోజుల నుంచి కూడా వాటర్ లేక నానా అవస్థలు పడుతున్నారనీ తెలిపారు. జనసేనను అధికారంలోకి తీసుకొస్తే సమస్యలు అన్ని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గద్దం దొరబాబు, సీనియర్ నాయకులు రేగబల్ల శివ, 13వ వార్డు ఇన్‌చార్జ్ గూడెపు తాతబాబు, వాస వెంకటేశు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటి, నీట్ మెడికల్ అకాడమితలో ప్రవేశం

### కొరకు జూనియర్ ఇంటర్మీడియట్ 2వ దశ ప్రవేశ పరీక్ష



పీఎం పాలెం, మే 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2023-24 విద్యా సంవత్సరమునకు ఏప్రిల్ 23న జరిగిన బ్రాగ్‌సెట్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఐఐటి, నీట్ మెడికల్ అకాడమిక్‌లో అడ్మిషన్ నిమిత్తం 21 మే, 2023న నిర్వహించబడే 2వ దశ పరీక్షకు ఎంపికైన వారి జాబితా హెచ్‌టిటిపి://ఏపీజిపిసెట్.ఎపిసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ నందు పొందుపరచడం జరిగింది. 2023-2024 విద్యా సంవత్సరమునకు డా.వి.ఆర్.అం బేద్కర్ గురుకుల ఏపీఎస్‌డబ్ల్యుఆర్ ఐఐటి, నీట్ మెడికల్ అకాడమిక్‌లో ప్రవేశం కొరకు 21 మే 2023న నిర్వహించబడే 2వ దశ పరీక్షకు ఎంపికైన జాబితాలోని విద్యార్థులు మాత్రమే 13 నుండి 18 మే వరకు, వెబ్‌సైట్ నందు పొందుపరచ బడిన పేమెంట్ గెట్‌వే నందు రూ.100 చెల్లించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని హాల్ టికెట్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. 21 మే 2023న జరిగే 2వ దశ పరీక్షకు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల ఎంపికైన విద్యార్థులు మాత్రమే, డా.బి.ఆర్.అంబేద్కర్ గురు కులం, శ్రీకృష్ణాపురం, విశాఖపట్నం నందు, హాజరు (సూచించిన సమయానికంటే ముందుగా) కావా లని విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల గురుకులాల సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు. ఇతర వివరాలకు 0891-2799641 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## జెడ్ కొత్తపట్నం రైస్ మిల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



నర్సీపట్నం, మే 15, ప్రభాతవార్త

రావికమతం మండలం చీమలపాడు పంచాయితీ శివారు రచ్చపణుకులు గ్రామస్తులు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు సమయంలో ఆటో మీద జోగుంపేట నుండి రచ్చపణుకులు వెళుతుండగా జెడ్ కొత్తపట్నం రైస్ మిల్లు వద్ద కులాయి స్టాండ్ ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన జరిగిన స్థలం నుంచి స్థానికంగా ఉన్న గ్రామస్తులు పెద్దలు అంబులెన్స్‌లో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. ఇందులో సుమారు 15 మంది ప్రయాణీకులు ఉన్నారని స్థానికులు తెలిపారు. ఎనిమిది మందికి తీవ్ర గాయాలైనట్లు ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఒకరు మృతి చెందారని నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ ప్రభుత్వ వైద్యులు తెలిపారు.

## రైతులు పొలాల్లో సోలార్ బోర్‌కు సంబంధించిన ప్యానెల్లు చోరి

నర్సీపట్నం, మే 15, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ సాధువులు పాక సమీపంలో పెట్ల మహేష్‌కు చెందిన సోలార్ పవర్ ప్యానెల్‌లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో గత ప్రభుత్వం ఇచ్చిన జలసిరి బోర్లుకు వేసిన సోలార్ ప్యానల్ ఇవ్వడం జరిగింది. కొంత మంది వ్యక్తులు ఇదే పనిగా ప్రతిరోజు నర్సీపట్నం డివిజన్లో ఎక్కడో ఒకచోట రాత్రి సమయంలో దొంగిలించడం జరుగుతుంది. గతంలో ఇలా ప్యానెల్స్ దొంగతనం చేసి విశాఖపట్నంలో అమ్ముతుండగా బలిఘట్టం గ్రామానికి చెందిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుసర్లపూడి, బలిఘటం గురందరపాలెం గ్రామంలో కొంతమంది వ్యక్తులు పాత సోలార్ ప్యానెల్‌లు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు. పోలీసు అధికారులు స్పందించి జలసిరి బోర్లకి ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్ దొంగిలించిన వారిని తక్షణమే అదుపులో తీసుకొని అరెస్టు చేయాలని పలు రైతులు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సు మోటార్ బైక్ ఢీ... ఒకరు మృతి



రంపచోడవరం, మే 15, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం వై.కుంతపురం సమీపంలో సోమవారం జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు మోటార్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో సామర్లకోటకు చెందిన కొప్పిశెట్టి త్రినాధ్ రాజరమేష్(25) అక్కడికక్కడే మృతి చెందాడు. అమినాబాద్ పంచాయితీ ఏ.వనకరాయి గ్రామంలో గల తన సోదరి శేలంశెట్టి అనురాధ ఇంటికి వచ్చి ఆమెతోబాటు వారిబంధువులు చిన్నారి ప్రవల్లికను బైక్‌పై సామర్లకోట తీసుకొని వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద ప్రాంతానికి జడ్డంగి ఎస్.ఐ షరీఫ్ సిబ్బందితో చేరుకొని మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన అనురాధ, ప్రవల్లికలను జడ్డంగి పీహెచ్‌సీకి తరలించగా డా.సుజి వైద్యసేవలు అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## నేటికి నారా లోకేష్ 100 రోజులు పాదయాత్ర పూర్తి



మాధవధార, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఇవ్వగల పాదయాత్రలో నారా లోకేష్ వంద రోజులు శుభ సందర్భంగా సంఘీభావన తెలిపారు. ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు ఆధ్వర్యంలో 51వ వార్డు సనపల కీర్తి వార్డు వైస్ ప్రెసిడెంట్ పేడాడ మధుసూదన్ రావు ఎస్ఎస్ఎల్ జనరల్ సెక్రెటరీ జయరాజు, జిల్లా కార్యదర్శి బద్దేపల్లి లలిత, నియోజవర్గ మహిళ సెక్రెటరీ పేడాడ లలిత, వార్డు మహిళా ప్రెసిడెంట్ ధవళకుమారి, జిల్లా ప్రమీల రావు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశామన్నారు.

## గిరిజన సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



ముంచంగిపుట్టు, మే 15, ప్రభాతవార్త

గిరిజన సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక 13 మందితో అధ్యక్షులుగా ఎంఎం శ్రీను ఉపాధ్యక్షులుగా జి.నారాయణ, పి.రాందాస్ దాసు, ప్రధాన కార్యదర్శిగా కే.నరసయ్య సహాయ కార్యదర్శిగా సత్యనారాయణ, సిద్దు కమిటీ సభ్యులుగా కే.దోంబ్రు, (దోడుపుట్) కే.విక్రం, (వనుగుమ్మ) జీనబంధు (కర్రి ముక్కిపుట్), నారాయణ (కించాయిపుట్), లైకోన్ (జర్రెల) గణపతి (జర్రెల), శ్రీను, (బంగారు మెట్ట) కొండయ్య (బంగారు మెట్ట), గాసిరం (సుజనకోట), కామేశ్వరరావు, (కుమడా) ఈశ్వరి, (కించాయిపుట్) నర్సింగ్ పడల్, (మకావరం) భీమన్న, (వనుగుమ్మ) ఈ కమిటీకి లక్ష్యం పురం సర్పంచ్ పర్యవేక్షణతో జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు ఎంఎం శ్రీను కే.నరసయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యల పైన పోరాటం చేయడానికి నాందిగా ఉంటుందని కోరారు. చివరగా అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని జీవో నెం.3 పునరుద్ధరణ చేయాలని హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిలుపుదల చేయాలని కాఫీ బకాయిలు చెల్లించాలని స్పెషల్ డిఎస్సి ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, బాస వాలంటరీ పెండింగ్ జీతాలను వెంటనే ఇచ్చి కొనసాగించాలని తదితర డిమాండ్లకు ఈ నూతన మండల కమిటీ తీర్మానం చేసింది, ఈ డిమాండ్స్‌పై భవిష్యత్తులో రాజులేని పోరాటాలు నిర్వహిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.భీమారాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు భరోసా ఇవ్వటంలో పాలక ప్రభుత్వాలు విఫలం



వి.ఆర్ పురం, మే 15, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం, సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు భరోసా కల్పించటంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు విఫలమయ్యాయని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ విమర్శించారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, సిపిఎం సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి అధ్యక్షత సిపిఎం మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్యనారాయణ, పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల విషయంలో, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును తప్పు పట్టారు. ఏళ్ళు గడుస్తున్నా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం ఊసే లేదన్నారు. ప్రభు త్వాలు మారుతున్నాయి తప్ప, నిర్వాసితుల కష్టాలు తీరడం లేదన్నారు. పాలకులు నిర్వాసితులను త్యాగ ధనులని కీర్తిస్తూనే, అట్టి త్యాగ ధనులను నట్టేట ముంచే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ముంపు గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేల విధానం అనుమానాలు కల్గిస్తుందన్నారు. పరిహారం చెల్లించిన గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ పరిహారం తీసుకోకుండానే, చనిపోయిన వ్యక్తులకు సంభందించిన ప్యాకేజిని ప్రభుత్వం వారి వారసులకు చెల్లించాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. 18సం.లు నిండిన యువతీ యువకులకు, గ్రామాలు ఖాళీ చేపించేనాటికే కటాఫ్ డేట్ గా పరిగణించి, వారందరికి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు గూటాల శ్రీనివాసరావు, తోవడం రాజు, కారం సత్తిబాబు, సున్నం రంగమ్మ, సున్నం నాగమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరంలో యువగళం పాదయాత్ర



చోడవరం, మే 15, ప్రభాతవార్త

చోడవరంలో యువగళం పాదయాత్ర 100 రోజుల పూర్తయిన సందర్భంగా చోడవరం పార్టీ ఆఫీసు నుండి వెంకన్నపాలెం వరకు చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో భారీగా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మద్దతుగా సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ జగనాసుర పాలన అంతమొందించి చంద్రబాబు పాలన రావాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇలాంటి రాక్షస పాలన దేశం మొత్తం ఎక్కడా లేదని శాంతి భద్రతల పూర్తిగా కరువయ్యాయని 175 నియోజకవర్గాలలో యువగళం పాదయాత్ర వంద రోజుల పూర్తయిన సందర్భంగా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్లో అన్ని నియోజకవర్గాలలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారని ఈ సందర్భంగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ చూసినా అవినీతి ఉందని అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలో ప్రజలు అడుగున నీరాజనం పట్టారని, తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్లో ఉందని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), గునురు పెద అచ్చిబాబు, సుమారు 2000 మంది కార్యకర్తలు నాయకులు వేగి శ్రీనివాస్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## స్పందనలో నాలుగు అర్జీలు



భీమునిపట్నం, మే 15, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పం దన కార్యక్రమంకు 04 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక విభాగం 02, ఇంజనీరింగ్ విభాగానికి-02 వచ్చినవి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలిపారు.

## లోకేష్ పాదయాత్రతో వైసీపీకు ముచ్చెమటలు

**– యువనేత గొంప క్రిష్ణ**



**శృంగవరపుకోట, మే 15 ప్రభాతవార్త :** టీడీపీపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నిర్వహి స్తున్న యువగళం పాదయాత్రను చూసి వైసీపీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. సోమవారం లోకేష్‌బాబు నిర్వహిస్తున్న పాద యాత్ర 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలతోపాటు సంఘీభావం తెలియజేస్తూ యువనేత గొంపక్రిష్ణ సోమవారం మండల పరిదిలో వెంకటరమణపేట జంక్షన్ నుంచి ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత గొంపక్రిష్ణ విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ బాబు నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు రాష్ట్రంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలన గురించి ప్రజలకు వివరిస్తూ లోకేష్ బాబు పాదయాత్ర ఘనంగా ముందుకు సాగుతుందన్నారు.లోకేష్ బాబు పాదయాత్రను అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అయినప్పటికీ పాదయాత్ర దిగ్విజయంగా ముందుకు కొనసాగుతోందన్నారు.లోకేష్ బాబు పాదయాత్రను అడ్డుకున్నంత మాత్రనా ప్రజల హృదయాల్లో టీడీపీపార్టీ ముద్రను ఎవరూ చెరపలేరన్నారు.ఇక రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో చంద్ర బాబు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. గడచిన నాలుగేళ్ళ వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అప్పుల్లో కూరుకుపోయిందని సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఇప్పటికే వైసీపీ పాలనపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయని ఆయన ఆరోపించారు. టీడీపీపార్టీకి అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లోకేష్ బాబు 100రోజులు పాదయాత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా దుర్గాదేవి ఆలయంలో యువనేత గొంపక్రిష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో స్టాండ్ వద్దనున్న టీడీపీపార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.మొత్తం మీద యువనేత గొంపక్రిష్ణ సంఘీభావం పాదయాత్ర అత్యంత ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.చంద్రశేఖర్, ఎస్.కోట మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, జామి, కొత్తవలస టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ సర్పంచ్ లు,తెలుగు యువత, నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యి మంది కార్యకర్తలు మంది పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరిట రూ.2.40 లక్షల మోసం

**– పోలీసు స్పందనలో మహిళ ఫిర్యాదు**



**విజయనగరం క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి రూ.2.40 లక్షలు వసూలు చేసి మోసగించారని విజయ నగరం పట్టణానికి చెందిన ఓ మహిళ పోలీసు స్పందన లో ఫిర్యాదు చేసింది. నేటికి ఉద్యోగం రాకపోగా, కనీసం మేం ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వడంలేదని వాపోయారు. డబ్బులు వసూలు అయ్యేలా న్యాయం చేయాలని కోరారు.సోమవారం విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో స్పందన కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు నిర్వహించారు. సామాన్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా డిఎస్పీ 36 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ సిఐ జె. మురళి,ఎస్బీ సిఐ ఇ.నర్సింహమూర్తి, డిసిఆర్బి ఎస్ఐలు వాసుదేవ్, ప్రభావతి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## దుర్మార్గ పాలనకు పాదయాత్రతో అంతం మొదలైంది

**– మాజీ మంత్రి కొండ్రు**



**రాజాం, మే 15 ప్రభాతవార్త :** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ పిలుపుమేరకు, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర తలపెట్టి 100వ రోజు పూర్తి చేసుకున్న తరుణంలో, నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాల నుంచి కార్యకర్తలు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు రాజాం మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అభిమానులు, ఎండను లెక్కచేయకుండా మండుటెండలో సుమారుగా 6000 మందితో భారీగా తరలివచ్చి పాదయాత్ర నిర్వహించారు. రేగిడి మండలం బురాడ నుండి, బొబ్బిలి రోడ్ లో ఉన్న శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి గుడి వరకు భారీగా కార్యకర్తలతో పాదయాత్ర చేపట్టి నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు. కొండ్రు మాట్లాడుతూ వైసిపి దుర్మార్గ పాలనకు చెక్ పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ ,మైనార్టీ, వాళ్లకు అన్యాయం చేస్తుందన్నారు. కార్పొరేషన్ల పేరుతో కులాలను రెచ్చగొట్టి, ముక్కలుగా విడగొట్టి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్వీర్యం చేయడంతో పాటు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వంపై నిప్పులు గుప్పించారు. ఇసుక, మట్టి, మైనింగ్, బియ్యం మాఫియా ఇలా ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని ఎద్దువా చేశారు. భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనింపడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని సమావేశంలో తెలియజేశారు.

## స్పందనకు 122 వినతులు



**విజయనగరం, మే15 (ప్రభాత వార్త) :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వ హించిన స్పందన కార్యక్రమంలో సోమ వారం 122 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, విద్యుత్ శాఖకు సంబంధించి 01, డి.సి.హెచ్.ఎస్.1, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి 01, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 06, గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 10, జిల్లా పంచాయతీ అధికారికి 06, గృహ నిర్మాణానికి సంబంధించి 12, మునిసిపల్ సమస్యలపై 5, రెవిన్యూకు సంబంధించి 80 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.ఎస్.ఎన్.దొర తదితరులు కూడా వినతులు స్వీకరణ చేపట్టారు.

## పట్టణంలో పసుపు దళం పాదయాత్ర




**సాలూరు, మే 15 ప్రభాతవార్త :** నారా లోకేష్ యువగళం పాద యాత్ర వంద రోజులు పూర్తి చేసి సందర్భంగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వ ర్యంలో పట్టణంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాదయాత్ర చేసి సంఘీభావం తెలియజేశారు. సోమ వారం ఉదయం ఈ పాదయా త్ర ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బయలుదేరి మున్సిపల్ ఆఫీ స్ రోడ్డు గుండా బోసుబొమ్మ జంక్షన్ ఇంకా పట్టణంలో పలు సెంటర్ల నుండి సాగింది. అనంతరం సంధ్యా రాణి మాట్లాడుతూ టిడిపి నాయకులు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర విజయవంతంగా సాగుతుందని దాని కి సంఘీభావంగా ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నామ ని తెలియజేశారు. అలాగే రాబోవు రోజుల్లో తెలుగుదే శం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అధినేత చంద్రబాబు, లోకేష్ కు ప్రజలందరూ మద్దతు పలకాలని పిలుపు నిచ్చారు.టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్ దేవ్,కూని శెట్టి.భీమారావు,లక్షోజీ ఇంకా పట్టణ మండల నాయకు లు అభిమానులు పాల్గొన్నారు.

## జగన్ రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు

**మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు**




**బొండపల్లి, మే 15 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అభివృద్ధి ఏమైనా ఉందా అంటే మారుమూల ప్రాంతానికి కూడా గంజాయిని చేర్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడమేనని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛారి డాక్టర్ కె.ఎ. నాయుడు అన్నారు. టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా యువగళం ప్రజాగళం అనే నినాదంతో గజపతినగరం నియోజకవర్గ టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి బొండపల్లి మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. మార్గం మధ్యలో ఉపాది కూలీలు కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి తమ బాధలు చెప్పుఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందని, దానిని అంతమొందించేందుకు నారా లోకేష్ చేపట్టిన యువగళంకి విశేష స్పందన లభించిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నేటితో వంద రోజులు పూర్తవుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావం తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహించారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు టీడీపీ పార్టీని గెలిపించి చంద్రన్నని ముఖ్యమంత్రిని చేద్దామా అని ప్రజలు చూస్తున్నారన్నారు. విద్యార్థి, యువత, మహిళ, రైతు సహా అన్ని వర్గాల ప్రజల జీవితాలతో జగన్మోహన్‌రెడ్డి ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అభివృద్ధి ఏమైనా ఉందా అంటే కె.ఎ.నాయుడు మారుమూల ప్రాంతానికి కూడా గంజాయిని చేర్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడమేనని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ కె.ఎ.నాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శివ్వల సూర్యనారాయణ, ఎ.ఎం.సి మాజీ చైర్మన్ బుద్ధరాజు నరసింహ వర్మ, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, సీనియర్ నాయకులు పి.వి.వి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు, కొండపల్లి బాస్కరనాయుడు, పి.స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను

## పరిశీలించిన ప్రోగ్రామింగ్ కమిటీ



**శృంగవరపుకోట, మే 15 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 18న ఎస్.కోటలో "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొంటున్న నేపధ్యంలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లుకు సంబంధించి మంగళగిరి టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం ప్రోగ్రామింగ్ కమిటీ పర్య వేక్షకులు ఎస్.కోట చేరుకున్నారు. ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు సభ ప్రాంగణం, కొత్తూరు నుంచి ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వరకు జరగనున్న రోడ్ షో రూట్ మ్యాప్ ను పరిశీలించారు. అదేరోజు రాత్రి చంద్రబాబు బస చేయనున్న ఎస్.కోటలో శిరికి గ్రీన్ సిటీని పరిశీలించారు. గ్రీన్ సిటీలో బస, ట్రాఫిక్, పోలీసు భద్రత నియంత్రణ ఏమేరకు అనుకూలంగా ఉన్నయో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్లతో ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు ఏర్పాట్లుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు రాబిన్ శర్మ టీమ్ ,రాష్ట్ర టీడీపీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్,విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు,ఎస్.కోట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్. నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి సీహెచ్. కిరణ్ పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతికూల వార్తలపై విచారణాధికారిగా ఎఫ్ఎస్ఓ నూకరాజు

**విజయనగరం, మే15 (ప్రభాత వార్త) :** వివిధ దిన పత్రికల్లో వస్తున్న ప్రతికూల వార్తల పట్ల జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ స్పందించారు. ఇలాంటి వార్తల నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు విచారణాధికారిగా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ నూకరాజును నియమించారు. ఇక నుంచీ వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, అధికారులపై వచ్చే ముఖ్యమైన ప్రతికూల వార్తలు, కథనాలు, ఆరోపణలపై ఆయన సంభందిత శాఖలను విచారించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తారు.

## స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీఓ



**తెర్లాం, మే 15 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెపుదాం (స్పందన) కార్యక్రమాన్ని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఎంపీడీఓ అధికారులతో మాట్లాడుతూ ప్రతీ కార్యాలయంలో అధికారి సమగ్ర నివేదికను కలిగి వుండాలని, జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో వచ్చిన వినతులను మన లాగిన్ నందు పరిష్కరించిన తరువాత అర్జీదారుడు సంతృప్తి చెందారో? లేదో? అని అర్జీదారునకు సి.ఎమ్.కార్యాలయం నుండి ఫోన్ ద్వారా నేరుగా కనుక్కోవడం జరుగుతుందని కావున ఎటువంటి అర్జీ వచ్చిన ఖచ్చితమైన జవాబుతో పూర్తిస్థాయిలో సంతృప్తి పరచి అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, మే 15 ప్రభాతవార్త :** 104 ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో ఐటీడిఏ పిఓ విష్ణు చరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రతీ నెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలి, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఎంఎంయు వాహన సేవలను గతంలోలాగే రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని , అలాగే ముఖ్యమంత్రి హామీ మేరకు 104 ఎంఎంయు ఉద్యోగులను కాంట్రాక్ట్/ఎపికోస్‌లో నేరుగా అబ్జార్బ్ చేసే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జీవోనెంబర్ 4459 2500 పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు 104 జిల్లా అధ్యక్షులు ఆనందరావు, కోశాధికారి జగదీష్, కమిటీ నెంబర్ కె. ఈశ్వరరావు, డీఈఓ శివ, సిఐటియు కోశాధికారి గొర్లె వెంకటరమణ, శ్రామిక మహిళ నాయకులు ఇందిరా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్కారు బడిలో చేరితే ఉజ్వల భవిష్యత్తు



**విజయనగరం రూరల్, మే15 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యా యులు ఇంటింటికీ వెళ్లి చెబుతున్నారు. ప్రైవేటుకు ధీటుగా సర్కారు బడుల్లో అన్ని రకాల సదుపాయాలు, నైపుణ్యం గల బోధనా సిబ్బంది ఉన్నారని దీంతో పిల్లలు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు భరోసా ఇస్తున్నారు. బడి ఈడు పిల్లలను గుర్తించే పనిలో భాగంగా సోమవారం శాంతినగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచంట మణి , ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లితండ్రులని కలిసి ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకత, లభించే సదుపాయాలు తెలియచేస్తూ, అందులో చదవడం వల్ల కలిగే లాభాలను తెలియజేశారు.2023-24 విద్యా సంవత్సరంనకు గాను బడిఈడు పిల్లలను 5సం నిండిన విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయాల్సిందిగా కోరుతూ శాంతినగర్‌లోఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న స్కూల్, శాంతినగర్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఆచంటమణి,సహోపాధ్యాయుని సత్యవతి, పీఎంసీ చైర్మన్‌ఎస్.కె. జైరా, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ జి.నవీన్, సచివాలయం సిబ్బంది స్కూల్ వెల్ఫేర్ ఆఫిసర్ రజని,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 16 మే 2023

### మళ్లీ తెరిచే వినతుల పరిష్కారంపై

## ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**– వినతుల పరిష్కారంపై సిబ్బందిలో అవగాహన కల్పించాలి**

**– స్పందన వినతులపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు**



**విజయనగరం, మే15 (ప్రభాత వార్త) :** స్పందన కార్యక్రమంలో వచ్చే వినతులు పరిష్కరించినట్లు అధికారులు పేర్కొన్న తర్వాత ఆయా పరిష్కారంపై అర్జీదారుల్లో అసంతృప్తి వ్యక్తమైతే అటువంటి వినతులను మళ్లీ తెరచి పరిష్కరించాల్సి వుంటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ చెప్పారు. అటువంటి వినతులను మళ్లీ పరిష్కారం కోసం తెరచినపుడు ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు వాటిని పరిష్కరించిన తీరుపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా, ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందుతున్న వినతులకు సంబంధించి అర్జీదారుల్లో వాటి పరిష్కారం పట్ల సంతృప్తి వ్యక్తం కావడం లేదని దీనిపై అధికారులంతా ఆలోచించాలన్నారు. అర్జీదారుల్లో సంతృప్తి వ్యక్తమైతేనే ఆయా వినతులు సరైన రీతిలో పరిష్కరించినట్లు భావించాల్సి వుంటుందన్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అందుతున్న వినతుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. పరిష్కారం కోసం మళ్లీ తెరచిన ప్రతి వినతిని పరిష్కరించేందుకు ఒక అధికారిని నియమించాలన్నారు. విజయనగరం రూరల్ మండలంలో గత రెండు నెలల్లో మళ్లీ తెరచిన వినతులపై కలెక్టర్ సమీక్షించారు. ఏ కారణంతో వాటిని మళ్లీ తెరిచారనే అంశంపై ఆయా అధికారుల వివరణ అడిగారు. వినతుల పరిష్కారంలో కిందిస్థాయి సిబ్బందిలో తగిన అవగాహన కల్పించేందుకు వారు ఎలాంటి తప్పులు చేస్తున్నారు, వాటిని ఎలా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో, అర్జీదారుల్లో సంతృప్తి కలిగించవచ్చునే విషయంపై కలిగించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు తదితర వర్గాల వారు జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలపై వినతులు అందించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, పద్మలీల, బి.ఎస్.ఎన్.దొర తదితరులు కూడా వినతులు స్వీకరణ చేపట్టారు.

**యునిసెఫ్ పోస్టర్లు ఆవిష్కరణ :**

రాష్ట్రంలో బాల్యవివాహాలు నిరోధించడం, బాలికల ఆరోగ్యం, విద్యపై రూపొందించిన పోస్టర్లు, బాలికల్లో పోషకాహార లోపం నివారణ, బాలలు, యుక్త వయస్సు వారిని మాదక ద్రవ్యాలకు దూరంగా వుంచడం తదితర అంశాలపై అవగాహన కల్పించే దిశగా యునిసెఫ్ (ఐక్యరాజ్యసమితి బాలల విద్య అభివృద్ధి నిధి) రాష్ట్ర ప్రభుత్వంతో కలసి రూపొందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ తదితరులు స్పందన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక పరివర్తన, ప్రచార సమన్వయకర్త బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన బొబ్బిలి తెలుగు తమ్ముళ్లు



**బొబ్బిలి, మే15 (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 100 రోజులు పాదయాత్ర పూర్తయిన సందర్భంగా బొబ్బిలి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబీ నాయన ఆధ్వ ర్యంలో భారీ పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సుజయ్ నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షుంనాయుడు, నియోజవర్గ స్థాయి, మండల స్థాయి, టౌన్ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## శిక్షనా శిబిరాలకు క్రీడా పరికరాల పంపిణీ



**పార్వతీపురం, మే 15 ప్రభాతవార్త :** జిల్లాలో ఏర్పాటుచేసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలకు క్రీడా పరికరాలను, విద్యార్థులకు సర్టిఫికెట్లను జాయింటు కలెక్టరు సి.విష్ణుచరన్ పంపిణీ చేసారు. సోమవారం కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణా శిబిరాలకు క్రీడాపరికరాలు, విద్యార్థులక సర్టిఫికెట్స్ పంపిణీచేసారు. ఈ సంధర్భంగా క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వరరావు మట్లాడుతూ జిల్లాలో 50 క్రీడా శిక్షణా శిబిరాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రతి క్రీడా శిక్షణా శిభిరానికి ప్రభుత్వం ఏడు వేలరూపాయలు కేటాయించిందని, దానిలో నాలుగువేలరూపాయలతో మెటీరియల్ కొనుగోలు, 2 వేల రూపాయలు కోచ్ రెమ్యునరేషను, వేయి రూపాయలు ఇతర ఖర్చులకు కేటాయించినట్లు తెలిపారు. 50 కేంపులలో ప్రస్తుతం 922 బాలురు 512 మంది బాలికలు హాజరగుతున్నారని, వేసివిలో క్రీడా శిభిరాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో గల ప్రతిభను వెలికి తీయుటకు అవకాశం ఏర్పడుతుందని, వారిలో శారీరక దారుఢ్యం, పఠనాశక్తి పెరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను ఈ నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, కోచ్‌లు పాల్గొన్నారు.

## పట్టాల మంజూరు చేయాలి : సిఐటియు డిమాండ్



**పాచిపెంట, మే 15 ప్రభాతవార్త :** మండలంలో రాయిగుడ్డివలస పంచా యతీలో కొత్తవలస గిరిజన గ్రామానికి చెందిన చదలరామయ్య చింత, భీమాలి చదల రామలక్ష్మి, తదితరులు సాగు చేస్తున్న భూములకు మంజూరు చేయాలని సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రామచంద్రరావు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఇప్పటికైనా పట్టాల మంజూరు చేయాలని వేడుకు న్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ తాతల కాలము నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించడానికి సాగు పట్టాలు ఇవ్వడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సాగు పట్టాలు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వలన గిరిజన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన సాగు పట్టాలు మంజూరు చేసి గిరిజనులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లకు అలా ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాగు పట్టాలు మంజూరు పై చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు తెలిపారు.

## ఆటో బోల్తా.. మహిళ మృతి



రామభద్రపురం, మే 15 ప్రభాతవార్త : మండల పరిధిలో గల ఆరికతోట గ్రామ రహదారిపై ఆటో బోల్తాపడి ఒక మహిళ మృతి చెందినట్లు సబ్ ఇన్స్పెక్టర్ బి.సురేంద్రనాయుడు తెలిపారు. పోలీసు అందించిన వివరాలు ప్రకారం సోమ వారం హిమరిక సాయమ్మ (75) ఈమె తమ కుమారునికి కలిసి ఆటోలో నెల్లిమర్ల వెళుతుండగా ఆరికతోట గ్రామం బాలాజీ లాడ్జి వద్ద ఆటో అదుపుతప్పి పడిపోగా సాయమ్మ రోడ్డుపై పడి తీవ్ర గాయమై మృతి చెందిందని పోలీసులు ఎతెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సమీకృత వ్యవసాయంపై అవగాహన



పాచిపెంట, మే 15 ప్రభాతవార్త : సమీకృత వ్యవసాయం సాగుపై ఎఫ్‌పీఓలకు, రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం సోమవారం మండల గిరి వెలుగు కార్యాలయం భవనంలో ఏపీఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి రైతుకుటుంబానికి 5 నుండి 10 వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 250 నుండి 300 కుటుంబాలను ఐఎఫ్‌సి క్లస్టర్‌గా ఎంపిక చేసుకొని ఆదర్శంగా తయారుచేసి తరువాత, మండలం మొత్తం గా సమీకృత వ్యవసాయం సాగు చేయుట కు గాను,ప్రస్తుతం గ్రామాలలో, ఎఫ్‌పిఓ ద్వారా ఈ సమీకృత వ్యవసాయ విధానము చేయడం జరుగుతుందినీ ఆయన తెలిపారు. డిపిఎం ప్రవీణ్ మాట్లాడుతూ సంవత్సరం పొడవున 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ప్రతి కుటుంబం కూడా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఈ ప్రణాళికలు వలన మంచి ఆదాయమని ఆయన తెలిపారు. వివిధశాఖలకు, చెందిన అధికారులు మాట్లాడుతూ... ప్రతీ రైతు ప్రతి సంవత్సరం పంట మార్పిడి జరగాలని, ప్రతి రైతు చిరుధాన్యాల పంటల పండించుకోవడానికి ముందుకు రావాలని, పచ్చి రొట్టె ఎరువు సంబంధించినటువంటి విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందని అలాగనే వ్యవసాయ డిపార్ట్మెంట్ ద్వారా అమలవుతున్న పథకాలు ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ప్రవీణ్ ఎఫ్‌పిఓ, మోహన్ ఏపిఎం సత్యనారాయణ, యశోద పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు



### – ప్రిన్సిపాల్ కేశవరావు

శృంగవరపుకోట, మే 15 ప్రభాతవార్త : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఉన్న కోర్సులు బిఏ హెచ్ఇపి), బికాం (జనరల్), బిఎస్సీ(ఎంపీసీ, ఎంపీసీఎస్, బిజడ్సీ) గ్రూపుల్లో ప్రవేశాలకు విధ్యారులు ధరఖాస్తు చేసుకోవాలని ఇంకా వివరాలు కోసం కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు.

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత



విజయనగరం క్రైం, మే15 (ప్రభాత వార్త) : పట్టణం ఉడాకాలనీలో లెంక జయరాం అనే ఐదు సంవత్సరాల పిల్లవాడు సోమవారం తప్పి పోయినట్లు విజయనగరం 1వ పట్టణ పోలీసులకు సమాచారం రాగా వెంటనే 1వ పట్టణ సిఐ స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుడు ఆచూకి గురించి పట్టణంలోని ఉడాకాలని, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో విచారణ చేసి, తప్పిపోయిన లెంక జయరామ్ ఆచూకి కనిపెట్టారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు బాలుడి తల్లిదండ్రులను విజయనగరం 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పిలిపించి అప్పగించినట్లు 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు.

## ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం, మే 15 ప్రభాతవార్త : పేదప్రజల సంక్షేమమే వైఎస్సార్ ప్రభుత్వ ధ్యేయం, బొబ్బిలి ఎమ్మెల్యే సోమవారం రామభద్రపురం మండల పరిధిలో గల గొల్లలపేట గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు అధ్యక్షతన గడపగడపకి కార్యక్రమం జరిగింది. సంబంధిత ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని సందర్శించి నవరత్నాలు ఏవిధంగా పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని పేదవారికి ఇళ్లు, స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, సాగునీరు, రోడ్ల నిర్మాణం మౌళిక సదుపాయాలు తప్పనిసరిగా కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామం సరపంచ్ కడుపుకుటి రమ్య, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, ప్రముఖ కాంట్రాక్టర్ శంబంగి వేణుగోపాల్‌నాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షపునీటిని నిల్వ చేయడం అవసరం



మక్కువ, మే 15 ప్రభాతవార్త : భావితరాలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా నీటిని సక్రమంగా వినియోగించుకుని చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని మక్కువ మండల ఫారెస్టు అధికారి నారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లైఫ్ కార్యక్రమ సందర్భంగా ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వర్షపు నీరు సైతం భూమిలో ఇంకెలా అటవీశాఖ చర్యలు చేపట్టేందని అలాగే గ్రామంలో ప్రజలు కూడా ప్రభుత్వాలు చేపట్టే ఇంకుడు గుంతల కార్యక్రమం భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రజలు కూడా భాద్యత తీసుకోవాలన్నారు. మంచినీటిని వృదా కాకుండా సక్రమంగా వినియోగించాలని ఈ సందర్భంగా అందరిచేత ప్రమాణం చేయించారు.

## నైట్‌వాచ్‌మెన్ నియామకం వాయిదా



వీరఘట్టం, మే 15 ప్రభాతవార్త : వీరఘట్టం మండలం కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నైట్ వాచ్‌మెన్ పోస్టు నియామకం మరోసారి వాయిదా పడింది. పాఠశాలలో వంటలు చేస్తున్న ఒక మహిళ భర్తకు ఈ పోస్టును ఇచ్చేందుకు ప్రతిపాదన చేశారు. 9 మంది ఉన్న పేరెంట్స్ కమిటీలో అతనికి సంపూర్ణ మద్ధతు వారి నుంచి రాకపోవడంతో వాచ్‌మెన్ పోస్టు నియామకం మరోసారి నిలిచిపోయిందని ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

## నాలుగు కేజీల గంజాయి పట్టివేత



శృంగవరపుకోట, మే15 (ప్రభాత వార్త) : అక్రమంగా గంజాయిని తరలి స్తుండగా ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నా మని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. మండలంలోని బొడ్డవరలో పోలీసు చెక్ పోస్టు వద్ద సోమవారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు వద్ద నాలుగు కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. పట్టుబడిన ఇద్దరూ తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లాకు చెందిన హీరా విక్రమ్, బంగారు వేణులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడ్డారని వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

## గిరిజన విశ్వవిద్యాలయ స్థలాన్ని సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం, మే15 (ప్రభాత వార్త) : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం కోసం మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో సేకరించిన స్థలాన్ని అప్పగించడానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ట్రైబల్ యూనివర్సిటీ స్థలంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి, తన ఛాంబర్‌లో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ విశ్వవిద్యాలయం కోసం రెండు మండలాల్లోని చినమేడపల్లి, మర్రివలస గ్రామాల పరిధిలో మొత్తం 561.891 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ చెప్పారు. భూసేకరణకు సంబంధించి నష్టపరిహారం దాదాపు పూర్తి అయ్యిందని, చెట్లకు సంబంధించి మాత్రమే బిల్లులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సేకరించిన స్థలంలో రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాన్ని కల్పించేందుకు తక్షణమే పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాధమికంగా విద్యుత్ సరఫరా కోసం మంజూరైన రూ.48 లక్షలతో పనులను మొదలు పెట్టాలన్నారు. అడ్డుగా ఉన్న రెండు విద్యుత్ టవర్లను తొలగించాలని ఎపి ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. సుమారు రూ.16కోట్లతో ప్రతిపాదించిన ఆరులైన్ల రహదారి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. నీటిసరఫరా కోసం రూ.7 కోట్లతో ప్రతిపాదించిన పనులను ప్రారంభించాలని, రక్షిత నీటి పథకంతో పాటు, ఐదు బోర్లు వేసే పనులను కూడా వెంటనే ప్రారంభించాలని ఆర్‌డబ్ల్యూఎస్‌ను కలెక్టర్ ఆదేశించారు. ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టమణి మాట్లాడుతూ ఈ యూనివర్సిటీ రాష్ట్ర విద్యార్ధులకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య ఇక్కడి విద్యార్ధులకు అందుబాటులోకి వస్తుందన్నారు. తమకు స్థలం అప్పగించిన వెంటనే పనులను ప్రారంభించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఉమాశంకర్, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఇ నాగేశ్వర్రావు, ఆర్‌అండ్‌బి ఇఇ రమణ, ట్రాన్స్‌కో ఇఇ శ్రీచరణ్, కలెక్టరేట్ జి.సెక్షన్ సూపరింటిండెంట్ కూర్మనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్టు ఏర్పాటుకు ముందుకు రావాలి



### – డిప్యూటీ మేయర్ శ్రావణి

విజయనగరం కార్పొరేషన్, మే15 (ప్రభాత వార్త) : జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటుకు ముందుకు రావాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి సూచించారు. మహిళా మార్టు కమిటీ సభ్యులతో సోమవారం నగరంలోని మహిళా పార్కులో ఆమె సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. మార్టు ఏర్పాటుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కమిటీ సభ్యులంతా విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేయాలని సూచించారు.

## జోరుగా రహదారి నిర్మాణ పనులు



దత్తిరాజేరు, మే 15 ప్రభాతవార్త : దత్తిరాజేరు మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం నుంచి ఊర్లో రామమందిరం వరకు సుమారు 700 మీటర్ల తారురోడ్డు పనులను చేపట్టినట్లు జెసిఎస్ కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్ర అన్నారు. తారురోడ్డు మరమ్మతుల గురైనందున ఎమ్మెల్యే సహకారంతో తారు రోడ్డు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. తారురోడ్డు పనులకు 36 లక్షలు మంజూరైందని తెలిపారు.

## పాఠశాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



వీరఘట్టం, మే 15 ప్రభాతవార్త : వీరఘట్టం మండలం దుసుమంత పురం ప్రభుత్వ పాఠశాల వద్ద ఇటీవల మందుబాబులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి పాఠశాల పరిసరాలను చిందరవందర చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియడంతో ఉపాధ్యాయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. బడి భద్రతకు గ్రామస్తులందరి సహకారం అవసరమని హెచ్ఎం గంగారావు ఇటీవల గ్రామస్తులతో సమా వేశం నిర్వహించారు. సోమవారం పాఠశాల వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

### మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో

## యువగళానికి సంఘీభావ పాదయాత్ర



కొత్తవలస, మే15 (ప్రభాత వార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో 'యువగళం జనగళం' అనే నినాదంతో శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో పాదయాత్ర నిర్వహించారు. కొత్తవలస మండలం, చింతలపాలెం గ్రామం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం శాంతియుతంగా ప్రారంభమైన యువగళం-100 డేస్ సంఘీభావ పాదయాత్రను తాడివానిపాలెం, దేశపాత్రువానిపాలెం, మంగళపాలెం గ్రామాల మీదుగా కొత్తవలస గ్రామం మూడు రోడ్ల జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ మరియు అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు పది కిలోమీటర్ల మేర యువగళానికి సంఘీభావంగా పాదయాత్ర జరిగింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ మందుగుండు, బాణాసంచాలతో, డీజే సౌండ్ సిస్టంతో ఆశేష జనసంద్రంతో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతం యూనివర్సిటీ ఛైర్మన్ మతుకుమిల్లి భరత్ సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు. మార్గం మధ్యలో ప్రజలు కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, తమ బాధలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, దానిని అంతమొందించేందుకు నారా లోకేష్ చేపట్టిన యువగళం 34 నియోజకవర్గాల్లో 1269 కిలోమీటర్లు దూరం చేసిన, పాదయాత్రలో లోకేష్ బాబు ప్రజల మధ్య, రాష్ట్ర ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై భరోసా ఇస్తూ నేటితో పాదయాత్రకు 100 రోజులు పూర్తయ్యాయన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష జన స్పందన లభిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా బ్రహ్మరథం పడుతుండడం చూస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కలవరం పట్టుకుందన్నారు. నేటితో వంద రోజులు పూర్తి అవుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా సంఘీభావం పాదయాత్రలో భాగంగా తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహించామన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రన్నని ముఖ్యమంత్రిని చెద్దామా అని ప్రజలు చూస్తున్నారన్నారు. గీతం యూనివర్సిటీ ఛైర్మన్ మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ వైకాపా పాలనలో ఇసుక మాఫియా, భూకబ్జాలు, కొండలు, గుట్టలు, చెరువులు, మద్యపానం, డ్రగ్స్ వంటి వివిధ వాటిపై వైసీపీ ప్రభుత్వం, వైకాపా నాయకులు దృష్టిఅంతా అవినీతి చేయడము మీదనే ఉందన్నారు. రాష్ట్ర అబివృద్ధి పైన కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మధ్యతరగతి నిరుపేద సామాన్య ప్రజల మీద అక్రమ కేసులు, అట్రాసిటీ కేసులు పెడుతూ మానసికంగా, ఆర్థికంగా ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా నియంతపాలన సైకో పాలన చేయడం వలన ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల జీవితాలు మారుతాయని ఎదురుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గము పరిధిలో ఉన్న ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస, జామి మండలాల నుండి వచ్చిన వివిధ హోదాలలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గంలో ఉన్న వివిధ విభాగాల ఐటీడీపీ, తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్, తెలుగు మహిళ, తెలుగు రైతు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, టీడీపీ అభిమానులు, యువత తదితరులు యువగళం సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు.

## ధర్మపురిలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### – డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి



విజయనగరం కార్పొరేషన్, మే15 (ప్రభాత వార్త) : నగరంలోని 30వ డివిజన్ ధర్మపురి ప్రాంతంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ధర్మపురి ప్రాంతంలో పలు వీధుల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును వివరిస్తూనే లబ్ధిదారులకు ఇంతవరకు ఏ మేరకు ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరిందో వివరించే బుక్లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలు ఉంటే తెలియ చెప్పాలని ప్రజలను కోరారు. కొంతమంది మహిళలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకురాగా త్వరలోనే వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తవుతుందని, అదేవిధంగా ముషిడిపల్లి నుండి ప్రత్యేక పైపు లైనలు ఏర్పాటు చేసి తద్వారా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చొరవ చూపుతున్నామని తెలిపారు. కాలువలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతి రావు మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ధర్మపురి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామి ఎన్నికైన తర్వాత ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తూ ధర్మపురి ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, సహాయ కమిషనర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా నాడు-నేడు పనులు పూర్తి కావాలి

### ప్రయారిటీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం, మే15 (ప్రభాత వార్త) : మనబడి నాడునేడు 2వ దశ పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సివిల్ వర్క్స్ అన్నీ ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని, పాఠశాలలు ప్రారంభం అయ్యాక విద్యార్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని సూచించారు. తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మండల ప్రత్యేకాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాడు-నేడు పనులు, 10వ తరగతి ఫెయిల్ అయిన వారికి రెమేడియల్ తరగతుల నిర్వహణ, గడప గడపకు పనులు, జగనన్నకు చెపుదాం, ప్రయారిటీ భవనాల నిర్మాణాలు తదితర అంశాలపై మండల వారీగా సమీక్షించారు. నాడు-నేడు క్రింద చేపడుతున్న 10 కంపోనంట్స్ అన్ని పాఠశాలలలో పూర్తి కావాలన్నారు. అదనపు తరగతి గదులు, ప్రహరి గోడల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. మనీ, మెటీరియల్ ఉన్నాయని, పనులు వెంటనే జరిగేలా చూడాలన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పిన విద్యార్ధులకు కోచింగ్ కేంద్రాలకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఫెయిల్ అయిన వారి వివరాలను వాలంటీర్లకు ఇచ్చి వారి ద్వారా తల్లి దండ్రులకు కోచింగ్ గురించి వివరించి ఒప్పించాలన్నారు. 10వ తరగతి అన్నిటికి బేసిక్ అర్హత కావున కనీసం 10 పాస్ అయ్యేలా చూడాలన్నారు. ఎంఈఓ, ఎంపిడిఓ, ప్రత్యేకాధికారులు దీనిని పర్యవేక్షించాలని, మరో 15 రోజుల్లో కోచింగ్ పూర్తి అవుతున్నందున వెంటనే స్పందించాలని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న ప్రయారిటీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పూర్తైన వాటిని వెంటనే హ్యాండ్ ఓవర్ చేయాలనీ, ప్రారంభం కాలేదని చూడవద్దని, తక్షణమే ఆయా కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మార్చాలని సూచించారు. గడప గడపకు కార్యక్రమం క్రింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చెయ్యాలని, అదేవిధంగా వాటి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. జగనన్నకు చెపుదాంకు వచ్చిన దరఖాస్తులను ఏ రోజు కారోజే చూడాలని, దరఖాస్తుదారు సంతృప్తి చెందే సమాధానం ఇవ్వాలన్నారు. సంతృప్తి చెందని వారిని వ్యక్తిగతంగా కలసి సాధ్యా సాద్యాలను వివరించాలన్నారు. ప్రతి వినతిని సవివరంగా చూడాలని, పెండింగ్ ఉంటే సహించేది లేదని స్పష్టం చేసారు. గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కువగా రెవిన్యూకు చెందినవే పెండింగ్ ఉంటున్నాయని, ఆర్‌డిఓలు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విసిలో జేసీ మయూర్ అశోక్, డిఆర్ఓ గణపతిరావు, ఉప కలెక్టర్లు వెంకటేశ్వర రావు, పద్మలత, దొర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఉల్లాసంగా .... ఉత్సాహంగా...

## హోరెత్తిన సంఘీభావ పాదయాత్ర

### వేలాది మంది కార్యకర్తలు హాజరు



నెల్లిమర్ల, మే15 (ప్రభాత వార్త) : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలో పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో 7 కిలో మీటర సంఘీభావ పాదయాత్ర హోరెత్తింది. వేలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు నెల్లిమర్ల నుంచి కొత్తపేట, గొర్లెపేట, సీతారామునిపేట, రామతీర్థం దాటుకుని దేవుని నెలివాడ వరకు విజయవంతంగా సాగింది.పార్టీ జెండాలను చేతపట్టి జై తెలుగుదేశం, జై చంద్రబాబు,జై లోకేష్ అంటూ పెద్ద పెట్టున నినాదాలుచేస్తూ ఉత్సాహంగా కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర ఆద్యంతం చురుగ్గా సాగింది. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఉరకలేసింది. నెల్లిమర్ల నుంచి దేవుని నెలివాడ చేరేంతవరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముందు నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజుతో పాటు పార్టీ నాయకులు స్థానిక రామతీర్థం జంక్షన్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాదయాత్రలో డిజె సౌండ్స్, కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ర్యాలీ ముగిసిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడారు. రానున్న రోజుల తెలుగుదేశం పార్టీవేనని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సమయం ఆసన్నమయిందని అన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వ పాలనాతీరుపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో లోకేష్ పాదయాత్రతో దూసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, నెల్లిమర్ల మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, భోగాపురం, డెంకాడ మండల కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పల్లె భాస్కరరావు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పార్టీ నాయకులు పసుపులేటి గోపి, రెడ్డి వేణు,పోతల రాజప్పన్న, దన్నాన రామ్మూర్తి, మహంతి శంకరరావు, నల్లం శ్రీనివాసరావు, తాడ్డి సత్యనారాయణ, వెంపడాపు సూర్యనారాయణ, మహిళా నాయకులు కింతాడ కళావతి, చీకటి సుహాసిని, కోట్ల సునీత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా టిడిపి సంఘీభావ పాదయాత్రలు



గజపతినగరం, మే15 (ప్రభాత వార్త) : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.ఎ.నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా గజపతినగరంలో పోటా పోటీగా పాదయాత్రలు చేపట్టారు. కె.ఎ.నాయుడు వర్గీయులు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బొండపల్లి మండల కేంద్రం వరకు భారీగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, రాష్ట్ర నాయకులు పి.వి.వి.గోపాలరాజు మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన వర్గీయులు సింగపూర్ లాడ్జి దగ్గర గల తమ పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర జిన్నాం గ్రామం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చప్ప చంద్రశేఖర్, మిత్తి రెడ్డి వెంకటరమణ, లంక చిన్నమనాయుడు, లంక సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, జగ్నేని సత్తిబాబు, ఆర్. అరుణకుమారి పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ కారణాల వల్ల చనిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

గత శుక్రవారం వెదురువాడ గ్రామంలో జరిగిన రోడ్ యాక్సిడెంట్లో చనిపోయిన కారుకుండి శ్రీను కుటుంబ సభుయలను ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ, (తేజ) పరామర్శించడం అయినది. వెదురవాడ పంచాయితీ కారుకుండి శ్రీను (మృతుడు) కుటుంబానికి ప్రమాదానికి కారణమైన గౌతమ్ ట్రావెల్స్ యాజమాన్యం వారు ఇచ్చిన 6,50,000/-రూపాయల చెక్కును ఎమ్మెల్యే కన్నబాబురాజు యేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తూ పంచాయితీలో ఏదైనా ఉద్యోగ అవకాశం ఉంటే తక్షణమే మృతుడి భార్యకు ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు. అచ్యుతాపురం పంచాయితీ కిల్లాడి శ్రీను (మృతుడు) కుటుంబానికి ప్రమాదానికి కారణమైన గౌతం ట్రావెల్స్ యాజమాన్యం వారు ఇచ్చిన 6,50,000/-రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తూ మృతుడి భార్యకు రెండు సెంట్లు ఇళ్ల స్థలమును కేటాయించాలని అధికారులను మరియు గ్రామ సర్పంచ్ విమాలావెంకీనాయుడును సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం ప్రజల ప్రతినిధులు ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, మాజీ ఎంపీపీ చూకూరి శ్రీనివాసరావు. మండల పార్టీ ప్రెసిడెంట్ శంకర్రావు అచ్చుతాపురం సర్పంచ్ విమలా వెంకి నాయుడు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ఎంపీ కనుమూరి రామకృష్ణరాజు జన్మదిన వేడుకలు

### అనకాపల్లిలో టీడీపీ సానుభూతిపరులు, అభిమానులు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు నర్సాపురం పార్లమెంట్ సభ్యులు కనుమూరి రామకృష్ణరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లిలో ఆయన అభిమానులు, క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికారిక సమితి గరవ ఇంచార్జ్ మళ్ళ సురేంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మల్ల సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో ఎంపీ రఘురాం కృష్ణంరాజు జన్మదిన సందర్భంగా ఎండాకాలంలో ప్రజలందరూ ఉపయోగపడేలాగా మజ్జిగ చలివేంద్రం నిర్మిస్తున్నందుకు వారి అభిమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పొలారపు త్రినాధ్, సరిగమ రమేష్, యన్ రవి, ఫణి, జనసేన రాము, మాణిక్యమ్ ఉస్మాన్ హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గీతంలో కాటన్ 220వ జయంతి



రుషికొండ, మే 15, ప్రభాతవార్త

ప్రముఖ ఇంజనీరింగ్ నిపుణుడు గోదావరి ఆనకట్ట రూపశిల్పి సర్ అర్థర్ కాటన్ 220వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సర్ ఆర్థన్ కాటన్ భవనంలో జయంతి సభను నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్చ విజయశేఖర్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ముకుంద్ సీనియర్ ప్రొఫెసర్లు బాలాజీ నరేంద్ర, ఎమ్ రమేష్, తదితరులు పాల్గొని కాటన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల బాగు కోసం తపన పడి ఆంధ్ర రాష్ట్రాన్ని పచ్చగా ఉంచడానికి కాటన్ నిర్మించిన ఆనకట్టలు దోహదపడ్డాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే యువత కాటన్ వంటి నిస్వార్థ నిపుణులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో యువగళం సంఘీభావ పాదయాత్ర




విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో ఘనంగా యువగళం పాదయాత్రతో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం రాష్ట్రంలోని ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ అన్నారు. రాష్ట్రంలోనీ ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారు. అని అన్నారు. రాష్ట్రంలోని యువత ఎవ్వరూ జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మడానికి సిద్ధంగా లేరని అన్నారు. సోమవారం అనకాపల్లి పట్టణంలోనీ నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి సుంకర మెట్ట వరకు జరిగిన సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, మళ్ళ సురేంద్ర, కాయల మురళి, బిఎస్ఎంకె జోగి నాయుడు, కోణతాల శ్రీనివాసరావు, పోలారపూ త్రినాధ్, బొద్దపూ ప్రసాద్ ఉగ్గిన రమణ మూర్తి సబ్బవరావు గణేష్, రత్నకుమారి ఎంఎస్ఎన్ తదితరులు పాల్గొన్నారు.

## 50వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళినగర్-2 సచివాలయం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి మురళినగర్ సెక్టార్ 6, 7 కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్, కార్పొరేటర్లు కె అనిల్ కుమార్‌రాజు, డైరెక్టర్లు రాయుడు, శ్రీను, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, యువజన విభాగం ఇంచార్జి ఏం సునీల్, జిల్లా యువజన విభాగం ప్రెసిడెంట్ ఆళ్ళ శివగణేష్, ఎయిర్పోర్ట్ ఆడ్వైజర్ కమిటి మెంబర్ అంబటి శైలేష్, 50వ వార్డు నాయకులు పైడి కృష్ణారావు, మాస్టర్ పప్పల సునీత, సనపల నారాయణస్వామి ఏవిఎన్ రాజు, పాతపట్నం రామ్మోహన్ కాంచన రాజేశ్వరరావు, ఎం లక్ష్మి, దాలినాయుడు, సబ్బవరపు శ్రీను, జగదీష్, శివాజీ టియన్ రెడ్డి, నాయుడు సీనియర్ నాయకులు, షేక్ బాబ్జి, కెచిన్నా, రాఘవులు, అమర్, గురువోజీ, అదికారులు వాలంటీరీ సచివాలయం సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ జిల్లా గవర్నర్ ఎకెఎస్ భాస్కర్‌రామ్ అధికార పర్యటన



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ జిల్లా గవర్నర్ ఎకెఎస్ భాస్కరరామ్ అధికారిక పర్యటన సందర్భంగా ఒక సమావేశాన్ని నిర్వహించింది ఇక్కడ కార్యదర్శి వినిత్ జైన్ ప్రధాన దాతగా మారుతున్నట్లు ప్రకటించారు ఒక విద్యార్థి తన టర్మ్ ఫీజుతో మద్దతు నిచ్చాడు. క్లబ్ సభ్యులను ఉద్దేశించి ఎకెఎస్ భాస్కర్‌రామ్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడానికి అటువంటిడ్ బ్యాంక్ శాశ్వత ప్రాజెక్ట్ కావాలని పట్టుబట్టారు. అధ్యక్షుడు జి రాంబాబు అభినందించారు. జీఐటి క్యాంపస్‌లో రక్తదాన శిబిరంతో సహా చేస్తున్న సేవా కార్యక్రమాల కోసం రాంబాబు మరియు బృందం అక్కడ 30 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. త్వరలో కొత్త రోటార్ట్ క్లబ్ వైజాగ్ ఛాంపియన్స్ కూడా చార్టర్ చేయబోతున్నారు.




## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంలకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ




అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త

సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 34 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వార సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## గడప గడపకు ఆత్మీయ పలకరింపు

### 50వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళీనగర్ -2 సచివాలయం వాకర్స్ పార్క్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు అదేవిధంగా పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులు నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టరు రాయుడు శ్రీను, 50వ వార్డు నాయకులు, పైడి కృష్ణారావు, మాస్టర్ పప్పల సునీత, సనపల నారాయణస్వామి, ఏవిఎన్ రాజు పాతపట్నం, రామ్మోహన్, సబ్బవరపు శ్రీను, కాంచన రాజేశ్వరరావు, ఎం.లక్ష్మి సోనీ దాలినాయుడు, జగదీష్, శివాజీ, శ్రీనివాసరావు, శివరాం కృష్ణ, నాయుడు, పి.ప్రకాష్, యువజన విభాగం ఇంచార్జి ఏం సునీల్ సీనియర్ నాయకులు షేక్ బాబ్జి కె.చిన్నా రాఘవులు నేపాల్ శ్రీను, అధికారులు వాలంటీరీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద సంస్థలో ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు



జగదాంబ, మే 15, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థలో ఆశ్రయం పొందుతున్న అమ్మలకు, సమస్త సభ్యులు వివేకానంద ట్యూషన్ విద్యార్థులు మాతృమూర్తులకు పాదపూజలు చేసి వారు ఆశీర్వాదం తీసకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ తొలిగురువు మాతృమూర్తి అని తెల్లవారు లేచిన వెంటనే తల్లిదండ్రులకు నమస్కారం చేయాలని చాలా మంది మనల్ని పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను అనాధాశ్రమంలో చేర్చడం చాలా బాధకరమన్నారు. రేపు మన పిల్లలు కూడా మనల్ని అనాధాశ్రమంలో చేర్చరన్న గ్యారెంటీ ఏమిటని, కుటుంబానికిపెద్ద దిక్కు అవసరం ఎదుగుతున్న మనవడు మనవరాలు చక్కటి నీతికథలు చెబుతూ మంచిని భోధిస్తూ వారు పెంపకానికి ఎంతగానో తోడ్పడతారని, అటువంటి వారిని అనాధాశ్రమాల్లో చేర్చడం ఎంత వరకు సబబు అని ఆవేదనను వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉండే అమ్మలతో సమస్త సభ్యులు చిన్నారులు ఒక పూట ఆనందంగా గడిపి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డికె బాబు, ఎస్.రమాప్రియ ఎస్.శ్రీరామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మే 15, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం జగనన్నకు చెబుదాం కార్యక్రమాలో వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు మండల ప్రత్యేక అధికారులు ఫిర్యాదులు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోస్పందన కారయక్రమానికి వచ్చే సయయంలో పూర్తి వివరాలతో రావాలన్నారు. గృహ నిర్మాణం నాడు నేడు ఇంజనీరింగ్ పనులు అంగన్వాడీ సెంటర్లు హెల్త్ క్లినిక్ లు వ్యర్థాల నిర్వహణ మొదలైన వాటికి ప్రాధాన్యత నిచ్చి వెంటనే పనులు జరిగేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్వోపి వెంకటరమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.37/2023/జిఎ/యుఎల్‌సి/తేది.04.03.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీ వి.పరమేశ్వర రావు, తండ్రి:సత్యనారాయణ (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 164 పడమర పార్టు | 71/2డి2 | 221 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.38/2023/జిఎ/యుఎల్‌సి/తేది.04.03.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు శ్రీ పి.మహేష్ కుమార్, తండ్రి: అప్పలరాజు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 164 పడమర పార్టు | 71/2డి2 | 204 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్** గాజువాక బ్రాంచ్ డి.నెం.2-1-16, వి.వి.కృష్ణ ప్లాజా (క్రింద అంతస్తు), బిహెచ్‌పివి ఎదురుగా, రామనగర్, ఎన్‌హెచ్-5, మింది రోడ్డు, విశాఖపట్నం-530012, ఫోన్:0891-2700200

(Appendix IV) రూలు 8(1) ప్రకారం

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి ఇండియన్ బ్యాంక్‌కు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ ఈజీ కాపీ సొల్యూషన్స్, ప్రొప్రయిటర్ శ్రీ షేక్ మదీనా బాషా,** ద్వారకానగర్ 5వ లైన్, విశాఖపట్నం-530016, **2) శ్రీ షేక్ మదీనా బాషా (ఏకైక ప్రొప్రయిటర్),** తండ్రి: షేక్ అబ్దుల్ గఫర్, ద్వారకానగర్ 5వ లైన్, విశాఖపట్నం-530016, **3) శ్రీ షేక్ మదీనా బాషా,** తండ్రి: షేక్ అబ్దుల్ గఫర్, డోర్ నెం.16-135, ప్రియదర్శిని కాలనీ, సెక్టార్-5, ఆరిలోవ, విశాఖపట్నం-530040. **4) శ్రీ షేక్ అబ్దుల్ గఫర్,** తండ్రి: షేక్ అలీ, డోర్ నెం.16-135, ప్రియదర్శిని కాలనీ, సెక్టార్-5, ఆరిలోవ, విశాఖపట్నం-530040 వారు మా గాజువాక బ్రాంచ్ వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ.7,00,517/-** (అక్షరాల ఏడు లక్షల అయిదు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **తేది. 13-01-2023న ఋణగ్రహీతకు డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.10-05-2023న స్వాధీనతలోకి** తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.7,00,517/-** (అక్షరాల ఏడు లక్షల అయిదు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

స్థిరాస్తి వివరములు

**షెడ్యూల్:** సెక్యూర్డ్ ఆస్తుల నిర్దిష్ట వివరాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి.

**తనఖా ఆస్తులు: షాప్ ఆస్తి:** విశాఖపట్నం, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, అల్లిపురం వార్డు, బ్లాక్ నెం.23, టి.ఎస్.నెం.653, 683, ప్లాటు నెం.74సిలోని మొత్తం 500 5/9 చ॥గ॥లు లేదా 418.526 చ॥మీ॥లులో 7 చ॥గ॥లు లేదా 5.85 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు భారత్ టవర్స్, క్రింద అంతస్తులోని 305 చ॥అ॥లు (కామన్ ఏరియాల మరియు బాల్కనీలతో సహా) గల షాపు నెం.12. **హద్దులు: తూర్పు:** శ్రీమతి కె.వెంకటరత్నమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** శ్రీమతి సిహెచ్ సుశీల గారి ఇంటి డి.నెం.47-7-25తో గల ఆస్తి, **పడమర:** శ్రీమతి కె.బాబి సరోజ గారి ప్లాటు నెం.73సి, **ఉత్తరం:** 40 అ॥ల రోడ్డు **షాప్ నెం.12కు హద్దులు: తూర్పు:** షాపు నెం.13, **దక్షిణం:** శ్రీమతి సిహెచ్ సుశీల గారి ఇంటి డి.నెం.47-7-25తో గల ఆస్తి, **పడమర:** షాపు నెం.11 **ఉత్తరం:** షాపు నెం.17.

తేది : 10-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గాజువాక ఇండియన్ బ్యాంక్

**इंडियन बैंक ఇండియన్ బ్యాంక్** అనకాపల్లి శాఖ 2-2, గోగులరాజు కాంప్లెక్స్, చోడవరం బస్టాప్ ఎదురుగా, అనకాపల్లి - 531 001, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్:08924-222584.

(Appendix IV) రూలు 8(1) ప్రకారం

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9వ నిబంధనను అనుసరించి ఇండియన్ బ్యాంక్‌కు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ నవ్య ఫ్యాషన్స్ హబ్, ప్రొప్రయిటర్: శ్రీమతి కలిదిండి లక్ష్మి సరస్వతి,** భర్త : కలిదిండి సీతారామరాజు, డి.నెం.1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. **2. శ్రీమతి కలిదిండి లక్ష్మి సరస్వతి,** భర్త : కలిదిండి సీతారామరాజు, డి.నెం.1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. **3. శ్రీ కలిదిండి సీతారామరాజు,** తండ్రి : లేటు వెంకటపతిరాజు, డోర్ నెం.1, అరుణాచల ఎన్‌క్లేవ్, ఫేజ్-7, వుడా కాలనీ, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం - 530046. వారు మా **అనకాపల్లి బ్రాంచ్** వారికి నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ.17,82,320/-** (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా **తేది.15-12-2022న ఋణగ్రహీతకు డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-05-2023న స్వాధీనతలోకి** తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.17,82,320/-** (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారులకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించటమైనది.

స్థిరాస్తి వివరములు

**షెడ్యూలు-తనఖా ఆస్తులు:** అనకాపల్లి, ఏటిఅవతలఖండం, సర్వే నెం.18/3, శారదా నగర్, ప్లాట్ నెం.14, వార్డు నెం.30 లోని 300 చ॥గ॥లు / 252.10 చ॥మీ॥ల విస్తీర్ణం మొత్తంలో 65 చ॥గ॥లు / 54.02 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో 1500 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గల "రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్" మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్2 యావత్తు ఆస్తి. **ప్లాట్ నెం.14 యొక్క ఆస్తి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.21, **పడమర :** 30 అ॥ల లేఅవుట్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.15, **దక్షిణం :** బొగ్గారపు ఆనందరావు గారి ఆస్తి. **ఫ్లాట్ నెం.ఎఫ్2 హద్దులు: తూర్పు:** మెట్లు మరియు ఫ్లాట్ నెం.ఎఫ్1, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై.

తేది : 12-05-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి ఇండియన్ బ్యాంక్

## నిత్యం రేవిడి గ్రామంలో డొక్కా సీతమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



పద్మనాభం, మే 15, ప్రభాతవార్త

జిల్లా విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం, రేవిడి పంచాయితీ, రౌతులపాలెం గ్రామానికి చెందిన యువకులు డొక్కా సీతమ్మ సేవాదళ్ పేరుతో నిర్వహించబడిన చలివేంద్రం రేవిడి వెళ్లే దారిలో గత 30 రోజులుగా నిర్విరామంగా జరపబడుతుంది. దీనికి గంద్రేటి శ్రీను, సతివాడ రామారావు (భీమా), మజ్జి రమేష్, తోగురోతు లోకేష్, కంది సత్యనారాయణ రెల్లి అప్పలరాజు తదితరులు సహకారంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతుంది. కావున పద్మనాభం నుంచి తగరపువలస వెళ్లే వాహనాచోదకులు వృద్ధులు పిల్లలు ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లే వాళ్లు, వ్యాపారరీత్యా నిత్యం ప్రయాణం చేసే వాళ్ళు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని డొక్కా సీతమ్మ సేవాదళ్ సభ్యులు కోరుచున్నారు.

## నిండు ప్రాణాన్ని కాపాడిన ఎన్జీవో మొకర వినయ్



పద్మనాభం, మే 15, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామపంచా యితీలో ఉన్న రోగికి అత్యవసర పరిస్థితుల్లో రక్తము అవసరం ఆగుటచే ఎన్జీవో మొకర వినయ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి తన స్నేహితుడైన శంకర్ ద్వారా ఓ పాజిటివ్ రక్తాన్ని రోగికి ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో రక్తదాత లేకపోతే రోగి పరిస్థితి విషమంగా ఉన్నదని ప్రాణం కాపాడిన ఎన్జీవో మొకర వినయ్‌కు రక్తదానం చేసిన శంకర్కు రోగి కుటుంబ సభ్యులు ధన్యవాదాలతో పాటు అభినందనలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పద్మనాభ ఎంపీపీ కే.రాంబాబు ఎన్జీవో మొకర వినయ్‌కు ఫోన్లో సంప్రదించి అభినందనలు తెలుపుతూ మరిన్ని ఇటువంటి సేవా కార్యక్రమా లలో పాల్గొనాలని కోరారు.

## 175 గజాలు ఇండ్ల స్థలాలపై ఉత్తరాంధ్ర వీర సైనికులు ప్రభావం



భీమునిపట్నం, మే 15, ప్రభాతవార్త

వీర సైనికులు 2021 నవంబర్ 13, 14 తేదీలలో సైనిక సంక్షేమంకై విజయవాడ ధర్నా చౌక్‌లో ఎ.పి హక్కులు పోరాట సమితి అధ్వర్యంలో నిరసన తెలియ జేసిన తర్వాత చాలా మంది ప్రభుత్వ అధికారులకు మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య సలహాదారు నజ్జల రామకృష్ణా రెడ్డి సూచన మేఱకు ఉత్తరాంధ్రలో హౌస్-సైట్స్‌లు విషయంపై దప-దపాలుగా సమావేశాలు ఏర్పచటంతో పాటు ఉత్తరాంధ్ర తరపున రెండు దఫాలు బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ పెట్టి సుమారు 200 యూనిట్లు రక్తదానం చేయించి తర్వాత 2 దఫాలు ఛలో ఢిల్లీ ఎ.పి అఖిలపక్ష సైనిక నాయకులు, ఉత్తరాంధ్ర అఖిలపక్ష సైనిక నాయకులుమి వెళ్లినదీ. రాష్ట్ర మొత్తంగా ఒకే-ఒక్కడు ఉత్తరాంధ్ర నామినేటెడ్ వైస్ చైర్మన్ ఎస్.ఎన్. మూర్తి ఢిల్లీ 3 దఫాలు వెళ్లినదీ మీకు తెలిసీన విషయమే అనీ పై అన్ని కార్యక్రమాలు వలన ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మాజీ వీర సైనికులును, సెర్విస్ వీర సైనికులను హౌస్-సైట్స్ కై దరఖాస్తూ పెట్టుకొనమని జెడ్.ఎస్.డబ్ల్యు ఆఫీసర్స్‌కు ఆదేశాలు ఇవ్వటం ఆనందదాయకంగా ఉందనీ, ఈ అవకాశాన్నీ ఆయా సంఘాలు, ఆయా గ్రామాలు పరంగా వీర నారీమణులు, వీర సైనికులు నోమినల్ రోల్ లిఖిస్తూ మీమీ ఆఫీసులకు అందజేస్తూ సవ్యంగా రిసీప్ట్ తీసుకోవాలనీ, ఎ.పి మాజీ సైనికులు హక్కుల పోరాట సమితి ఆర్గనైజర్ సెక్రటరీ, ఉత్తరాంధ్ర నామినేటెడ్ ప్రెసిడెంట్ చిల్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం



యలమంచిలి, మే 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో బంగారం పాలెం గ్రామానికి చెందిన ట్రస్ట్ ఫర్ నీడ్ సంస్థ ప్రతివారం రోడ్డు పక్క ఉన్నవారికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. యలమంచిలి పట్టణంలో సాయిబాబా గుడి ఆవరణలో సోమవారం ట్రస్ట్ ప్రెసిడెంట్ కే శివ ఎన్‌సిసి, వైస్ ప్రెసిడెంట్ ఎం.శివ రాజశేఖర్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కృష్ణాపురంలో పేలుడు పదార్థాల గోడౌన్ సీజ్

పద్మనాభం, మే 15, ప్రభాతవార్త

14న కృష్ణాపురం గ్రామ పరిధిలోని వైష్ణవి ఎంటర్ ప్రైజస్ కంపెనీకి చెందిన రెండు మెగ్జిన్ రూములలో అనధికారికంగా పరిమితికి నుంచి పేలుడు పదార్థాలను నిల్వ ఉంచినందుకుగానూ సదరు కంపెనీ యజమాని అయిన అరవ నరసింహమూర్తి, సెక్యూరిటీ ఇన్‌చార్జ్ అయిన ఇసుకపల్లి రూపచంద్ర వర్మ అను ఆసాములపై కేసు నమోదు చేసి, సదరు రెండు మెగ్జిన్ రూములను సీల్ చేసి సీజ్ చేయడమైనది. అని స్థానిక సీఐ ఎన్ సన్యాసి నాయుడు తెలిపారు.

## 100 రోజుల పాదయాత్రకు పద్మనాభం మండల టిడిపి సంఘీభావం

పద్మనాభం, మే 15, ప్రభాతవార్త

వంద రోజులు పాదయాత్ర పూర్తయిన సందర్భంగా పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో పద్మనాభం మండలం నుండి తగరపలస వరకు భారీ జన సందోహంతో బైక్ ర్యాలీ చేపట్టడం జరిగినది. అనంతరం తగరపు వలస నుండి భీమిలి వరకు పాదయాత్రగా చేరుకుం టారన్నారు. పద్మనాభ మండలంలో ఉన్న గ్రామ పార్టీ టిడిపి అధ్యక్షులు పెద్ద సంఖ్యలో యువత కార్యకర్తలు, మాజీ జెడ్పిటిసి కేదాము మాజీ ఎంపీపీ కే లీలవతి మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు మాజీ సర్పంచ్ ఆర్ సన్యాసిరావు తెలుగుదేశం సీనియర్ నాయకులకు కె.వి సత్యనారాయణ రేవిడి మాజీ సర్పంచ్ పి అప్పలనాయుడు పద్మనాభ ఎంపీటీసీ కే లక్ష్మి ఎర్రి నాయుడు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కే సుమంత్ నాయుడు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో సైకిల్ దే సర్కార్

### మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, మే 15, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యువగళం పాద యాత్రకు మద్దతుగా ఇదేంఖర్మ మన రాష్ట్రాని కి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికలలో సైకిల్ దే సర్కార్ అంటూ ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటడంతో సామాన్య ప్రజల బ్రతుకు భారంగా మారిం దని పేర్కొన్నారు. గిరిజన రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేయడం లేదని అందుకు ప్రభుత్వం 2024 ఎన్నికలలో మూల్యం చెల్లించక తప్పదన్నారు. జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, ముక్కలి కళ్యాణి పాల్గొన్నారు.



అమ్మవారికి విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొమ్మోజు వెంకటరమణ ధర్మకర్త నవర గోవిందరామ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలపు నానాజీ దంపతులు, కె.జయరాణి, వి.రమణ, ఎ.సురేష్, హరీష్, రాజు, సంఘ సభ్యులు అమ్మవారికి చీరసారి అందజేశారు. (పాడేరు, ప్రభాతవార్త)




ఈస్ట్ కోస్ట్ రైల్వే వుమెన్స్ వెల్ఫేర్ అధ్వర్యంలో శుభం ఇండోర్ స్టేడియంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న పారిజాత సత్పతి, ప్రవీణ్ భాటి, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్, పిహెచ్ఎఫ్ సమక్షంలో సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి.మధు, డా.సుమన తదితరులు పాల్గొన్నారు.

## సిగనాపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం



గూడెంకొత్తవీధి, మే 15, ప్రభాతవార్త

మండలంలో సిగినాపల్లి గ్రామ పరిధిలో అంతు చిక్కని వ్యాధులతో పశువులు మృతి చెందడంతో నిన్నటి రోజున వార్తాపత్రికలో అంతు చిక్కని వ్యాధులతో పశువులు మృతి పట్టించుకునే వారే లేరెవరు? శీర్షిక ప్రచురించడంతో వార్తపత్రిక కథనానికి స్పందించిన పశు వైద్యశాఖ సిబ్బంది గ్రామానికి చేరుకుని 286 పశువులకు, 238 మేకలకు టీకాలు వేసి మందులు అందించారు. ఎండ తీవ్రత అధికం అవుతుండడంతో పశువులకు మేకలకు వ్యాధులు ఎక్కువగా ప్రభలే అవకాశాలు ఉంటాయని ముందు జాగ్రత్త చర్యలో భాగంగా రైతులందరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. పశువులకు సకాలంలో మంచినీరు అందించే జాగ్రత్తలు తీసుకోవాలని తగిన సూచనలను అందించారు. ఈ సందర్భంగా రైతులకు మినరల్ మిక్సర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశుశాఖ వైద్యులు రాజేశ్వరి, రజనీ, జేవీలు, బాలయ్య, హరికృష్ణ, అరుణ, అర్జున్ ఏహెచ్‌లు, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, అరకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షల వ్యాయంతో భూమి చదును పనులు

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు



గూడెంకొత్తవీధి, మే 15, ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ పరిధిలో రోలుగుంట, వర్తంపాడు, భీముని పాకలు గ్రామాలలో సుమారు 15 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో టేరేసింగ్, భూమి చదును, మట్టి కట్లు పనులను దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు గ్రామస్థులకు గ్రామంలో జాబ్ కార్డ్ వున్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, వార్డు సభ్యులు గోల్లోరి మోని, వీఆర్పి గోవిందు, టెక్నికల్ అసిస్టెంట్ పి.రామ్మూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డి-పట్టాల లబ్ధిదారుల గుర్తింపు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మే 15, ప్రభాతవార్త

డి-పట్టా భూముల పంపిణీకి డి.పట్టాల భుములు సేకరణ లబ్ధిదారుల గుర్తింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో సోమవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల రీసర్వే, డి.పట్టా భూముల గుర్తింపు, పివిటిజి ఓటర్ల నమోదు, స్పందన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. రెండు నెలల నుండి 2502 గ్రామాలకు గాను 169 గ్రామాల్లో మాత్రమే డి-పట్టా భూములను గుర్తించారని చెప్పారు. విఆర్‌ఓలు పనితీరు మార్చుకోవాలని డి-పట్టా భూములు గుర్తింపులో జాప్యం వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డి-పట్టా భూములకు పట్టాలు ఇప్పించాలని లబ్ధిదారులు వీ చుట్టూ తిరగాలా? అంటూ రెవెన్యూ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భూములు రీసర్వే చేసేటప్పుడు సంబంధిత షెడ్యూలును అటవీ శాఖ అధికారులకు పంపించి రీసర్వేపై సమాచారం అందిస్తే రీ సర్వేలో అటవీ శాఖ అధికారులు పాల్గొంటారని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 293 గ్రామాల్లో వెక్రరైజేషన్ ప్రక్రియ జరుగుతోందని, 250 గ్రామాల్లో పూర్తయ్యిందని చెప్పారు. 240 గ్రామాల్లో సర్వే డేటా అప్‌లోడ్ చేయాలని అన్నారు. డేటా నమోదు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఫారం 7, 10 సేకరణ త్వరితగతిన చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ మ్యూటేషన్లపై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. మ్యూటేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తే రైతులకు రైతు భరోసా పొందడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. విఆర్‌ఓలు సక్రమంగా పనిచేయకపోతే జీతాలు నిలుపుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డిఆర్ఓ, పి.అంబేద్కర్, 22 మండలాల తహశీల్దారులు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బోర్డుకి చెల్లించాలి

### ఏ.ఐ.టి.యు.సి అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి వినతి



పాడేరు, మే 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటీయూసీ అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి ఆధ్వర్యంలో పాడేరులో గల జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్వి రమణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2005సం.లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు దేశవ్యాప్తంగా అమలవుతున్న బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ యాక్ట 1996 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ సంక్షేమ బోర్డు నందు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులను నమోదు చేయించుకుని గుర్తింపు కార్డులు ద్వారా సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉండేవారమని అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి పని చేయు ప్రదేశాలలో ప్రమాదాలు వలన మరణించిన లేక సహజ మరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేదా పాక్షికంగా అంగవైకల్యం కలిగిన కార్మికులవారి కుటుంబాలకు ఇచ్చే పారితోషికాలతో పాటు భార్య లేదా కుమార్తెలకు సంబంధించిన రెండు కాన్పులకు ఇచ్చే పారితోషికాలు, కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్షిప్ చివరకు వేసవికాలంలో పని చేసే ప్రదేశాలు, సెంటర్లలో చలివేంద్రాలు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు పంపిణీ వంటివి నిలిపివేసి ఉన్నారు. గతంలో కరోనా మహమ్మరి కారణం గాను ఇసుక కొరత కారణంగానూ ఉపాధి లేక అప్పులు చేయలేక అనేక మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు గురయ్యారు. రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధి కల్పతరువైన భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉన్నప్పటికీ గత 3సం. నుండి ఇప్పటి వరకు సుమారు 32 వేల పైచిలుకు క్లెయిములు పెండింగ్లో ఉండుట వలన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక పెండింగులో ఉన్న క్లెయిములకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మా సంక్షేమం కోసం మా వద్ద నుండి సభ్యత్వ రూపంలోనూ, యజమాని నుండి సెస్ రూపంలోనూ వసూలు చేయబడిన కోట్ల రూపాయలను నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడుకో రాదని ఉన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఆదేశాలు ఉన్నప్పటికీ భవన నిర్మాణ రంగ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేక కుటుంబాలు వీధుల పాలయ్యాయని అన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలో జరుగుతున్న విధంగా కేంద్ర ప్రభుత్వమిచ్చే లక్ష ఎనభై వేల రూపాయలకు భవన నిర్మాణ బోర్డ్ నుండి 2 లక్షల 20 వేల రూపాలతో కలిపి మొత్తంగా 4 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి భవన నిర్మాణ కార్మికుడి అందజేస్తున్నది. దానిలో కూడా బోర్డ్ నుండి రూ.2 లక్ష 20 వేలల్లో కూడా 50% సబ్సిడీ ఇస్తుందని ఆ ప్రభుత్వం అదే విధంగా రాష్ట్రంలో కూడా అమలు చేయాలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కో కన్వీనర్ అమర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతోను మరి ఇతర ప్రభుత్వ పథకాలకు దారి మళ్లించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమ చేయాలని అన్నారు. ఏఐటీయూసీ నాయకులు నూకి నాయుడు, మున్నా తదితరులు పాల్గొన్నారు.



పాడేరు అమ్మవారి జాతరలో జెయింట్ వీల్ సందడి (పాడేరు, ప్రభాతవార్త)

## మహిళా రెజలర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలి

అరకులోయ, మే 15, ప్రభాతవార్త

మహిళా రేజలర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని అఖిల ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో అఖిల ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయ పోరాటం చేస్తున్న మహిళా రైజ్లర్లకు ఐక్య ప్రజా సంఘాలు మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. దేశానికి అవార్డులు తెచ్చిపెట్టి, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎం.పిపై, బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. రెజ్లర్లకు అవార్డులు వచ్చినప్పుడు వాళ్లతో పొటోలకు దిగుతున్న నాయకులు, నేడు రెజ్లర్లకు కష్టం వచ్చినప్పుడు స్పందించకపోవడం సరికాదన్నారు. 7 గురు అమ్మాయిలపై లైంగిక వేధింపులు జరిగి 3 నెలలు అయినా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, సుప్రీంకోర్టు జోక్యంతో పిఓసిఎస్ఓ, పిఓఎస్‌హెచ్ రెండిటిని తప్పనిసరిగా చేసేవరకు ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. మల్ల యోధుల కేసుపై సమగ్ర దర్యాప్తు చేసి పరిష్కారానికి కమిటీలు వేసారని, అయితే ఎంపిను మాత్రం అరెస్టు చేయలేదన్నారు. మహిళా రెజ్లర్లకు మద్దతుగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలు అనేక రూపాల్లో మద్దతు పోరాటాలు చేస్తున్నట్లు ఐద్వా మహిళా సంఘం తెలిపింది. దేశ వ్యాప్తంగా వాడ వాడల సంతకల సేకరణ చేసి, జిల్లా కలెక్టర్లకు అందించారన్నారు. అన్ని రంగాల్లో మహిళ పై లైంగిక వెదింపులు జరుగుతున్నా ప్రభుత్వాలు నిమ్మకనీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న రెజ్లర్లకు భద్రత కల్పించాలని, నిర్దిష్ట సమయంలో విచారణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, న్యాయం జరిగే వరకూ భవిష్యత్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర నాయకులు వివి జయ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం శశికళ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఎస్ఎస్ఓ బ్యాంక్ బోర్డు అప్ డైరెక్టరు జీ.భగ్యవతి, గిరిజన సంఘం నాయకులు రామన్న, అదివాసీ పరిరక్షణ సమితి చట్టు మెహన్, నేచర్ సంస్థ ప్రతినిధి సంతోష్, విజయ్, ఎస్ఎఫ్ఐ బాలికల కన్వీనర్ దనలక్ష్మీ, ఏఎస్ఎస్ఓ బ్యాంక్ మేనేజర్ సునీత, గిరిజన మహిళా సంఘం నాయకులు సన్యాసమ్మ, గిరిజన సంఘం నాయకులు నానిబాబు, గాసి, రామారావు పాల్గొన్నారు.

## వడగాల్పులతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు



ఎస్.రాయవరం, మే 15, ప్రభాతవార్త

వేసవి కాలం వేళ తీవ్రమైన వడగాల్పులతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. సోమవారం మండలంలో సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావ డంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డులో ఉదయం తొమ్మిది గంటల సమయానికే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో జన సంచారం లేక దుకాణాలు వెలవెలబోయాయి. సాయంత్రం 6గం.ల వరకు భానుడి ప్రతాపం చూపడంతో రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి. మరో రెండురోజులు ఎండ తీవ్రత ఇలానే ఉంటుందని అంచనా కాబట్టి ప్రజలు వీలైనంతవరకు బయటికి రాకుండా ఉండాలని, చిన్నపిల్లలు, బాలింతలు, వృద్ధులు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా మంచినీరు, కొబ్బరినీరు, బార్లి లాంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని స్థానిక డాక్టర్ అనిల్ వర్మ తెలిపారు.

## ఎంపీ దంపతులు చేతులు మీదుగా వెంకటేశ్వర స్వామికి వెండి వస్తువులు బహుకరణ

మునగపాక, మే 15, ప్రభాతవార్త

మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి దాత పిల్లి సూర్యనారాయణ సమకూర్చిన వెండి వస్తువులను ఎంపీ దంపతులు స్వామి వారికీ అలంకరించారు. గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పెతకంశెట్టి రామ జోగినాయుడు, మళ్ల జోగినాయుడు, దుంగా గణేష్, పిల్లి శ్రీను, దుంగా నాగేశ్వరావు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు తరలి వచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

### ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యువగళం పాదయాత్రకు నూతన ఉత్సాహం



మునగపాక , మే15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ, జగన్ పాలనపై వస్తున్న ఆరోపణలతో వైసిపి ప్రభుత్వం నేతల్లో గుబులు పట్టుకుందని అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు అన్నారు. నారా లోకేష్ యువకులం పాదయాత్రకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం అచ్చుతాపురం నుండి మునగపాక వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ఆరాచక పాలనపై విసిగిపోయారని ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్రతో టిడిపి అధికారులకు రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షుడు దిన్ బాబు, రామన్నపాలెం గ్రామ సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాస రావు, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి మంజు, ఆడారి జానకి, జెకె బ్రదర్స్, పుర్రె శ్రీను, బొడ్డేడ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు మంజూరు చేయండని స్పందనలో వినతి



నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామంలో కొంత మంది దళితులకు 1982లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేశారని, కానీ నేటి వరకు ఆ ఇళ్లకు పట్టాలు లేవని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్కు స్పందనలో ఆ గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. నిరుపేదలైన వారికి స్పందించి, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. నిరుపేదలైన వారి కుటుంబాలను ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

## విశాఖ, నక్కపల్లిలో లంక శ్రీను జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, మే 15, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర చిరంజీవి యువత నాయకులు లంక శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను అభిమానులు, చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు, నక్కపల్లి, విశాఖ ప్రాంతాల్లో సోమవారం నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపారు. నక్కపల్లిలో కర్రీ నానాజీ, మేడేటి శంకర్, దేవరపు బాలాజీ, లంక సత్తిబాబు, తూము కామేశ్వరరావుతో పాటు పలువురు అభిమానులు నిర్వహించారు. విశాఖపట్నంలో చిరంజీవి అభిమానులు, లంక స్నేహితులు పుట్టినరోజు వేడుకలు నిర్మించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అప్రమత్తమైన పోలీసులు

### పక్కదారుల్లో ప్రయాణిస్తే కేసులే.... పోలీసులకు సహకరించండి....

నక్కపల్లి, మే 15, ప్రభాతవార్త

తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విషయమై పూర్తిస్థాయిలో నివారించాలనే ఏకైక లక్ష్యంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు సీఐ నారాయణరావు ఆధ్వర్యంలో నక్కపల్లి ఎస్సై నిబంధనలను అతిక్రమించి వాహనాలను నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాలు దృశ్య ఎట్టి పరిస్థితుల్లో వాహనదారుల్లో పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలని, ఒక ప్రాణాన్ని రక్షిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్ళం అవుతామనే నినాదంతో నివారణ కోసం హెచ్చరికలు జారీ చేస్తూ, జాతీయ రహదారిపై వాహనదారులు తీసుకోవాల్సిన చర్యలపై పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా నక్కపల్లి జాతీయ రహదారిని అనుకొని ఉన్న ప్రధాన గ్రామాలు వెళ్లే మార్గాల్లో రహదారి దాటే సమయాల్లో ఏవిధంగా వ్యవహరించాలి అనేదానిపైన చర్యలు తీసుకున్నారు. ఆ రహదారి మార్గాల వద్ద స్పీడ్ బ్రేకర్లు రేడియం స్టిక్కర్స్ సిగ్నల్ లైటింగ్స్ ఏర్పాటు చేశారు. రాంగ్ రూటులో ప్రయాణించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ మేరకు సోమవారం ఎస్సై శిరీష అన్ని రహదారుల పక్కమార్గాల్లో ఈ నిబంధనలతో కూడుకున్న మార్కింగ్లను ఏర్పాటు చేశారు. ఎస్సై శిరీష మాట్లాడుతూ నక్కపల్లి జాతీయ రహదారి పైన పక్క రహదారుల ప్రయాణించే వారిపై కేసు నమోదు చేస్తామని, దీనికోసం ప్రత్యేక సిబ్బంది నిత్యము జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉంటారని ఇదే కాకుండా సీసీ కెమెరాలు ద్వారా నమోదు చేస్తామని తెలిపారు. మెట్రో కాంప్లెక్స్ ప్రాంతాల్లో పక్క మార్గాల్లో వెళ్లే వారి కోసం నివారించేందుకు ప్రత్యేక మొబైల్ ఏర్పాటు చేశామని, అక్కడ నిబంధనలు దాటితే కేసులు తప్పు అని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు కోసం అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రజలు సహకరించాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతి ఒక్కరు లైసెన్స్‌తో వాహనాలు నడపాలని హెల్మెట్ ధరించాలని కోరారు.

# కర్ణాటక బిజెపిలో సమూల ప్రక్షాళన!

**బెంగళూరు, మే 15:** కర్ణాటకలో మరోసారి అధికారంలోకి రావాలని ఆశించిన బిజెపికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా రంగంలోని దిగినా, ముమ్మరంగా ప్రచారం చేసినా శాసన సభ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ఓటమి నేపథనయంలో బిజెపి రాష్ట్ర నాయకత్వంలో సమూల మార్పులు జరగబోతున్నట్లు తెలుస్తోంది. ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ బిజెపి కర్ణాటక శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని నళిన్ కుమార్‌కటీల్ సిద్ధమయినట్లు తెలిసింది. ఆయన స్థానంలో కేంద్ర మంత్రి శోభ కరాంద్లజేను బిజెపి రాష్ట్ర అధినేతగా నియమించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు శాసన సభలో ప్రతిపక్ష నేత పదవికి నలుగురు పోటీలో ఉన్నాయి. 66 స్థానాల్లో గెలిచిన బిజెపి పార్టీలో కుల సమీకరణాలు కూడా చేసుకొని ప్రతిపక్ష నేతను అధిష్టానం ఖరారు చేయనుంది. మరోవైపు రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రశాఖలో అన్ని స్థాయుల్లోనూ మారునవలు చేయాలని బిజెపి ఆలోచిస్తోందని తెలుస్తోంది. కర్ణాటక బిజెపిలో మోర్చా స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు మార్పులు తప్పవని ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు తెలిపారు. కుల సమీకరణాలను సమతుల్యం చేసేందుకు బిజెపి కూడా ప్రతిపక్ష నాయకుడిగా సరైన అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది. 66 స్థానాలతో బిజెపి ప్రాథమిక ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో ప్రతిపక్ష నేత పదవికి నలుగురు ప్రధాన పోటీదారుల పరిశీలనకు దారితీసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కటీల్ మాత్రమే కాదు, మోర్చా స్థాయి నుంచి అగ్రస్థాయి వరకు మొత్తం బిజెపిని మార్చేస్తారు. ఎన్నికల్లో ఎక్కడ తప్పు జరిగిందో, బిజెపిపై ఓటర్లకు ఎందుకు నమ్మకం సన్నగిల్లిందో కేంద్ర నాయకత్వం విశ్లేషించిన తర్వా త మారునవలు జరుగుతాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 28సీట్లలో 25 సీట్లను బిజెపి గెలుచుకునేలా చేయగల బలమైన ఆర్గనైజర్, లీడర్ పార్టీకి కావాలి అని బిజెపి సీనియర్ నేత ఒకరు చెప్పారు.

## ఒంటరితనం భరించలేనంటూ జైన్ లేఖ
# వివాదంగా తీహార్ జైలు సిబ్బంది నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 15:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత సత్యేందర్ జైన్ జైలు జీవితం తరచూ వివాదం అవుతూనే ఉంది. తాజాగా ఆయన ఉంటున్న జైలు గదిలోకి ఇద్దరు ఖైదీలను తరలించడంపై తిహాడ్ జైలు సూపరింటెండెంట్‌కు నోటీసులు అందాయి. జైన్ రాసిన లేఖే ఈ వివాదానికి కారణమైంది. నగదు అక్రమ చలామణి కేసులో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ చాలాకాలంగా తిహాడ్ జైల్లో అత్యంత భద్రత కలిగిన గదిలో ఉంటున్నారు. ఈ క్రమంలో



ఆయన మే 11న జైలు అధికారులకు లేఖ రాశారు. ఒంటరితనం వల్ల నేను చాలా ఆందోళనకు గురవుతున్నాను. ఒంటరిగా ఉండకుండా తరచూ ఎక్కువ మందితో కలవాలని వైద్యులు సూచించారు. నేనుంటున్న గదిలో కనీసం ఇద్దరు వ్యక్తుల్ని నాకు తోడుగా ఉంచాలని కోరుతున్నా అని జైన్ అభ్యర్థించారు. ఆ లేఖలో ఆయన ఇద్దరు వ్యక్తుల పేర్లను ప్రస్తావించారు. దాంతో సూపరింటెండెంట్, ఆ ఇద్దరు ఖైదీలను ఆయన గదికి తరలించారు. జైలు పాలనాధికారులతో చర్చించకుండా ఆ అధికారి తీసుకున్న నిర్ణయం వివాదానికి దారితీసింది. దీనిపై ఆయనకు వెంటనే నోటీసులు అందడమే కాకుండా చర్యలు ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ఇద్దరు ఖైదీలను మునుపటి స్థానాలకు మార్చారు. గతంలో కూడా జైన్ జైలు జీవితానికి సంబంధించిన కొన్ని దృశ్యాలు వెలుగులోకి రాగా, అవి చర్చనీయాంశంగా మారాయి. తిహాడ్ జైల్లో ఆయనకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారంటూ బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేశారు. అయితే వాటిని ఆప్ తోసిపుచ్చింది. కోర్టు అనుమతి ప్రకారం వైద్య చికిత్సలో భాగంగా ఈ సదుపాయాలు, ఆక్యుప్రెజర్ అందిస్తున్నట్లు వెల్లడించింది.

## ట్రాఫిక్‌లో చిక్కుకున్న అమితాబ్ బచ్చన్
# సామాన్యుడి బైక్‌పై షూటింగ్‌కు!

**ముంబయి, మే 15:** దారిలో సెలబ్రిటీలు కనిపిస్తేనే అభిమానుల ఆనందానికి హద్దులుండవు. అలాంటిది అనుకోకుండా ఓ పెద్ద సెలబ్రిటీ మన బైక్‌పై ప్రయాణిస్తే ఆ సంతోషం ఎలా



ఉంటుందో ఊహించుకోండి. అది కూడా అమితాబ్ బచ్చన్ లాంటి అగ్ర హీరో అయితే ఆ అనుభూతి చెప్పడానికి మాటలు చాలవు. ముంబయిలో బిగ్ బి చేసిన ఈ పనికి ప్రస్తుతం ఓ వ్యక్తి తెగ సంబరపడిపోతున్నాడు. నిరాడంబరంగా ఉండే సినీ తారల్లో అమితాబ్ ముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే ఎన్నో సందర్భాల్లో ఆయన చాలా సింపుల్‌గా ఉంటూ అందరి దృష్టినీ ఆకర్షిస్తారు. తాజాగా మరోసారి ఓ సామాన్యుడి బైక్‌పై షూటింగ్ స్థలానికి వెళుతూ ముంబయి వీధుల్లో కనిపించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. తనకు లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తికి థాంక్స్ చెబుతూ బిగ్‌బి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'నువ్వు ఎవరో నాకు తెలీదు. కానీ సమయానికి నన్ను షూటింగ్ జరిగే ప్రదేశానికి తీసుకెళ్లావు. ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా సాయం చేశావు' అంటూ అతడికి ధన్యవాదాలు చెప్పారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తున్నారు. అతడెవరో చాలా లక్కీ అని ఓ యూజర్ కామెంట్ చేయగా, మీరు నిజంగానే మెగాస్టార్ అని మరొకరు అన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ఇటీవలే 'గుడ్‌బాయ్' చిత్రంతో అమితాబ్ అలరించారు. ప్రస్తుతం ఆయన ప్రభాస్ హీరోగా తెరకెక్కుతోన్న ప్రాజెక్ట్ కె లో నటిస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తోంది.

# బిడ్డ మృతదేహాంతో బస్సులో ప్రయాణం

**కోల్‌కతా, మే 15:** కన్నబిడ్డను కోల్పోయిన బాధ ఓవైపు, చిన్నారి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు అంబులెన్స్‌కు డబ్బులివ్వలేని దీనస్థితి మరోవైపు. నిస్సహాయ స్థితిలో ఆ తండ్రికి మరో మార్గం కనిపించక, పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని 5 నెలల తన కుమారుడి మృతదేహాన్ని తీసుకుని బస్సులో పయనమయ్యాడు. ఆ మృతదేహం ఎవరికీ కనిపించకుండా బ్యాగులో దాచుకుని 200 కిలోమీటర్లు ప్రయాణించాడు. ఈ అమానవీయ ఘటన పశ్చిమ బెంగాల్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఉత్తర్ దినాజపూర్ జిల్లాలోని కలియాగంజ్ ప్రాంతానికి చెందిన ఆసిమ్ దేవశర్మ ఓ వలస కూలి. అతడికి ఐదు నెలల వయసున్న కవలపిల్లలు ఉన్నారు. ఇటీవల వీరిద్దరూ అనారోగ్యానికి గురవడంతో కలియాగంజ్ జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఆ చిన్నారులను సిలిగురిలోని ఉత్తర బెంగాల్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కవలల్లో ఒకరి ఆరోగ్యం కాస్త మెరుగుపడింది. దీంతో దేవశర్మ భార్య ఆ బిడ్డను తీసుకుని ఇంటికెళ్లింది. అయితే మరో కుమారుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బిడ్డ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు



అంబులెన్స్ ఏర్పాటు చేయాలని దేవశర్మ ఆసుపత్రి సిబ్బందిని కోరారు. అయితే ఇందుకు రూ.8వేలు చెల్లించాలని అంబులెన్స్ డ్రైవర్లు డిమాండ్ చేశారు. అయితే అప్పటికే చికిత్స నిమిత్తం రూ.16వేలు ఖర్చవ్వగా, అంబులెన్స్‌కు ఇచ్చేందుకు అతడి దగ్గర డబ్బు లేదు. దీంతో చేసేదేం లేక చిన్నారి మృతదేహాన్ని బ్యాగులో దాచి 200కి.మీలు బస్సులో ప్రయాణించాడు. కలియాగంజ్ చేరు కున్నాక, అక్కడి నుంచి అంబులెన్స్ మాట్లాడుకుని ఇంటికి తీసుకెళ్లాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# యూకే పర్యటనకు జెలెన్‌స్కీ!

**మాస్కో, మే 15:** ఎలాంటి ముందస్తు ప్రకటనలు, హడావుడి లేకుండా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హఠాత్తుగా యుకే పర్యటనకు వెళ్లారు. ఆయన ఈ పర్యటనలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ కానున్నారు. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ ఓ ట్వీట్‌లో తెలిపారు. కీలకమైన చర్చల కోసం మిత్రుడు రిషిసునాక్‌తో సమావేశం కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మరింత సూనిక సాయం కోరే అవకాశాలున్నాయి. మరోవైపు యుకే కూడా ఉక్రెయిన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులను సరఫరా చేసేందుకు సానుకూలంగా ఉంది. గత



గురువారం ఈ మేరకు లండన్ నుంచి ప్రకటన వెలువడింది. రష్యా దురాక్రమణ నుంచి కాపాడుకోవడానికి ఉక్రెయిన్‌కు వీటిని అందించనున్నట్లు వెల్లడించింది. దీనిపై జెలెన్‌స్కీ ట్విట్టర్‌లో స్పందిస్తూ, మా పదాతి, వాయుసేన సామర్థ్యాలను పెంచుకొనే విషయానికి వస్తే యుకే పాత్ర చాలా కీలకం. ఈ సహకారం నేడు కూడా కొనసాగనుంది అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సునాన్-జెలెన్‌స్కీ మధ్య చర్చలు సుదీర్ఘంగా సాగే అవకాశం లేదని బ్రిటన్ అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఐరోపాలోని ప్యారిస్, రోమ్, బెర్లిన్‌ను సందర్శించిన జెలెన్‌స్కీ బ్రిటన్‌కు చేరుకొన్నారు. మరోవైపు ఈ పర్యటనపై సునాక్ కూడా స్పందించారు. 'మేము ఉక్రెయిన్‌ను వదిలేయం. యుద్ధంలో ఇది చాలా కీలకమైన సమయం. పుతిన్ యుద్ధ క్షేత్రం ఇప్పుడు ఉక్రెయిన్ భూభాగం లోపల ఉంది. దీని ప్రభావం ప్రపంచమంతా విస్తరించి ఉంది. ఉక్రెయిన్ విజయం సాధించి పుతిన్ దౌర్జన్యానికి ప్రతిఫలం దక్కుఉండా చేయడమే మా లక్ష్యం అని వెల్లడించారు.

## ప్రపంచదేశాల్లో 68.83 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
# 68.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మరింతగాపెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.83 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.74 లక్షలమందిచనిపోయారు. మరో 39,964 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా ఉంటే మరో 20.12 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమంది చనిపోయారు. మరో 6318 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 12.22 కోట్లకుపైగా ఉంటే మరో 25.37 లక్షలమంది మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,761 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా భాదితు లుంటే వారిలో 2,58,750 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా 4,78,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు విడుదలచేసిన హెల్త్‌బులిటెన్ల కారణంగా తెలుస్తోంది.

## పెళ్లిళ్లు, సంతానోత్పత్తిని ప్రోత్సహించేందుకు
# చైనాలో సరికొత్త ప్రాజెక్టు

**చైనా, మే 15:** చైనా వీలైనంత వేగంగా జనాభా పెంచేందుకు చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా దేశంలోని 20 నగరాల్లో కొత్తతం పెళ్లిళ్ల,



సంతానోత్పత్తి సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలను మొదలుపెట్టనుంది. దేశంలో సంతానోత్పత్తి రేటును పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు. చైనా ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ సంస్థ వీటిని సిద్ధం చేసింది. ముఖ్యంగా మహిళలు పెళ్లిళ్లు చేసుకొని పిల్లలను కనేట్లు ప్రోత్సహించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని కూడా ఒక కథనం వెల్లడించింది. ఈ సరికొత్త ప్రాజెక్టు కింద సరైన సమయంలో యువతీయువకులకు పెళ్లిళ్లు అయ్యేట్లు చూడడం, పిల్లల బాధ్యతలను భార్యభర్తలు పంచుకొనేలా చేయడం, పెళ్లికూతుళ్లకు చెల్లించే అధిక కట్నాలు అడ్డుకోవడం, ఇతర ఆచారాలను పరిరక్షించడం వంటివి చేపట్టనున్నారు.

యువతరానికి పెళ్లి, పిల్లలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు డెమోగ్రాఫర్ హెయాపు గ్లోబల్ టైమ్స్‌కు వెల్లడించారు. మరోవైపు చైనాలోని పలు రాష్ట్రాల్లో జననాల రేటును పెంచేందుకు ఆయా ప్రభుత్వాలు పన్నురాయితీలు, గృహాలపై సబ్సిడీలు, మూడో బిడ్డను కంటే రాయితీ విద్య వంటి సౌకర్యాలను కల్పించారు. 1980-2015 వరకు చైనాలో వన్‌చైల్డ్ పాలసీని బలవంతంగా అమలు చేశారు. ఫలితంగా జననాల రేటు పడిపోతూ వచ్చింది. ఇటీవల కాలంలో ఇది ప్రమాదకర స్థాయికి చేరుకొంది. గత 60యేళ్లలో తొలిసిరా జననాల రేటు పడిపోయింది. దీంతో అప్రమత్తమైన చైనా ప్రభుత్వం దీనిని అడ్డుకోవడానికి చర్యలు చేపట్టింది.

## దంచికొడుతున్న ఎండలు
# వడదెబ్బతో ముగ్గురి మృతి

**ముంబై, మే 15:** తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో దేశంలోని అన్ని ప్రాంతాలు ఉడికిపోయాయి. వారం రోజుల వ్యవధిలోనే ఎండ తీవ్రత అమాంతం పెరిగింది. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో



ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. విదర్భ, మరాఠ్వాడాలో 20 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వడగాల్పులు వీస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో ఇటీవల కాలంలో వడదెబ్బతో ముగ్గురు మృతి చెందారు. వీరిలో జల్‌గావ్ జిల్లాలోని రావేర్‌లోని నమ్రతా చౌదరి, అమల్‌నేర్‌లోని రూపాలి రాజ్‌పుత్ ఉండగా, నాందేడ్ జిల్లాలోని విశాల్ మాదస్‌వార్ ఉన్నారు. ఈ ముగ్గురు వడదెబ్బతోనే మృతి చెందినట్లు సంబంధిత డాక్టర్లు తెలిపారు. ఈ వార్త భయాందోళనతో పాటు విషాదాన్ని నింపింది. మరోవైపు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## నాకు జీతం పెంచడం లేదు
# కోర్టుకెక్కిన ఐబిఎం ఉద్యోగి.. కంగుతిన్న సంస్థ!

**న్యూఢిల్లీ, మే 15:** ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ ఐబిఎంకు భారీ షాకిచ్చాడో ఓ ఉద్యోగి. పనిచేయకుండా 15 ఏళ్ల నుంచి నెల నెలా ఠంచన్‌గాజీతం తీసుకుంటున్నాడు. పైగా సంస్థ తనకు జీతం పెంచడం లేదని, కంపెనీ తన వైకల్యం పట్ల వివక్ష చూపుతుందని కోర్టు మెట్లెక్కాడు. ఇయాన్ క్లిఫోర్డ్ సీనియర్ ఐటి ఉద్యోగి. అనారోగ్యం కారణంగా 2008 సెప్టెంబరు నుంచి సిక్ లీవ్‌లో ఉన్నాడు. సహృదయంతో నిబంధనలకు అనుగుణంగా ఐబిఎం ప్రతినెల జీతాన్ని ఇయాన్ ఖాతాలో జమచేసేది. ఈ క్రమంలో 2013లో ఐబిఎంపై ఫిర్యాదు చేశాడు. అయిదేళ్ల నుంచి తన జీతాన్ని ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించాడు. అధికారుల వద్ద మొరపెట్టుకున్నాడు. దీంతో కంగుతిన్న ఐబిఎం యాజమాన్యం అతనితో ఓ ఒప్పందానికి వచ్చింది. సంస్థపై ఫిర్యాదు చేయకూడదు. అందుకు ప్రతిఫలంగా 8,685 పౌండ్లు అదనంగా చెల్లించింది. పైగా ఉద్యోగిగానే పరిగణిస్తూ వేతన ప్యాకేజిలో 75 శాతం మేర ఏటా 54,000 పౌండ్లు 65 ఏళ్లకు వచ్చే వరకు ఐబిఎం వేతనం అందిస్తూ వచ్చింది. ఈ తరుణంలో ఇయాన్ మరోసారి ఐబిఎం ఉన్నతాధికారుల్ని ఆశ్రయించాడు. పెరిగిన ఖర్చులతో పోల్చితే హెల్త్‌ప్లాన్ కింద తనకు అందే వేతనం చాలా తక్కువ. కాబట్టి తన వేతనం పెంచాలని కోరాడు. అందుకు సంస్థ నుంచి ఎలాంటి ప్రతిస్పందన రాలేదు. దీంతో చేసేది లేక 2022 ఫిబ్రవరిలో ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. తన వైకల్యం పట్ల ఆ కంపెనీ వివక్ష చూపుతుననదని ఆరోపించాడు. ఇయాన్ క్లిఫోర్డ్ ఆరోపణలను కోర్టు ఖండించింది. సంస్థ వైద్యం చేయిస్తుంది. ప్రయోజనం చేకూర్చే ప్యాకేజీని



అందిస్తుందని న్యాయమూర్తి తెలిపారు. కాకపోతే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఇయాన్‌కు సంస్థ ఇచ్చే వేతనం సరిపోకవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా సంస్థపై అతను చేసిన వివక్ష ఆరోపణల్ని శాలరీ పెంచాలన్న అభ్యర్థనను సున్నితంగా తిరస్కరిస్తూ తీర్పిచ్చారు.

## సిబిఐకి కొత్త డైరెక్టర్ రాకతో..
# ట్రెండింగ్‌లో సన్‌రైజర్స్ స్టార్ క్రికెటర్

**బెంగళూరు, మే 15:** సిబిఐ నూతన డైరెక్టర్‌గా కర్ణాటక డిజిపి ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. ప్రధానమంత్రి మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌధురితో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఆయన్ను ఎంపికచేసింది. మూడేళ్ల పాటు కర్ణాటక డిజిపిగా పనిచేసిన ప్రవీణ్, రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపికి అనుకూలంగా వ్యవహరించారంటూ ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డి.కె.శివకుమార్ విమర్శలు చేయడంతో ప్రవీన్ వార్తల్లో నిలిచారు. ఇదిలా ఉండగా, ఆయన సిబిఐ డైరెక్టర్‌గా ఎంపికైన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు మయాంక్ అగర్వాల్ పేరు ట్రెండింగ్‌గా మారింది. మయాంక్‌ను అభినందిస్తూ సోషల్ మీడియాలో సందేశాలు వస్తున్నాయి. దాంతో అసలు ప్రవీణ్‌కు, మయాంక్ అగర్వాల్‌కు సంబంధం ఏంటీ? అన్నచర్చ మొదలైంది. సిబిఐ నూతన డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మయాంక్‌కు పిల్లనిచ్చిన మావయ్య. ప్రవీణ్ పెద్దకూతురు ఆశ్రితన సూద్‌ను పెళ్లి చేసుకున్నాడు.

## కల్తీ మద్యం తాగి 13 మంది మృతి
# 30 మందికి అస్వస్థత, నలుగురు పోలీసులపై వేటు

**చెన్నై, మే 15:** తమిళనాడులోని విల్లుపురం జిల్లా మరక్కానంలో కల్తీ మద్యం సేవించి 13 మంది మరణించారు. పలువురు ఆసుపత్రి పాలయ్యారు. చెంగల్‌పట్టు జిల్లా మధురాంతకం వద్ద కల్తీ మద్యం సేవించి నలుగురు మృతి చెందారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసినట్లు నార్త్‌జోన్ ఐజీ కన్నన్ తెలిపారు. కల్తీ మద్యం, గుట్కా తయారు చేసి సరఫరా చేసిన 9 మందిని పోలీసులు 57 కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. పుదుచ్చేరి నుంచి అక్రమంగా కల్తీసారా తీసుకొచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలపై అమరన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతనితో పాటు మరో తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరికొంతమంది పరారీలో ఉన్నారని వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన వారు ఇండస్ట్రియల్ మిథనాల్ మిక్స్ కల్తీ మద్యం సేవించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

# బిజెపి మహిళా ఎంపిల సాయం కోరతాం: రెజ్లర్లు

**న్యూఢిల్లీ, మే 15:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన మరోసారి తెరపైకి వచ్చింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. తాజాగా రెజ్లర్లు కీలక ప్రకటన చేశారు. సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేష్ ఫోగట్ మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. 22 రోజులైంది, ఇప్పటి వరకు బిజెపి నుంచి ఎవరూ తమ వద్దకు రాలేదని వివరించారు. ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ మాట్లాడుతూ, బిజెపి మహిళా ఎంపీల సాయం కోరుతూ లేఖ రాస్తామన్నారు. ఆ లేఖను వారి ఇళ్లకు అందచేస్తామని చెప్పారు. తాము చేస్తున్న ఆరోపణలు నిజమేనని, అందుకే అందరూ



మద్దతుగా రావాలని కోరారు. మంగళవారం ప్రజలంతా తమ తమ జిల్లా కేంద్రాలకు వెళ్లి మెమోరాండం ఇవ్వాలని వినేష్ ఫోగట్ విజ్ఞప్తి చేశారు. మే 16న సత్యాగ్రహం చేయాలని కోరారు. భారత రెజ్లింగ్ సమాఖ్యను ఒలింపిక్ సంఘం రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని రెజ్లర్ బజరంగ్ పునియా వ్యాఖ్యానించారు. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు గురువారం బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్ వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేశారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు గత నెలలో రెండు కేసులు నమోదు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 797, మృతులు నలుగురు
# దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,81,475

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 797 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,81,475కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,35,204మంది కోలుకోగా 14,493మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,778చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.

# ట్రాక్టర్, వ్యాను ఢీ, చెలరేగిన మంటలు, 26 మంది సజీవదహనం

**మెక్సికో, మే 15:** మెక్సికోలో ఘోర ప్రమాదం జరిగింది. ట్రాక్టర్, వ్యాను ఢీకొన్న ఘటనలో 26 మంది దుర్మరణం చెందారు. రెండు వాహనాలు ఢీకొని మంటలు చెలరేగడంతో వీరంతా సజీవ దహనమయ్యారు. టమౌలిపాస్‌టలో ఆదివారం ఈ విషాద ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 258/2023**
**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules 1993.**

**Union Bank of India**
**Town Kotha Road, Viskhapatnam-530001**
VS
**M/s. POORNA's BEAUTY SPA**
To
**Defendant 1 : M/s. Poorn's Beauty Spa,** D.No. 6-21-1, East Point Colony, Visakhapatnam-530017.
**Defendant 2 : M/s. Panduri Roja Ramani,** W/o. P. Hari Prasad, D.No. 6-21-11/2, Flat No. 201, Skyline Vaibhavam Apartments, East Point Colony, Visakhapatnam.
**Defendant 3 : Sri Panduri Sarala Kalyan,** D.No. 6-21-11/2, Flat No. 201, Skyline Vaibhavam Apartments, East Point Colony, Visakhapatnam.

**PAPER PUBLCATION**

Whereas **O.A.No. 258/2023** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **30-05-2023**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.20,59,013/-** (Application along with copies of doucments etc annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are direction as under :-

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **30-05-2023** at **10.30 a.m.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date 08-05-2023**
**Signature of the Officer Authorised to issue Paper Publication**

## రామ్ చిత్రం టైటిల్ 'డబుల్ ఇస్మార్ట్స్'




ఇస్మార్ట్ శంకర్ సినిమా వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలైంది.. ఉస్తాద్ రామ్, ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో బిగ్గర్ ప్రాజెక్టు కోసం మళ్లీ కలుస్తోంది.. పూరి కనెక్ట్స్ పై పూరి జగన్నాథ్, చార్మి కలిసి నిర్మిస్తున్నారు. రామ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా టైటిల్, విడుదల తేదీని ప్రకటించారు.. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈచిత్రానికి డబుల్ ఇస్మార్ట్ అని పేరు పెట్టారు. ఇది ఈసారి రెట్టింపు మాస్ రెట్టింపు వినోదం ఇవ్వబోతోంది.. పూరి జగన్నాథ్ చాలా పెద్ద స్పాన్ కలిసిన కథను రాశారు.. హైబడ్జెట్‌తో రూపొందనుంది.. ఈచిత్రం పాన్‌ఇండిస్థాయిలో రిలీజ్‌కానుంది.. మహా శివరాత్రికి మార్చి 8, 2024న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## రిలీజ్‌కు ముందే మంచి శకునాలు: నాని, దుల్కర్

స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డిదర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ జంటగా నటిసుత్నఆనరు.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్, అనుదీప్, హను రాఘవపూడి, నాచురల్‌స్టార్‌నాని, దుల్కర్ సల్మాన్



తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ, మేకర్స్ అంతా నా ఫ్యామిలీ అన్నారు. దర్శకురాలు నందినిరెడ్డి స్పెషల్ మూవీ చేశారన్నారు..అన్ని శాఖలు బాగాకుదిరాయని అనానరు.. అందరికీ గుర్తుండేలా ఈసినిమా స్పెషల్ మూవీ అవుతుందన్నారు. మే 18న మార్నింగ్ షోకు వస్తున్నానని అన్నారు. రిలీజ్‌కు ముందే మంచి శకునాలు కన్పిస్తున్నాని పేర్కొన్నారు.. దుల్కర్‌సల్మాన్ మాట్లాడుతూ, వైజయంతి మా ఫ్యామిలీ లాంటి సంస్థ అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, నటి గౌతమి, నాటి వాసుకి, సంతోష్ శోభన్, దర్శకుడు నాగ్ అశ్విన్, దర్శకుడు హను రాఘవపూడి, మరో దర్శకుడు ఆనుదీప్, సీనియర్ నరేష్, మాళవిక నాయర్, నిర్మాత అశ్వనీదత్, నందినిరెడ్డి , స్వప్న దత్ మాట్లాడారు.

## 'చెట్టుమీద దెయ్యం నాకేం భయం'



శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీలక్ష్మీ శ్రీనివాస్ ఫిలిమ్స్, క్రియేటివ్ థింగ్స్ గ్యాంగ్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం చెట్టుమీద దెయ్యం నాకేం భయం.తల్లాడ సాయికృష్ణ హీరోగా, మాధురి చిగురు హీరోయిన్‌గా నటిస్తున్నారు.. హారర్ కామెడీ సినిమాగా రూపొందనుంది. మదర్స్‌డే సందర్భంగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంతా తల్లాడ మాట్లాడారు.. నేను చేసే ప్రతి సినిమా టైటిల్ ప్రేక్షకులకు చాలా దగ్గరగా ఉన్న పేరునే తీసుకుంటానని అన్నారు. చెట్టుమీద దెయ్యం నాకేం భయం అనే టైటిల్‌ను మనం చిన్నప్పటి నుంచి వింటున్నామని అన్నారు. హారర్ కామెడీ అంశాలు జోడించి తీసిన సినిమా ఇదని అన్నారు..సినిమా చాలా బాగా వచ్చిందని, త్వరలో విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ మాధుర చిగురు, డాక్టర్ జానీ, తదితరులు మాట్లాడారు.

## తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ




వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుంటాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర ధ్రువన్ చేశారు. శివ రపసాద్ యానాల దర్శకత్వంలో జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇందులో సుమత్రి పాత్రలో అనసూయ భరద్వాజ్ నటిస్తోంది.. రాజేంద్రన్, ధన్‌రాజ్, రాహుల్ రామకృష్ణ నటిస్తున్నారు..

## 'హ్యాపీ ఎండింగ్' టీజర్ రిలీజ్

యశ్ పూరీ, అపూర్వరావు జంటగా రూపొందుతున్న చిత్రం హ్యాపీ ఎండింగ్.. కౌశిక్‌భీమిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సిల్లీ మాంక్స్, హామ్స్ టెక్‌ఫిల్మ్స్ నిర్మించాయి.. త్వరలో విడుదలకు ముస్తావుతోంది.. ఈచిత్రం టీజర్‌న శనివారం విడుదల చేశారు.. ఈసంద ర్భంగా నిర్మాత అనిల్ పల్లాల మాట్లాడారు.. మా బ్యారన్‌ల సినిమా చేస్తూనే , కొత్తగా వచ్చే నిర్మాతలకు, ఆర్టిస్టులకు ఒక బ్రిడ్జ్‌గా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.. ఇక సినిమా విషయానికొస్తే.. మూడేళ్ల క్రితం దర్శకుడు కౌశిక్ మా దగ్గరకు వచ్చాడని,



అపుడు ఆయన మా దగ్గరే ఓ షార్ట్‌ఫిల్మ్ చేస్తున్నాడని, ఆ టైంలోనే యశ్ కూడ కలిశాడని అన్నారు. తర్వాత కౌశిక్ చెప్పిన ఓ లైన్ నచ్చి మళ్లీ పిలిపించామని, ఆ లైన్ నుంచి స్టార్ట్ అయిన సినిమానే హ్యాపీ ఎండింగ్ అన్నారు. దర్శకుడు కౌశిక్ మాట్లాడుతూ, అవకాశం ఇచ్చిన నిరా ్మతలకు ధన్యవాదాలు అన్నారు. చాలా ఫ్రెష్‌గా ఉంటుందన్నారు. అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో యాక్టర్ విష్ణు, నటుడు కార్తీక్ రత్నం, హీరో తిరువీర్, హీరో త్రిగుణ్, హీరోయిన్ అపూర్వరావు, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు శేఖర్ సూరి, చిత్ర దర్శకుడు కౌశిక్, హీరో యశ్ తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని త్వరలోనే సెన్సా ర్‌కు ఈచిత్రం సిద్ధమవుతోంది.



న్యూ ఫొటోషూట్
జాక్వెలిన్ ఫెర్నాండెజ్

## దుబాయ్‌లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక ఏర్పాట్లు

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల సహాయ సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 13 మంది జ్యూరీ సభ్యుల సమక్షంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా 2023 వేడుకలను ఆగస్టు12న దుబాయ్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 13 మంది జ్యూరీ సభ్యులను సెలక్ట్‌చేసుకున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. టిఎఫ్‌సిసి ఛైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, 2021, 22 కాలంలో విడుదలైన




చిత్రాల వాళ్లు టిఎఫ్‌సిసి వెబ్‌సైట్‌లో ఆప్లయ్ చేసుకోవచ్చన్నారు. చివరి తేదీ జూన్ 15 అనితెలిపారు. అర్హులు అనుకున్నవారికి అవార్డులన ప్రకటిస్తామన్నారు.. ఆగస్టు 12న దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా అవార్డులు అందించటం జరుగుతుందన్నారు. అతిథులుగా తెలంగాణ మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, శ్రీనివాస్ గౌడ్, బాల మల్లు, అనిల్ కూర్మాచలం, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్, ఎపి నుంచి మంత్రులు గోపాలకృష్ణ, జోగి రమేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అలాగే కేరళ సిఎంను కూడా ఆహ ్వనించటం జరిగిందన్నారు. కర్ణాటక ఎమ్మెల్యే మధుబంగారప్ప,కన్నడ, తమిళ, మలయాళ, తెలుగు సినీ ప్రముఖులు , తెలుగు ప్రొడ్యూసర్స్‌కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో బి.గోపాల్, మురళీమోహన్, నటుడు సుమన్, రోజా రమణి, నిర్మాత రాజా, మిస్ ఏసియా రష్మీ ఠాగూర్ తదితరులు మాట్లాడారు.

## 'రూల్స్ రంజన్' నుంచి పాట

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రూల్‌స రంజన్.. ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లనానియా, మురళికృషణ వేమూరి నిర్మిస్తున్నారు.. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అతికొద్ది కాలంలోనే యువతకు ఎంతగానో చేరువైన నాయకానాయికలు కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి కలయికలో వస్తున్న సినిమా కావటంతో రూల్స్ రంజన్ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మొదటి పాటను విడుదల చేశారు. నాలో నేనే లేను.. అనే లిరికల్ వీడియోను సోమవారం విడుదల చేశారు.. తన ప్రేమను కథానాయికకు చెప్పటం కోసం కథానాయకుడు పడే తపన ఈ పాటలో చూపించారు.. చిత్ర నిర్మాతలు, దర్శకుడు మాట్లాడుతూ, వినోదమే ప్రధానంగా ఈచిత్రం రూపొందుతోందని అన్నారు. కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు



ఇమేజ్‌కు భిన ంనగా ఈచిత్రం సరికొత్త గా ఉంటుందన్నారు. పూర్తిస్థాయి వినోదభరిత కథాచిత్రమన్నారు.. ప్రేక్షకుడు మనసారా వినోదానిన ఆస్వాదించే చిత్రం అవుతుందన్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలుజరుగుతున్నాయని, జూలైలో విడుదల చేస్తామన్నారు.

## ఆశిష్ ..సెల్ఫిష్ స్పెషల్ పోస్టర్



యంగ్ హీరో ఆశిష్‌రెడ్డి, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వరక్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం సెల్ఫిష్‌తో వస్తున్నారు. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆశిష్ హనుమంతుని విగ్రహం ముందు నమస్కరించి చేతులు చాచాడు.. ఈ పోస్టర్‌లో ఆశిష్ సూపర్ స్టైలిష్‌గా ఉన్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఇవానా కథానాయికగా నటిస్తోంది. హర్షిత్‌రనెడ్డి, హన్షితరెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి అశోక్ బంద్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సెల్ఫిష్ మూవీ ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లోజరుగుతోంది.

## శివ కందుకూరి 'మను చరిత్ర'



యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా తెరకెక్కుతున్న చిత్రం మను చరిత్ర.. విడుదలకు సిద్ధమవుతంది.. ఈచిత్రంలో శివ సరన మేఘా ఆకాష్, ప్రగతి శ్రీవాస్తవ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మనుచరిత్ర వరంగల్ నేపథ్యంలో సాగే ఇంటెన్స్‌లవ్‌స్టోరీగా. శివ ఇంటెన్సివ్ రోల్ ప్లే చేస్తున్నారు.. ఈచిత్రం జూన్23న వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. శ్రీ విజయ ఫిల్మ్స్ ఈసినిమా వరల్డ్ వైడ్ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మిస్తున్నారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.

## నిఖిల్ 'స్పై' టీజర్



సుభాష్ చంద్రబోస్ జీవితం వెనుక ఉన్న రహస్యాలు, ఆధారంగా రూపొందిన నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ స్పై టీజర్‌ను సోమవారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ (రాజ్‌పథ్) లోవిడుదల చేశారు. ఈ ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లో లాంచ్ అయిన మొదటి సినిమా టీజర స్పై కావటం విశేషం.. భగవాన్ జీ ఫైల్స్ గురించి మకరంద్ దేశ్ పాండే తన టీంకి వివరించటంతో టీజర్ ప్రారంభమవుతుంది.. స్పై పాత్రలో నిఖిల్ అద్భుతంగా కన్పించారు. ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. .సన్యాఠాకూర్ రెండో కథానాయికగా నటిస్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్ లో ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. అభినవ్ గోమటం కీలకపాత్రలో నటిస్తున్నారు. నిఖిల్ మాట్లాడుతూ, టీజర్ లాంచ్ చేయటానికి ఢిల్లీకి వచ్చామని, కర్తవ్య మార్గ్ పవిత్రమైన, త్యాగానికి చిహ్నం అన్నారు. నేతాజీ కి సంబంధించి మీరు ఎపుడూ వినని అంశాలు, ఈచిత్రంలో ఉంటాయన్నారు. అందుకే మొదటి టీజర్‌ను నేతాజీ విగ్రహం వద్ద విడుదల చేయాలనుకున్నామని అన్నారు. ఆయన సమక్షంలో ఇక్కడ జరిపే అవకాశం రావటం మాకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు.. భారత దేశానికి స్వాంత్ర్యం రావటానికి నేతాజీ, అజాద్ హింద్ ఫౌజ్ ప్రధాన కారణం అని అన్నారు. ఈచిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి భారీగా నిర్మించారు.ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం విడుదల కానుంది.

## పంజా వైష్ణవ్‌తేజ్ మూవీ 'ఆదికేశవ'



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్ నిర్మాణ సంస్థలు మంచి కంటెంట్ తోపాటు మంచి విలువల తో ప్రేక్షకులను అలరించేచిత్రాలను నిర్మిసుతన్నారు.. ఇపుడు పంజా వైష్ణవ్‌తేజ్ , శ్రీలీల జంటగా భారీ యాక్షన్ చిత్రానిన నిర్మిస్తున్నారు.. పంజా వైష్ణవ్‌తేజ్ తన కెరీర్‌లో తొలిసారి యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రాన్ని చేస్తుండటం విశేషం.. పంజా వైష్ణవ్ తన కెరీర్‌లో నాలుగో చిత్రంగా రూపొందుతున్న ఈ అదిరిపోయే యాక్షన్ ఫిల్మ్‌కు ఆదికేశవ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. ఈసినిమా ప్రపం చాన్ని అందులోని పాత్రలను పరిచయంచేస్తూ సోమవారం యూనిట్ ఓ భారీ యాక్షన్ ప్యాక్డ్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈచిత్రంలో శ్రీలీల, అపర్ణాదాస్ నటిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఆదికేశవ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. జూలై నెలలో ఈచిత్రం విడుదల కానుంది.

## 'అధర్వ' నుంచి లిరికల్ సాంగ్

సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చే సినిమాల్లో రొమాంటిక్, లవ్‌ట్రాక్ సాంగ్స్ ఎక్కువగా ఉండవు. కానీ అధర్వ అనేచిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్, సాంగ్స్ ఉన్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి ఓ క్యాచీ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. ఈసినిమాలో కార్తీక్ రాజు, సి మ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ్ ., ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల పుట్టినరోజు సందర్భంగా సినిమా నుంచి రంగా రంగా రోసీ అనే సాటను యూనిట్ విడుదల చేసింది.. దర్శకుడు మహేష్, చిత్ర నిర్మాత సుభాష్, హీరో కార్తీక్, హీరోయిన్ సిమ్రాన్ చౌదరి, నటుడు గగన్, నటుడు కిరణ్ మచ్చ, కొరియో గ్రాఫర్ భాను మాస్టర్, నటుడు విజయ్ రామరాజు , రమణ మాట్లాడారు.



## 'చక్రవ్యూహం' హక్కులు



నటుడు అజయ్ ప్రధానపాత్రలో నటిస్తున్న మర్డర్‌మిస్టర్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చక్రవ్యూహం... చెట్కూరి మధుసూదన్ దర్శకత్వంలో సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తునానరు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదల కానుంది..దర్శకుడు మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ, థ్రిల్లర్‌గా తెరకెక్కిన చక్ర వ్యూహం చిత్రంఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారికి ఘనంగా నివాళులర్పిస్తున్నా మన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. అజయ్ ఈసినిమాలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లోకన్పిస్తారని అన్నారు. జూన్2న విడుదల చేస్తున్నామని, ఈచిత్రం సీడెడ్, నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్‌రెడ్డి దక్కించు కున్నారు.

## 'చూ మంతర్' ప్రారంభం



అద్వితీయ మూవీస్ పతాకంపై బి. కల్యాణ్ కుమార్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ వెంకట్ కిరణ్ కాళ్ల కూరి నిర్మాతగా, చరణ్ లక్కరాజు , యశశ్రీ జంటగా నటిస్తున్న చిత్రం చూ మంతర్.. సోమవారం ఈచిత్రాన్ని ఫిల్మ్ నగర్‌లోని కాఫీషాపులో లాంచనంగా ప్రారంభించారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సంజీవ్‌రెడ్డి క్లాప్ ఇచ్చారు. నిర్మాత కిరణ్ మాతృమూర్తి శ్రీలక్ష్మిన కెమెరా స్విచ్చాన్ చేశారు.. మరో దర్శకుడు శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. నిర్మాత మాట్లాడుతూ, తొలి షెడ్యూల్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైందని, గతంలో తన బ్యానర్‌లో గ్రే అనే సినిమాను నిర్మించినట్టు తెలిపారు. ఆ చిత్రం మే 26న విడుదల కానుందని అన్నారు. అలాగే హాష్ టాగ్ కృష్ణారావు అనే చిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. చూ మతర్ చిత్రం ఓసరికొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న తన బ్యానర్‌లో నిర్మించనున్న మూడవ చిత్రమని అన్నారు.. రూపాలక్ష్మి, చిత్రం శీను, యెగా కత్తి, కుమరం, గడ్డం నవీన్ నటిస్తున్నారు.

# వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై బీజేపీ చార్జీషీట్



ఇచ్ఛాపురం, మే 15 ప్రభాతవార

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో జరుపుతున్న అక్రమాలపై భారతీయజనతాపార్టీ చార్జీషీట్ దాఖలు చేసింది. ఈ మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినతిపత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మాలారెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు. బాహుదానది వంతెన నిర్మాణం చేపట్టాలని, ప్రధానమంత్రి గృహనిర్మాణం పథకం కింద లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఆరోగ్యభద్రత కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఇప్పటికి కూడా ప్రజలు చెలమలు తవ్వి తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు అట్టాడ రాజేష్, శవ్వాన ఉమా మహేశ్వరి, శవ్వాన వెంకటేశ్వరరావు, గంగలక్ష్మి, డివిఎన్ సోమేష్, రామ్మూర్తి, విశ్వనాథం,జోగారావు, కృష్ణవేణి, నీలవేణి, ఢిల్లేశ్వరి, లిమ్మయ్య, రుషి, హేమ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర

ఇచ్ఛాపురం, మే 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో బూర్జపాడు భూలోకమాత ఆలయం నుంచి కేశుపురం, ఈదుపురం, కొఠారి, ధర్మపురం, తులసిగాం, ఇన్నీసుపేట మీదుగా శివాలయం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మశాఖపురంలో వైఎస్సార్ బీమా పంపిణీ



ఇచ్ఛాపురం, మే 15 ప్రభాతవార

మశాఖపురంనకు చెందిన అంబటి మాధవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ పరిహారం కింద పది వేల రూపాయలను అందజేశారు. జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి కారంగి మోహనరావు, రంగాల జాని, నగిరెడ్డ చిరంజీవి, తులసమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జీడిపంటకు మద్దతు ధర ప్రకటించాలి : తాతారావు

మందస, మే 15 ప్రభాతవార్త



దశాబ్దాలుగా జీడిపంటకు సరైన మద్దతు ధర లేక మా ప్రాంత రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటూ నేడు వారి జీవన మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రముఖ సామాజిక విద్యావేత్త, పలాస నియోజకవర్గపు తెలుగుదేశం నాయకులు జుత్తు తాతారావు అన్నారు. జిల్లాలో సుధీర్ఘ తీర ప్రాంతంలో దాదాపు 35 వేవ హెక్టార్లలో 30 మండలాల్లో జీడిపండు పండిస్తున్నప్పటికీ, ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి గిట్టుబాటు ధర ప్రకటించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో 80 కేజీలు జీడి బస్తా కనీస ధర 15వేల రూపాయల వరకు ఉండగా నేడు 8వేల రూపాయల కంటే ఎక్కువ లేకపోవడంతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కావున ప్రభుత్వం స్పందించి జీడికి కనీస మద్దతు ధర 15వేలు రూపాయలుగా నిర్ణయించి స్థానిక రైతు భరోసా కేంద్రాల ద్వారానే వరి పంటను ఎలా కొనుగోలు చేశారో అదే విధి విధానాలతో జీడి పంటను కూడా కొనుగోలు చేయాలని, లేనియెడల మార్క్‌ఫెడ్‌ని రంగంలోకి దించి కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులే నేరుగా మార్కెట్‌యార్డు ద్వారా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని, జీడిపంట విస్తరణకు గతంలో ఇచ్చిన రాయితీలను పునరుద్దరించి జీడి పంటకు కూడా ఒక బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తాతారావు డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య : సర్పంచ్ సాధుబాబు



కొత్తూరు, మే 15 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని సర్పంచ్ సాధుబాబు అన్నారు. కొత్తూరు మండలంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ ఆపోజిట్ కాలనీ పంచాయతీ సర్పంచ్ పెడకోట సాధుబాబు సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యతో పాటు సకల సదుపాయాలు కల్పన జేస్తున్నారు ఉంటున్నారు. ఈ మేరకు ఆయన గ్రామ పంచాయతీలో గల ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాల్లో చదవడం వలన అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద వంటి అనేక ప్రభుత్వ పథకాలు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చూపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది గ్రామానికి చెందిన ప్రతి విద్యార్థి ఎంపీపీఎస్ గూనభద్ర ఆర్అండ్ ఆర్ కాలనీలో చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో గొర్లె రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు ధనుంజయరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత అద్భుత ఆధ్యాత్మిక గ్రంథం

నరసన్నపేట, మే 15 ప్రభాతవార్త



నరసన్నపేట గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదికకి చెందిన అల సముద్రం కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం మరియు త్రైత సిద్ధాంత అనుబంధ గ్రంథాలను ప్రచారం చేయడం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రాసిన ఆధ్యాత్మిక గ్రంథములు గొప్ప శక్తి కలవి. ఎందరికో కనువిప్పు కలిగించి యదార్థం తెలిపే మనుషులను యోగులుగా తీర్చిదిద్దగలిగాయి. గురువుచే భాష్యం రాయబడిన త్రైత సిద్ధాంత భగవద్గీతలో ప్రతి శ్లోకానికి వివరణ ఇంత వరకు ఎవరూ ఇవ్వలేదు అనడం అతిశయోక్తి కాదు. నిజంగా ప్రతి మనిషి త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి వారిజన్మను సార్థకం చేసుకోవాలి. అంత గొప్ప గ్రంథములు అందించిన గురువుకు ఏమి ఇచ్చినా మన రుణం తీరదు అంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షుడు సభ్యులు శ్రీనివాస్, రమేష్, ధన్వంతరి, గుప్త రాజు, సాయి, భాగ్యలక్ష్మి, జ్యోతి, ధనలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బాధితురాలికి అండగా పలువురు దాతలు



సంతబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదంలో భర్తను కోల్పోయిన బాధితురాలికి పలువురు దాతలు అండగా నిలబడి ఆదుకోవడానికి ముందుకొచ్చారు. సంతబొమ్మాళి మండలం నౌపడా పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన బచ్చల రామారావు ఇటీవల ఇంటి వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన విషయం తెల్సిందే. భార్య ఉమామహేశ్వరి, ఇద్దరు చిన్నారులు ఉన్న ఈ కుటుంబంలో కడదాకా ఉండి కుటుంబ బాగోగులు చూడాల్సిన భర్త అస్సాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం తెలుసుకున్న పలువురు దాతలు ముందుకొచ్చి తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఇదివరకే స్థానిక సచివాలయం సిబ్బంది ఆర్థికసాయం చేయగా తాజాగా సోమవారం రాజారావు కుమారులైన డీసీటీ బ్రదర్స్ 25వేల రూపాయల ఆర్థిక సాయం బాధితురాలు ఉమామహేశ్వరికి అందించారు. ఈ సాయాన్ని స్థానిక ఎంపీటీసీ బచ్చల సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే నౌపడకు చెందిన మాజీ సైనికులు తమ వంతు సాయంగా 18,100 రూపాయలు అందజేశారు. సాయం అందించిన వారికి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదములు తెలిపారు.

# వేతన ఒప్పంద విషయంపై యాజమాన్యం అంగీకారం

పలాస, మే 15 ప్రభాతవార్త

పలాస క్యాష్యూ అసోసియేషన్, లేబర్ యూనియన్ వేతన ఒప్పంద విషయంపై సోమవారం జరిగిన సంయుక్త సమావేశంలో రాబోయే 2023-2025 రెండు సంవత్సరాలకు గాను 13 శాతం యాజమాన్యం పెంపుకకు అంగీకారం కుదిరింది. మా యాజమాన్యంకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందించిన మంత్రి సీదిరి అప్పలరాజుకు, లింగరాజు మాస్టారుకు, పిసిపింప సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# కొట్లాటలో అన్నదమ్ములపై కేసు నమోదు

కోటబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త

మండలంలోని కిష్టిపురం గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మణరావు, సన్యాసిరావులు ఇరువురు అన్నదమ్ములు సోమవారం జరిగిన ఆస్తి తగదాపై ఇరువురు మధ్య మాట మాట పెరిగి కొట్లాటకు దారి తీసింది. వివరాల్లోకి వెళితే సన్యాసిరావు, లక్ష్మణరావులు తన తల్లి యొక్క పొలం వాటాలు వేయడంలో తేడా జరిగి ఘర్షణ చోటు చేసుకోవడంతో పరస్పరంగా ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై స్థానిక ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రంథాలయాల్లో ఎనిమిదోరోజు వేసవి విజ్ఞాన శిబిరాలు



సంతబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాల్లో 8వ రోజు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు జరిగాయి. సంబొమ్మాళి గ్రంథాలయంలో పేపర్‌న్యూస్ రీడింగ్, సోషల్‌మీడియాపై అవగాహన, జనరల్ నాలెడ్జిపై విద్యార్థులకు వివరించారు. అలాగే నౌపడ గ్రంథాలయంలో నీతికథల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సంతబొమ్మాళి, నౌపడ గ్రంథాలయ అధికారులు ఎన్.రామకృష్ణ, బి.రూపావతి, పాఠకులు నారాయణ, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోరుభద్రలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవాలు

సంతబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామదేవత శ్రీపాలపోలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి ఆరంభమైన ఈ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ పండుగలు సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, విన్యాసాలు చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. అలాగే తలకాయసెట్ అమ్మవారి వేషాలు కూడా పిల్లలు కేరింతలతో సందడి చేశారు. దాదాపు 15 సంవత్సరాలకు జరుగుతున్న ఈ అమ్మవారి పండగలకు గ్రామమంతా విద్యుత్ దీపాల కాంతులతో సుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామపెద్దలు పర్యవేక్షణలో పారిశుధ్యం, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మంగళవారం వేలాది ఘటాలతో పెద్దఎత్తున అమ్మవారి అనుపు పండుగ జరగనుంది. ఈ పండగ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# నర్‌భారత్ నెట్‌వర్క్ సూపర్ యాప్ 'పిఫోనెట్' ప్రారంభం

సరుబుజ్జిలి, మే 15 ప్రభాతవార్త

నర్‌భారత్ నెట్‌వర్క్ 3ఐ ఇన్ఫోటెక్ లిమిటెడ్ మధ్యజాయింట్ వెంచర్ కన్సార్టియం ఒక ప్రముఖ డిజిటల్ ట్రాన స్ఫర్మేషన్ మరియు టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొవైడర్, ఎఫ్ఐఎస్ఎస్‌టి, ఎల్లో ఇంక్. సోమవారం మొబైల్ యాప్ పిఫోనెట్ ప్రారంభించినట్లు ప్రకటించింది. రైల్‌టెల్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని మినీరత్న పిఎస్‌యు, భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో పబ్లిక్ వైఫైని మోనటైజ్ చేయడానికి 3ఐ ఇన్ఫోటెక్ నేతృత్వంలోని కన్సార్టియంతో భాగస్వామ్యం కలిగి ఉంది. 6109 రైల్వేస్టేషన్‌లలో రైల్‌టెల్ అందించిన వైఫై నెట్‌వర్క్‌కు ప్రతిరోజూ 23 మిలియన్ల మంది ప్రయాణీకులు మరియు 1.5 మిలియన్ల కంటే ఎక్కువ మంది వినియోగదారులు లాగిన్ చేయడంతో భారతీయ రైల్వేలు ఆసియాలో అతిపెద్ద రైల్వేనెట్‌వర్క్.

# నాడునేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంఈఓ రామారావు

ఆమదాలవలస, మే 15 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో మంజూరు చేయబడిన నాడునేడు పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి దుప్పల రామారావు తెలిపారు. సోమవారం మండలంలో నాడునేడుపనుల పరిశీలనలో భాగంగా కనుగులవలస, వంజంగి, వెదుర్లవలస పాఠశాల పనులను మండల విద్యా సంక్షేమ అధకారి, ఎంపిఎం పైడి కూర్మారావుతో పాటు పరిశీలించారు. ఎపిఎం ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ నెల పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థిని, విద్యార్థులకు చదువుకోవడానికి క్లాసుల నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా అదనపు తరగతి గదుల నిర్మాణం,మరుగుదొడ్ల నిర్మాణాన్ని వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

# బచ్చల రామారావు కుటుంబాన్ని పరామర్శించిన 'పేడాడ'

ఆమదాలవలస, మే 15 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామంలో ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన బచ్చల రామారావు కుటుంబానికి శ్రీకాకుళం జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్, జనసేన నాయకులు, సీతానగం యూత్ అసోసియేషన్స్ సమక్షంలో 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఈ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లింగూడు కుమారస్వామి, పేడాడ త్రివేణిరావు, బుడ్డ గవరయ్య, ఆబోతు వెంకటరమణ, భాస్కరరావు, లింగుడు భీమారావు, ఇలపండ రమేష్, కొత్తూరు హరి, ధర్మ, కిరణ్, యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగుడు గిరివర్మ, ప్రెస్ ప్రెసిడెంట్ వాడరేవు సింహాచలం పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

పాతపట్నం, మే 15 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలను ఈనెల 21 నుంచి 30 వరకు జరుగుతున్న నేపథ్యంలో పాతపట్నంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా మంజూరు చేసిన 53లక్షల రూపాయల నిధులతో పాతపట్నంలో నిర్వహిస్తున్న విద్యుద్దీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ల ఏర్పాటు పనులను శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

# లబ్బలో 25వ వారం వైఎస్సార్ పొలంబడి

కొత్తూరు, మే 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలం లబ్బ గ్రామంలో సోమవారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో 25వ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ సర్పంచ్ హాజరయ్యారు. ఈ మేరకు 25వ వారం పొలంబడి ముగించుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. పొలంబడి వల్ల రైతులకు ఎన్ని రకాల ఉపయోగాలు ఉన్నాయో రైతులకు వివరించారు. పొలంబడి కార్యక్రమం ద్వారా పురుగులు, తెగుళ్ల చీడపీడలు గుర్తించి వాటిని నివారించగలిగే సామర్థ్యం పెరిగిందన్నారు. అలాగే రైతులు అధిక దిగుబడులు పొందడానికి పొలంబడి మంచి వేదికగా అభివర్ణించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పొలంబడి వల్ల మాకు ఎంతో మేలు జరిగిందన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువ మంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయ సేద్యంచేసి జిల్లాలో కొత్తూరును ఆదర్శ మండలంగా నిలపాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంటి సూర్యనారాయణ, ఎస్‌డిఎ బాబాజీ, విఎఎ సుధాకర్,సర్పంచ్ సింహాద్రి,రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

# యువగళానికి సంఘీభావం యాత్ర

## -మహానాడుకు తరలి రండి -టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ఆమదాలవలస, మే 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు యువగళం పేరిట జరుగుతున్న పాదయాత్ర వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆమదాలవలసలో సంఘీభావ పాదయాత్ర నియోజకవర్గ ప్రతినిధి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ కూడలి నుంచి పట్టణ ప్రధాన రహదారుల గుండా కృష్ణాపురంమీదుగా వయోడక్ట్, మెట్టెక్కివలస మీదుగా ఎన్‌టిఆర్ కూడలికి సుమారు 9 కిలోమీటర్లు మేర సంఘీభావ పాదయాత్ర చేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని ఇప్పటికైనా మేలుకోకపోతే రాష్ట్రం నాశనమవుతుందన్న ఉద్దేశ్యంతో లోకేష్ పాదయాత్ర ప్రారంభించారని వివరించారు. 17వ తేదీన శ్రీకాకుళంలో జరగబోయే మినీ మహానాడుకు హాజరు కావాలని, అలాగే రాజమండ్రిలో జరిగే మహానాడుకు అంతా హాజరై సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో మొదలవలస రమేష్, మాజీ కౌన్సిలర్ కణితి విజయలక్ష్మి భాయ్, తమ్మినేని గీతాసాగర్, సనపల ఢిల్లేశ్వరరావు, నూకరాజు,తమ్మినేని అప్పలనాయుడు, కోరుకొండ వెంకటరమణ, గోవిందరావు, బి.వి.రమణమూర్తి, అన్నెపు భాస్కరరావు, సర్పంచ్ సనపుల చెల్లంనాయుడు, గొందు రమణమూర్తి, సత్తిరాజు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాలకు మలుపు

జలుమూరు, మే 15 ప్రభాతవార్త

కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ప్రజలు స్పష్టమైన మెజార్టీ కాంగ్రెస్ ఇచ్చినందు వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఈ ప్రభావం చూపుతుందని జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు మామిడి సత్యన్నారాయణ తెలిపారు. ఆయన చల్లవానిపేట జంక్షన్‌లో మాట్లాడుతూ ప్రజలు మత రాజకీయాలను తిప్పికొట్టి అభివృద్ధి రాజకీయాలను స్వాగతిస్తున్నారని అర్థమవుతుందని అన్నారు. 2024లో రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి పీఠం అప్పగించి వేయుటకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

ఆమదాలవలస, మే 15 ప్రభాతవార్త



వేసవికాలం దృష్టిలో పెట్టుకుని నేతాజీయూత్ ఆధ్వర్యంలో పూజారిపూట పెద్దపోస్టాఫీసు వద్ద గత 30 రోజులుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరోజు చల్లని మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం చిన్నా, పండు, హరీష్ దుర్గారావు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన చండీహోమం

శ్రీకాకుళం, మే 15 ప్రభాతవార్త

అరసవిల్లి సమీపంలో గల వాడాడ రోడ్డులో నాగావళి ఫంక్షన్ హాల్ దగ్గర కాజీపేట జంక్షన్ పొగాకువానిపూట జంక్షన్‌లో గల శ్రీఅభయాంజనేయస్వామిలాయ ప్రాంగణంలో అరసవిల్లి గ్రామ పురోహితులు భాస్కరపట్ల చంద్రవేఖర్‌శర్మ, కృష్ణశర్మల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా చంద్రశేఖరశర్మ, కృష్ణశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు గత నాలుగు రోజులుగా ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు చండీ హోమం, మహాపూర్ణాహుతితో సోమవారం ఘనంగా ముగిసిందని తెలిపారు. గత నాలుగురోజులుగా నవచండి పారాయణ, శ్రీచక్రార్చన, సుబ్రహ్మణ్య ఆవరనార్చన, సూర్యనమస్కారాలు, సహస్ర లింగార్చన, రుద్రాభిషేకం, 22516 తమలపాకులతో హనుమాన్ అర్చన, గణపతి ఆవరనార్చన, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి మూలమ ంత్ర హోమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే సోమవారం చండీ మహాపూర్ణాహుతితో శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ముగించడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్సవాలకు హైదరాబాద్ నుంచి వచ్చిన పలువురు మాట్లాడుతూ ఈ హనుమాన్ జయంతి ఉత్సవాల్లో చండీహోమం కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తులు హాజరైఊ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం కాజీపేట గ్రామసర్పంచ్ ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, 15 మంది రుత్వికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సంఘీభావ యాత్ర

కోటబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారంకి వంద రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్థానిక టీడీపీ శ్రేణులు చేపట్టిన సంఘీభావ యాత్ర విజయవంతమైంది. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కొత్తపేటలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి సంతబొమ్మాళి మండలం పాలేశ్వరస్వామి ఆలయం వరకు సుమారు 7 కిలోమీటర్లు దూరం పాదయాత్ర చేపట్టారు. ఈ సంఘీభావ యాత్రలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మెండ దాసునాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పినకాన అజయ్‌కుమార్, బోయిన రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ యాత్రలో టీడీపీ మహిళా నాయకురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రి, మండల పార్టీ నాయకులు గొండు లక్ష్మణరావు, తర్ర రామకృష్ణలతో పాటు నాలుగు మండలాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నవారిలో ఉన్నారు.

# అక్రమ బియ్యం నిల్వలు పట్టివేత



కోటబొమ్మాళి, మే 15 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారిలో గల చీపుర్లుపాడు గ్రామసమీపంలో ఉన్న శ్రీవసంతలక్ష్మి మోడరన్ రైస్‌మిల్లులో సోమవారం విజిలెన్స్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో అక్రమంగా నిల్వ ఉన్న 482 బస్తాల్లో 21వేల 970 కేజీల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టుబడిన బియ్యాన్ని లక్ష్మిగణపతి మోడరన్ రైస్ మిల్లు వద్ద భద్రపర్చినట్లు ఈ మేరకు రైస్‌మిల్లు యజమాని బోయిన కృష్ణారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సివిల్ సప్లయ్ డీటీ కె.రాము తెలిపారు. ఈ దాడుల్లో పాల్గొన్న విజిలెన్స్ అధికారులు కె.అప్పన్న, రామ్మోహన్,రమేష్, లక్ష్మినారాయణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# నారాలోకేష్ యువగళం శతదినోత్సవానికి తండ్రీ కొడుకుల సంఘీభావ పాదయాత్ర

కొత్తూరు, మే 15 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామం మెట్టూరు బిట్ 1 నుంచి కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకు పెద్దఎత్తున తెదేపా శ్రేణులతో కలిసి సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కలమట మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర సంవత్సరాల కాలంలో వైకాపా పాలనలో ప్రధానంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పెడదారిన పడుతున్న సంగతిని ప్రజలకు వివరించేందుకు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న వైకాపా ఆరాచక పాలన తీరు గురించి నారా లోకేష్ ప్రజలకు వివరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు యువత మరింత మద్ధతు తెలిపి యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి కలమట సాగర్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, తెదేపా శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా సాముహిక కుంకుమపూజలు

సారవకోట, మే 15 ప్రభాతవార్త



సారవకోట మండలం కేలవలస గ్రామ శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాముహిక కుంకుమపూజలు వైభవంగా నిర్వహించారు. ఈగ్రామంలో కొలువైన అభయాంజనేయస్వామి వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా భక్తులు హాజరై కుంకుమ పూజలు చేశారు. అలాగే అభయాంజనేయస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మనోజ్‌శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను జరిపారు. గ్రామసర్పంచ్ చిన్నాల సింహాచలం మరియు గ్రామస్తులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. కళ్యాణ మహోత్సవం నిర్వహించిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా జరిపారు.

16-5Pg10:Layout 1 5/16/23 12:25 AM Page 1



# మళ్లీ కాలుదువ్వుతున్న ఆర్సీబీ, ఎల్ఎస్జీ



**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి లక్నో సూపర్ జెయింట్స్‌తో కాలుదువ్వుతోంది. పాయింట్లపట్టికలో ఆరోస్థానంనుంచి ఐదోస్థానానికి వచ్చిన ఆర్సీబీ మరోసారి ఎల్ఎస్‌జీపై తలపడుతోంది. చివరి రెండుమ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈనెల 18, గుజరాత్ టైటాన్స్‌తో 2ఈనెల 21తో విజయం సాధిస్తే ఆర్సీబీ నేరుగా ప్లే ఆఫ్స్‌చేరే అవకాశం ఉంది. అయితే ఇతర జట్ల ఫలితాలుకూడా ఆర్సీబీ అనుకూలంగా ఉంటేనే జరుగుతుంది. మూడునాలుగు స్థానాల్లోని ముంబయి, లక్నో జట్లు కనీసం ఒక్కోమ్యాచ్ ఆడాలి. పంజాబ్‌కింగ్స్‌కూడా ఓమ్యాచ్ ఆడితే ఆర్సీబీకి ప్లే ఆఫ్స్ సులువవుతుంది. ఆర్సీబీ విజయం నేపథ్యంలో ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఎల్ఎస్‌జితో తలపడే అవకాశం ఉందని ఫ్యాన్స్ చెపుతున్నారు. లక్నో సూపర్‌జెయింట్స్‌కూడా ఆర్సీబీని అభినందిస్తూ కయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఎలిమినేటర్‌లో కలుసుకుందామని సవాల్ విసిరింది. ఇపుడు ఐపిఎల్‌లో లక్నో బెంగళూరు జట్లపోరాటం భారత్ పాక్ జట్ల మ్యాచ్‌గా మారిపోయింది. ఇటీవలే గౌతమ్‌గంభీర్, కోహ్లీలమధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఈరెండుజట్లు పతాకస్థాయిలోప్రచారానికి వచ్చాయి. ఇపుడు ఆర్సీబీ లక్నో మళ్లీ తలపడితే అసలు సిసలు మజా దక్కనుందని ఫ్యాన్స్ కామెంట్‌చేస్తున్నారు. అయితే ఎల్ఎస్జీ, ఆర్సీబీ ఎలిమినేటర్‌లో తలపడాలంటే ముంబయి ఇండియన్స్ తమ చివరి రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చూడాల్సిందే.





# స్టేడియం చుట్టూ కలియ తిరిగిన ధోనీ

## వచ్చే సీజన్‌కు సైతం ఆడతాడు: సిఎస్కే సిఇఒ

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాది ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ఇవ్వబోతున్నట్లు జోరుగా వార్తలు వస్తున్నాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిఎస్కే ఆడింది. ఈమ్యాచ్ ముగిసాక స్టేడియం మొత్తం కలియ తిరిగి ధోనీ అభిమానులకు అభివాదంచేస్తూ థ్యాంక్స్ చెప్పాడు. అలాగే ధోనీవద్దకి వెళ్లిన దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆటోగ్రాఫ్ తీసుకోగా కొంతమంది యంగ్‌క్రికెటర్లు కూడా ఆతడిని అనుసరించారు. దాంతో ధోనీ ఈఏడాది ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పేస్తున్నాడని ప్రచారం ఊపందుకుంది. మ్యాచ్‌ముగిసాక ధోనీ స్టేడియం మొత్తం తిరగడానికి కారణం ఉంది. కరోనాకారణంగా మూడేళ్ల తర్వాత చేపాక్‌లో మళ్లీ చెన్నై టీమ్ మ్యాచ్‌లు ఆడింది. అలాగే ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై ఆడిన చివరి లీగ్‌మ్యాచ్‌కూడా ఇదే. దాంతో స్టేడియానికి పెద్దసంఖ్యలో చెన్నై ఫ్యాన్స్ వచ్చారు. అందుకోసమే ధోనీ వారికి థ్యాంక్స్ చెప్పాడు. ఇక రిటైర్మెంట్ రూమర్స్‌కు సైతం ఓకారణంగా ఉంది. ధోనీ గతంలో తాను చేపాక్‌లోనే ఐపిఎల్‌కి గుడ్‌బై చెప్పాన న్నాడు. కానీ సిఎస్కే సిఇఒ కాశీవిశ్వనాథన్ వివరణ ఇస్తూ ధోనీ నెక్స్ట్ సీజన్‌లోకూడా ఆడతాడని, ఫ్యాన్స్ ఇలాగే సపోర్టు చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఇటీవలే సురేష్‌రైనా ధోనీ వచ్చే సీజన్‌లో కూడా ఆడతాడని చెప్పిన సంగతి తెలిసిందే. కాగా స్టేడియంలోకలియ తిరిగినధోనీ తన సీనియర్ సునీల్ గవాస్కర్ కోరికమేరకు ఆయన షర్ట్‌పై ఆటోగ్రాఫ్‌చేయడం అభిమానులను ఆకర్షించింది.

# టి20లనుంచి రోహిత్, కోహ్లీలను తప్పించాలి

## మాజీ హెడ్ కోచ్ సూచనలు



**ముంబయి:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ,మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలను టి20 ఫార్మాట్‌నుంచి తప్పించి యువక్రికెటర్లకు ఛాన్స్ ఇవ్వాలని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సూచించాడు. వచ్చే ఏడాదిజూన్‌లో టి20 వరల్డ్‌కప్ 2024 జరుగుతుంది. అప్పటికి యువ క్రికెటర్లతో జట్టును సిద్ధంచేయాలని భారత సెలక్టర్లకు సూచించిన రవిశాస్త్రి ఫామ్‌లో ఉన్న యువ ఆటగాళ్లకుఛాన్స్ ఇవ్వాలనికోరారు. మెగా టోర్నీ ముంగిట జరిగే టి20 సిరీస్‌లో ఛాన్స్‌లు ఇవ్వడంద్వారా వారిని రాటుదేల్చ వచ్చన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు ఇప్పటికే అన్నిఫార్మాట్లలో నిరూపించుకున్న ఆటగాళ్లని గుర్తుచేసిన రవిశాస్త్రి వాళ్ల సామర్థ్యం గురించి అందరికీ తెలుసన్నారు. దాంతో వారిని టి20నుంచి గతప్పించి వన్డే టెస్టులకు ఫ్రెష్‌గా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలనిసూచించాడు. బిజి షెడ్యూలు కారణంగా ఆటగాళ్లలో చికాకు పెరుగుతోందని వర్క్‌లోడ్‌మేనేజ్‌మెంట్‌పైనా శ్రద్ధపెట్టాలనికోరారు. భారత జట్టు జూన్ ఏడునుంచి ఆస్ట్రేలియాతో ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌ని ఆడనుంది. కానీ భారత జట్టులోని చాలామంది ఆటగాళ్లు ఈనెల 28వరకూ జరిగే ఐపిఎల్ 2023 ఆడుతూ బిజీగా ఉన్నారు. దాంతో ఆఫైనల్‌ముందు ప్లేయర్లకు తగినంత రెస్ట్ దొరికే అవకాశం లేదు. దీనిపైనా విమర్శలు వస్తున్నాయి. కోహ్లీ వయసు ప్రస్తుతం 34 కాగా రోహిత్‌శర్మ వయసు 36. ఫిట్‌నెస్, ఫామ్ ఆధారంగాచూసుకున్నా మూడు ఫార్మాట్లలోనూ ఇద్దరూ రెగ్యులర్‌గా మ్యాచ్‌లు ఆడటంకష్టం. దాంతో టి20లను వదిలేయడంద్వారా వన్డేటెస్టుల్లో ఆడుతూ మరికొంతకాలం కెరీర్‌ను పొడిగించుకోవచ్చని రవిశాస్త్రి చెప్పాడు. ఇంగ్లండ్; ఆసీస్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ప్లేయర్లు ఇలాగేచేస్తున్నారని, భారత సెలక్టర్లుకూడా ఈ దిశగా వేయాలన్నాడు.

## కెప్టెన్‌సహా జట్టుమొత్తానికి

# ఐపిఎల్ జరిమానా




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌పై విజయం సాధించి ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకున్న కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు షాక్‌తగిలింది. నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తిచేయనందుకుగాను ఆ జట్టుకు జరిమానా పడింది. ఈ మేరకు మ్యాచ్ రిఫరీ కెప్టెన్ నితీష్‌రాణాకు 24 లక్షలు జరిమానా విధించారు. ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్‌తోపాటు మిగిలిన ఆటగాళ్లకు కూడా జరిమానా పడింది. ఆటగాళ్లకు ఆరులక్షలు లేదా మ్యాచ్‌ఫీజులో 25శాతం ఏది తక్కువైతే ఆమొత్తం జరిమానా విధించారు. ఈసీజన్‌లో గతంలోనే ఓమ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు స్లో ఓవర్‌రేటు నమోదుచేసింది. రెండోసారి కూడా నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువగా వేయడంతోజరిమానా పడింది. అంతేకాకుండా చెన్నైతో మ్యాచ్‌చివరి ఓవర్‌లో కెకెఆర్ నిబంధనల ప్రకారం 30 యార్డ్స్ సర్కిల్ బయట నలుగురు ఫీల్డర్లతోనే మ్యాచ్‌ను పూర్తిచేయాల్సి వచ్చింది. ఐపిఎల్ లీగ్‌లో ప్రతిజట్టుకూడా నిర్ణీత 20 ఓవర్ల కోటాను 90 నిమిషాల్లోనే వేయాల్సి ఉంటుంది. మ్యాచ్‌మధ్యలో ఉండే రెండు స్ట్రాటజిక్ టైమౌట్‌లు డిఆర్ఎస్‌లు అంపైర్ రివ్యూలకు పట్టిన సమయానికి అందులోనుండి మినహాయింపు ఉంటుంది. తొలిసారి టైమ్‌కు ఓవర్లు పూర్తిచేయకపోతే కేవలం కెప్టెన్‌కకు మాత్రమే 12 లక్షలు ఫైన్‌వేస్తారు. రెండోసారి జరిగితే కెప్టెన్‌కు రెట్టింపు జరిమానా వేయడంతోపాటు ఆటగాళ్లకు కూడా జరిమానాలు వేస్తారు. మూడోసారి రిపీట్ అయితేమాత్రం కెప్టెన్‌కు 30 లక్షల జరిమానాతోపాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తారు. మిగిలిన ఆటగాళ్లకు 12 లక్షలు లేదా మ్యాచ్‌ఫీజులో 50శాతం పెనాల్టీ వేస్తారు. ఆదివారం జరిగిన చెన్నై మ్యాచ్‌లో కోల్‌కత్తాజట్టు ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అయితే అంతకుముందు మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో తొమ్మిది వికెట్లతేడాతో ఓడిపోవడం జట్టు నెట్‌రన్‌రేట్‌పై ప్రతికూల ప్రభావంచూపించింది. లీగ్‌దశలో భాగంగా కెకెఆర్ లక్నోసూపర్‌జెయింట్స్‌తో చివరి మ్యాచ్ ఆడనుంది. ఈమ్యాచ్‌లో విజయం సాధిస్తే ప్లేఆఫ్స్ ఉంటాయి. కానీ నేరుగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించదు. ఇతర జట్ల ఫలితాలు అనుకూలంగా వస్తేనే ముందంజలో ఉంటుంది.

# రద్దులపద్దులోకి 'సాఫ్ట్ సిగ్నల్' రూల్!

**న్యూఢిల్లీ:** క్రికెట్‌వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన సాఫ్ట్ సిగ్నల్ నిబంధనను రద్దుచేస్తున్నట్లు ప్రచారం జరగుతోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ సందర్భంగా ఈమేరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి తన నిర్ణయాన్ని అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ నుంచి ఈ రూల్ అదృశ్యం అవుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఔట్ క్యాచ్ లేదా నాటౌట్ విషయంలో సందేహం తలెత్తినపుడు ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించేముందు తమ విచక్షణకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేందుకు వెసులుబాటు ఇచ్చే నిబంధనే సాఫ్ట్ సిగ్నల్. క్రికెట్ నిబంధనలు రూపొందించే ఎంసిసి ప్రకారం అంపైర్ ఔట్‌కానీ నాటౌట్‌కానీ ఏదో ఒక నిర్ణయాన్ని ఆన్‌ఫీల్డ్ అంపైర్ తనవైపునుంచి తప్పనిసరిగా ప్రకటించాలి. టెక్నాలజీ ఎంతపెరిగినా ఆపరేట్ చేసేది మనుషులే కాబట్టి పూర్తిగా సాంకేతికతపైనే ఆధారపడకుండా అంపైర్ల విచక్షణకు కూడా ఛాన్స్ ఇవ్వాలనేది సాఫ్ట్‌బాల్ సూత్రం. ఎల్బీడబ్ల్యుల విషయంలో అంపైర్స్‌కాల్‌ను అమలుచేస్తోంది. బౌలర్ ఎండ్‌నుంచి ఆన్‌ఫీల్డ్ అంపైర్ ఒక బ్యాటర్ ఔట్ అయ్యాడా లేదంటే నాటౌటా అన్న అంశాన్ని తన కళ్లతోపరీక్షించిన తర్వాత ఒకవేళ సందేహం ఉంటే తన నిర్ణయాన్ని చెప్పడంతోపాటు థర్డ్ అంపైర్ సహాయాన్నికూడా తీసుకుంటాడు. థర్డ్ అంపైర్ రీప్లేలో అంశాలు గమనించాక ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయాన్ని వ్యతిరేకించే రుజువులుంటే ఆతడి నిర్ణయాన్నే ఫైనల్ చేస్తాడు. రీప్లేలోకూడా స్పష్టంగా లేకుండా ఇన్‌కన్‌క్లూజివ్ విషయాల్లో ఆన్‌ఫీల్డ్ అంపైర్ డెసిషన్‌కే కట్టుబడి ఉంటారు. ఒక్కోసారి రీప్లేలో క్లియర్‌గా కనిపించినా ఆన్‌ఫీల్డ్ అంపైర్ నిర్ణయం ప్రకారమే నడుచుకోవడం వివాదాలకు సైతం దారితీసింది.

# క్రూడాయిల్ ధరలు డౌన్!

**ముంబై, మే 15:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కొంటికి 73.80 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 69.73 డాలర్ల వదనంద ట్రేడింగ్ రికార్డయింది. ఆదివారంతో పోలిస్తే ఈ రెండు చోట్లా క్రూడాయిల్ ధరలు తగ్గుదల కనిపించింది. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను వెల్లడించాయి. 11 నెలలుగా వాటి రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలో పెట్రోల్ లీటర్ ఒక్కొంటికి రూ.96.72 పైసలు, డీజిల్ ధర రూ.89.62గా పలుకుతోంది. ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35కు చేరింది. డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్‌ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్‌ధర రూ.87.89 గా ఉంటోంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా 94.04 రూపాయలుగా ఉంది.




# దిగివచ్చిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, మే 15:** దేశీయ హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గి మైనస్‌లోకి వెళ్లింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెల్లో అంటే ఏప్రిల్‌లో మైనస్‌గా నమోదైంది. ఏప్రిల్‌లో 0.92 శాతంగా నమోదైంది. మార్చిలో డబ్ల్యుపిఐ ద్రవ్యోల్బణం 1.34 శాతం మేర నమోదు కాగా, ఆ తర్వాతి నెల అంటే ఏప్రిల్‌లో 0.92 శాతానికి పడిపోయింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం మైనస్‌కి వెళ్లడం మూడు సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారి. 2020జూన్‌లో కూడా డబ్ల్యూపిఐ ఇన్‌ఫ్లేషన్ మైనస్‌లో వెళ్లింది. ఆ స్థాయిలో పడిపోవడం మళ్లీ ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం పతనం కావడం వరుసగా ఇది 11వ నెల. ప్రాథమిక వస్తువుల ద్రవ్యోల్బణం మార్చిలోఓ 2.40 శాతం కాగా, ఏప్రిల్‌లో 1.60 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 0.93 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఈ సంఖ్య 8.96 శాతంగా రికార్డయింది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మార్చిలో 0.77 శాతంగా నమోదు కాగా, ఏప్రిల్‌లో 2.42 శాతానికి పడిపోయింది. ఏప్రిల్‌లో ఆహార ధరల ద్రవ్యోల్బణం 0,17 శాతానికి తగ్గింది. మార్చిలో ఇది 2.32 శాతంగా ఉండేది. కొంతకాలంగా డబ్ల్యుపిఐ ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోన్న విషయం విదితమే. జనవరిలో 4.73 శాతంగా నమోదు కాగా, ఆ తర్వాత నెల అంటే ఫిబ్రవరిలో 3.855 శాతం, మార్చిలో 1.34 శాతానికి దిగజారింది. డబ్ల్యూపిఐ పతనం కావడం వల్ల రిటైల్ ధరలతో పాటు వాటి పెరుగుదలను నియంత్రించే అవకాశం ఉందంటున్నారు. ధరల తగ్గుదలపై సానుకూల ప్రభావం చూపుతుందనే అంచనాలు వ్యక్తమవుతోన్నాయి. దేశీయ కన్స్యూమర్ ఇండెక్స్ ప్రైస్‌లో కూడా తగ్గుదల చోటు చేసుకుంది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో బాగా తగ్గింది. 18 నెలల కనిష్ట స్థితికి అంటే 4.70 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు ప్రకటించిన మానిటరింగ్ పాలసీలో పొందుపరచిన విధానాల వల్ల ధరల పెరుగుదలకు సంబంధించిన ఈ కన్స్యూమర్ ఇండెక్స్ ప్రైస్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం.



# భారత్ మార్కెట్లపై విదేశీ ఇన్వెస్టర్లకు ధీమా

**ముంబై, మే 15:** భారత ఈక్విటీ మార్కెట్లపై విదేశీ పెట్టుబడి దారులు మరింత విశ్వాసం పెంచుకుంటున్నారు. అమెరికా ఫెడ్ మరోసారి కీలక వడ్డీరేట్లను పెంచే అవకాశాలు తక్కువగా ఉండడం, దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, త్రైమాసిక ఫలితాల్లో కంపెనీలు రాణించడం వంటి పరిణామాల మధ్య ఈ నెల మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో రూ.23,152 కోట్లకుపైగా పెట్టుబడి పెట్టారు. దీంతో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)ల 2023లో ఇప్పటి వరకు రూ.8,572 కోట్లతో నికర కొనుగోలు దారులుగా మారారని గణాంకాలు తెలిపాయి. అమెరికా ఆర్థిక గణాంకాలు మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉండడంతో ప్రపంచ మాంద్యం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ క్షీణత కొనసాగడంతో రూపాయ పటిష్టమవడం విదేశీ ఇన్వెస్టర్లు దేశీయంగా పెట్టుబడులను కొనసాగించేందుకు కారణమని నిపుణులు అభిప్రాయపడ్డారు. డిపాజిటరీల డేటా ప్రకారం, మే 2-12 మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీల్లో రూ.23,152 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. ఇదే సమయంలో ఈ యేడాది తొలిరెండు నెలల్లో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. రంగాల వారీగా చూస్తే ఫైనాన్స్‌లో విదేశీ ఇన్వెస్టర్లు అత్యధిక పెట్టుబడులు పెట్టారు. ఆ తర్వాత కేపటిల్‌గూడ్స్, ఆటోరంగాల్లో అధికంగా షేర్లను కొన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ధోరణిలో పయనించాయి. దీంతో వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాలు నమోదయ్యాయి. సెన్సెన్స్, నిఫ్టీ ఐదు నెలల గరిష్టం వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ చివరికి 317.81 పాయింట్లు లాభపడి 62,345.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.05 పాయింట్లు పెరిగి 18,398.85 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి రూ.82.31 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఐటిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకీ, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో టాటా మోటార్స్ ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నచ్చడంతో ఈ షేర్లు 2.80శాతం పెరిగి రూ.530.45 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 4శాతానికిపైగా పెరిగి యేడాది గరిష్టానికి చేరింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కల్యాణ్ జ్యుయేల్లర్స్ సోమవారం ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభంలో 3.11 శాతం పెరిగింది. ఆదాయం రూ.3,396 కోట్లకు చేరింది. ఈ షేరు 1.84 శాతం క్షీణించి రూ.106.55 వద్ద నిలిచింది.



# డీమార్ట్ నికర లాభం రూ.505.26 కోట్లు

**ముంబై, మే 15:** డీమార్ట్ బహిరంగ మార్కెట్‌లో పోల్చుకుంటే అన్ని రకాల నాణ్యమైన వస్తువులను కాస్త తక్కువ ధరకే, ఒకేచోట లభించే హైపర్ రిటైల్ చైన్ మార్కెట్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపుపొందింది. డీ మార్ట్ ఈ ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. నికర లాభం రూ.505.26 కోట్ల రూపాయలతో 8.3 శాతం మేర నెట్ ప్రాఫిట్‌ను నమోదు చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంతో పోలిస్తే 39 కోట్ల రూపాయలు అధికం. గత యేడాది ఇదే కాలానికి డీమార్ట్ 466.35 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఈ సారి ఈ మొత్తం 505 కోట్ల రూపాయలకు చేరింది. మొత్తం ఆదాయంలో 21.11 శాతం మేర వృద్ధి కనిపించింది. 10,337.12 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం 8,606.09 కోట్ల రూపాయలుగా నమోదైంది. యేడాది మొత్తానికి ఎర్నింగ్ బిఫోర్ టాక్స్, డిప్రియేషన్స్ అండ్ అమోర్టైజేషన్‌ను పరిగణనలోకి నమోదైన రాబడి టాక్సులు పోనూ 783 కోట్ల రూపాయలుగా తేలింది. ఈ నాలుగో త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 18 కొత్త డీమారట్ట స్టోర్స్‌ను తెరిచింది అవెన్యూ సూపర్‌మార్ట్స్. దీనితో ఈ సంఖ్య 324కు చేరినట్లు కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ, ఫలితాలను వెల్లడించిన తర్వాత అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేర్ల ధరలు భారీగా నష్టపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సోమవారం షేరు ధర రూ.138.20 మేర క్షీణించింది.




# వాణిజ్యం

## ఉద్యోగులకు ఇన్ఫోసిస్ భారీ గిఫ్ట్

### రూ.64 వేల కోట్ల షేర్లు కేటాయింపు

**ముంబై, మే 15:** దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు భారీ కానుక ప్రకటించింది. రనూ.64 కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. ఈ మేరకు 5,11,862 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం, 5,11,862 షేర్ల విలువ దాదాపు రూ.64 కోట్లు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను తెలియచేస్తూ, 2015 స్టాక్ ఇన్సెంటివ్ కాంపెన్సేషన్ ప్లాన్ కింద 1,04,335 ఈక్విటీ షేర్లు, ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ 2019 కింద 4,07,527 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ తెలిపింది. ఈ కేటాయింపు తర్వాత కంపెనీ విస్తరించిన షేర్ కేపిటల్ రూ.2,074.9 కోట్లకు చేరుకుంది. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రాం




2న019 కింద పొందిన షేర్లకు సంబంధించి ఎలాంటి లాక్-ఇన్ పీరియడ్ ఉండదు. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ 2019 ఉద్దేశం ఈ పనితీరు ఆధారిత స్టాక్ గ్రాంట్ ప్రోగ్రామ్ ద్వారా కీలక ప్రతిభను ప్రోత్సహించడం, నిలుపుకోవడం, ఆకర్షించడం. అలాగే కంపెనీలో ఉద్యోగుల యాజమాన్యాన్ని విస్తరించడం, ఇన్ఫోసిస్ ఉద్యోగులందరూ ప్లాన్‌లో పాల్గొనడానికి అర్హులు. ఈ ప్లాన్ కింద నిరోధిత స్టాక్ యూనిట్ల మంజూరు కోసం ఉద్యోగుల అర్హతను వారిస్థాయి, పనితీరు, ఇతరప్రమాణాల ఆధారంగా కంపెనీ నిర్ణయిస్తుంది. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ 2019 కింద ఇవ్వబడిన నిరోధిత స్టాక్ యూనిట్ వెస్టింగ్ వ్యవధి అవార్డు తేదీ నుంచి కనిష్టంగా సంవత్సరం, గరిష్టంగా మూడేళ్ల వరకు ఉంటుంది. ఉద్యోగిని తొలగించినప్పుడు లేదా రాజీనామా చేసిన సందర్భంలో వెస్టింగ్ ప్రమాణాలు సంతృప్తి చెందకపోతే సంబంధిత అవార్డు ఒప్పందం కింద మంజూరు చేసిన నియంత్రిత స్టాక్ యూనిట్లు రద్దు అవుతాయని కంపెనీ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.